RNI No. APTEL/2006/17880 www.bharathasakthi.com



# భారత్ శక్తి®

తెలుగు దినపత్రిక
VOICE OF INDIAN
Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal



సంపుటి: 19 సంచిక:200 హైదరాబాద్, సోమవారం, 10 ఫిబ్రవరి 2025 పేజీలు: 12 వెల: 1.00

## మరో భీకర ఎన్‌కౌంటర్.. 31 మంది మావోయిస్టుల మృతి

ఛత్తీస్‌గఢ్‌లో మరో భారీ ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. బీజాపూర్ జిల్లా నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఘటనలో 31 మంది మావోయిస్టులు మృతిచెందగా.. పలువురు గాయపడ్డారు. మావోయిస్టుల కోసం డీఆర్‌జీ, ఎస్టీఎఫ్, కోబ్రా బృందాలు గాలింపు కొనసాగిస్తున్నాయి. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఛత్తీస్‌గఢ్ చరిత్రలోనే రెండో భారీ ఎన్‌కౌంటర్‌గా దీన్ని పేర్కొంటున్నారు. గతంలో జరిగిన ఎదురుకాల్పుల్లో 41 మంది మావోయిస్టులు మృతి చెందారు.

ఈ ఘటనపై బస్తర్ ఐజీ వి.సుందర్‌రాజు స్పందించారు. ఎదురుకాల్పుల్లో 31 మంది మావోయిస్టులు మరణించినట్లు ధ్రువీకరించారు. ఈ ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు జవాన్లు కూడా ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఘటనాస్థలంలో పెద్ద మొత్తంలో ఆయుధాలు, మందుగుండు సామగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

పశ్చిమ బస్తర్ ప్రాంతంలో శుక్రవారం మావోయిస్టుల కదలికలకు సంబంధించి భద్రతా దళాలకు కీలక సమాచారం అందింది. దీంతో ఇంద్రావతీ నేషనల్ పార్క్ ప్రాంతంలో ఇవాళ



తెల్లవారుజామున భద్రతా దళాలు యాంటీ మావోయిస్టు ఆపరేషన్ చేపట్టాయి. ఈ సమయంలో కాల్పులు మొదలు కావడంతో భద్రతా దళాలు ప్రతిస్పందించాయి. ఆ ప్రదేశంలో కాల్పులు ఇంకా కొనసాగుతున్నట్లు సమాచారం.

2026 నాటికి మావోయిస్టులను కేంద్ర ప్రభుత్వం తుడిచిపెడుతుందని జనవరి 6న కేంద్ర హోం మంత్రి అమిత్‌షా పేర్కొన్న నేపథ్యంలో ఆపరేషన్లు వేగవంతమయ్యాయి.

## ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తున్నారు: ప్రియాంక

: దేశ చరిత్రలో తొలిసారిగా కేంద్ర ప్రభుత్వంలోని భాజపా రాజ్యాంగం, ప్రజాస్వామ్యాన్ని బలహీనపరిచేందుకు ప్రయత్నిస్తుందని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక ఆరోపించారు. వయనాడ్ అసెంబ్లీ నియోజకవర్గంలోని పార్టీ బూత్ స్థాయి నాయకులను ఉద్దేశిస్తూ మాట్లాడిన సమయంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు.

'రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని బలహీనపరిచే పనిలో మన కేంద్రం ఉంది. ఇది దేశ చరిత్రలోనే తొలిసారి. ప్రస్తుతం మనం చేస్తున్న పోరాటం మన సొంత రాజకీయాల కోసం కాదు. దేశ రక్షణ కోసమని మీరు గుర్తుంచుకోవాలి' అని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మానవ - జంతు సంఘర్షణలను గురించి ప్రస్తావించారు. 'ఈ



సమస్య పరిష్కారమయ్యేందుకు చర్యలు తీసుకుంటాను. ఈ అంశాన్ని ఇప్పటికే అనేక సార్లు లేవనెత్తా. మెరుగైన భద్రతా చర్యల కోసం నిధులు చాలా కీలకం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వాటిని రాబట్టడం చాలా కష్టంగా ఉంది' అని ప్రియాంక తెలిపారు. ఇక, నిధుల కేటాయింపుపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తాను లేఖ రాస్తానని వెల్లడించారు.

## 'ఆయన వద్ద చేతల్లేవ్'.. కేజ్రీవాల్‌పై హరియాణా సీఎం విమర్శలు

దిల్లీ: దేశ రాజధాని దిల్లీ సెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి పరాజయం పాలైన ఆమ్ ఆద్మీ పార్టీ ( జాతీయ కన్వీనర్, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌పై హరియాణా ముఖ్యమంత్రి ( నయాబ్ సింగ్ సైనీ తీవ్ర విమర్శలు చేశారు. కేజ్రీవాల్ తన వైఫల్యాలకు ఇతరులను బాధ్యులను చేస్తుంటారని ఆరోపించారు. తాజాగా విలేకరుల సమావేశంలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

"ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వాన్ని దిల్లీ ప్రజలు కోరుకున్నారు. తమ అభివృద్ధి కోసం 27 ఏళ్ల తర్వాత కాషాయా పార్టీకి పట్టం కట్టారు. దిల్లీ చరిత్రలోనే ఇదో చారిత్రాత్మక తీర్పు. కేజ్రీవాల్ పార్టీ తప్పుడు వాగ్దానాలతో ఇన్నాళ్లు ప్రభుత్వాన్ని నడిపించింది. యమునా నదిని శుభ్రం చేస్తామన్న మాట నిలబెట్టుకోలేదు. స్వచ్ఛమైన నీటిని అందించలేకపోయారు. ప్రజల అభివృద్ధి కోసం మోదీ సర్కార్ తీసుకొచ్చిన పథకాలను అమలు చేయకుండా అడ్డుకున్నారు" అంటూ కేజ్రీవాల్‌ను దుయ్యబట్టారు.

"మాటలే కానీ కేజ్రీవాల్ దగ్గర చేతలు లేవు. తన వైఫల్యాలకు ఇతరులను బాధ్యుల్ని చేస్తుంటారు. 2025 నాటికి యమునా నదిని శుభ్రం చేయలేకపోతే.. ఓట్లు అడగనంటూ ఆయన గతంలో చెప్పారు. ఇప్పుడు చేసేది లేక హరియాణా ప్రభుత్వంపై నిందలు మోపారు. విషం కలిపారంటూ ఆరోపణలు చేశారు. ఆయన మోసాన్ని ప్రజలు అర్థం చేసుకుని భాజపాకు అవకాశం కల్పించారు" అని సైనీ వ్యాఖ్యానించారు.

ఇదిలా ఉండగా.. న్యూదిల్లీ అసెంబ్లీ స్థానంలో పోటీ చేసిన కేజ్రీవాల్.. భాజపా అభ్యర్థి పర్వేశ్ సింగ్ చేతిలో పరాజయం పాలయ్యారు. ఆప్‌లోని కీలక నేతలు మనీశ్ సిసోదియా, సత్యేందర్ జైన్ ఓటమి చవిచూసిన సంగతి తెలిసిందే. కాల్‌కాజీ నియోజకవర్గం నుంచి ఆతిశీ మాత్రం గెలుపొందారు. ఈ క్రమంలోనే దిల్లీ ప్రజల తీర్పుపై స్పందించిన నయాబ్ సింగ్ సైనీ ఆప్ అధినేతపై విమర్శల బాణాలు ఎక్కుపెట్టారు.

## తెలంగాణలో వేడెక్కిన జీహెచ్‌ఎంసీ రాజకీయం

హైదరాబాద్ : గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ రాజకీయం వేడెక్కింది. మేయర్‌పై అవిశ్వాస తీర్మానానికి కౌంట్ డౌన్ షురూ అయింది. రేపటికి బల్దియా పాలక మండలికి నాలుగేళ్లు పూర్తి అవుతుంది. ఫిబ్రవరి 11 తర్వాత ఏ క్షణమైనా జీహెచ్‌ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డిలపై అవిశ్వాసం పెట్టే అవకాశం ఉంది. బీజేపీ తెలంగాణ అధ్యక్షులు కిషన్ రెడ్డితో జీహెచ్‌ఎంసీ బీజేపీ కార్పొరేటర్లు ఇవాళ (ఆదివారం) సమావేశం అయ్యారు. రెండు రోజుల్లో మాజీ మంత్రి కేటీఆర్‌తో బీఆర్ఎస్ కార్పొరేటర్లు సమావేశం కానున్నారు. మేయర్ విజయలక్ష్మిపై అవిశ్వాసానికి బీఆర్ఎస్ కార్పొరేటర్లు పట్టుబడుతున్నారు. బీజేపీ, బీఆర్ఎస్ కార్పొరేటర్ల సమావేశాలతో కాంగ్రెస్ అలర్ట్ అయింది. ఎల్లుండి మేయర్‌తో కాంగ్రెస్ కార్పొరేటర్లు సమావేశం కానున్నారు. అవిశ్వాస తీర్మానంపై అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించే అవకాశం ఉంది.

కాగా, మేయర్ గద్వాల విజయలక్ష్మిపై అవిశ్వాస తీర్మానం పెట్టాలని బీఆర్ఎస్ యోచిస్తోంది. తమ పార్టీ తరఫున కార్పొరేటర్‌గా గెలిచి జీహెచ్‌ఎంసీ మేయర్ పదవిని చేపట్టిన విజయలక్ష్మి.. కాంగ్రెస్‌లోకి మారిన నేపథ్యంలో ఈ ఆలోచన చేస్తోంది. తద్వారా రాజకీయంగా గ్రేటర్ హైదరాబాద్‌పై పట్టు నిలుపుకొనే వ్యూహాలు రచిస్తోంది. ఇందుకు సంబంధించి సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తోంది. ఈ మేరకు కొన్ని రోజుల క్రితం జూబ్లీహిల్స్‌లోని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ నివాసంలో గ్రేటర్ పరిధిలోని ఆ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమావేశమైన విషయం తెలిసిందే.



ఈ సందర్భంగా మేయర్‌పై అవిశ్వాసం విషయంపై సుదీర్ఘంగా చర్చించారు. పార్టీకి ప్రస్తుతం ఉన్న బలం ఎంత? ఇతర సభ్యుల మద్దతు కూడగట్టడం ఎలా? అన్న అంశాలపై ఈ భేటీలో మాట్లాడారు. గ్రేటర్‌పై పట్టు జారలేదన్న సంకేతాలిచ్చేలా అవిశ్వాసం ఉండాలని, ఒకవేళ తగినంత మంది సభ్యుల మద్దతులేక అవిశ్వాసం వీగిపోతే.. ప్రతికూల పరిణామాలు ఉంటాయన్న అభిప్రాయమూ వ్యక్తమైనట్టు సమాచారం. అవిశ్వాసం పెట్టాలా? వద్దా? అన్నదానిపై తుది నిర్ణయం తీసుకుంటామని ఓ ఎమ్మెల్యే తెలిపారు.

## బీజేపీ ఎదగడానికి బీఆర్ఎస్సే కారణం

హైదరాబాద్, ఫిబ్రవరి 9: తెలంగాణలో బీజేపీ ఎదగడానికి కారణం బీఆర్ఎస్ పార్టీనేని.. ముమ్మాటికీ ఆ ఘనత ఆ పార్టీకే దక్కుతుందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. తెలంగాణ లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి 8 సీట్లు అందించినందుకు అభినందనలు అంటూ బీఆర్ఎసకు చురకలు అంటించారు. ఢిల్లీ ఎన్నికల ఫలితాల అనంతరం అక్కడ కాంగ్రెస్ ఓట మి పాలవ్వడంపై రాహుల్‌గాంధీపై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను మంత్రి తిప్పికొట్టారు.

%ఈ సందర్భంగా.. "మేం కాంగ్రెస్ పార్టీ యోధులం. తెలంగాణలో ఓటమి తరువాత ఎలాగైతే తిరిగి పుంజుకుని విజయం సాధించామో.. అలాగే దేశ వ్యాప్తంగా గెలుస్తాం. పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీని గెలిపించడం కోసం మీ సొంత పార్టీకి సున్నా సీట్లు అందించిన గొప్ప నాయకత్వం మీది, మీ పార్టీది." అంటూ తన 'ఎక్స్' ఖాతాలో ట్వీట్ చేశారు.



## కేరళ వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

సీఎం రేవంత్‌రెడ్డి.. శనివారం కేరళ రాష్ట్రానికి వెళ్లారు. అక్కడ ఆదివారం జరగనున్న 'మాతృభూమి ఇంటర్నేషనల్ ఫెస్టివల్ ఆఫ్ లెటర్స్ ఇన్ కేరళ' అనే కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్లారు. ఆదివారం రాత్రి హైదరాబాద్‌కు తిరిగి రానున్నారు. సోమవారం తన పరిధిలోని శాఖలపై సమీక్ష నిర్వహించనున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.



## వైఎస్సార్‌సీపీకి షాకులు మీద షాకులు..

గుంటూరు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక స్థానిక సంస్థల్లో రాజకీయాలు వేగంగా మారిపోతున్నాయి. ముఖ్యంగా ప్రభుత్వంతో సంబంధం లేకుండా స్థానిక సంస్థలు నడిపే పరిస్థితి లేకపోవడంతో ఆయా చోట్ల వైఎస్సార్‌సీపీ కి షాకులు తప్పడం లేదు. తాజాగా గుంటూరు మేయర్ పీఠంపై కూటమి ప్రభుత్వం కన్నేసింది. కూటమి మేయర్ అభ్యర్థిగా కోవెలమూడి రవీంద్రను ఖరారు చేశారు. కార్పోరేటర్ల సమావేశంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఈ మేరకు ఖరారు చేశారు. దీనికి కూటమి కార్పోరేటర్‌లు ఏకగ్రీవంగా మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యేలు గల్లా మాదవి, నసీర్, ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజా తదితరులు హాజరయ్యారు. ప్రస్తుతం కార్పోరేషన్ టీడీపీ ఫ్లోర్ లీడర్‌గా కోవెలమూడి ఉన్నారు. మార్చి 17తో మేయర్ పదవి కాలం నాలుగేళ్లు పూర్తి అవుతుంది. మార్చి 18 న ప్రస్తుత మేయర్‌పై అవిశ్వాసం పెట్టేందుకు కూటమి సిద్దమవుతోంది.

గతంలో అధికారంలో ఉండగా ఏకపక్షంగా స్థానిక సంస్థల్ని గెల్చుకున్న వైఎస్సార్‌సీపీకి ఇప్పుడు కార్పోరేటర్లు, కౌన్సిలర్లు వరుస షాకులిస్తున్నారు. ఇదే క్రమంలో తాజాగా గుంటూరు నగర పాలక సంస్థలోనూ ఇదే పరిస్థితి ఎదురైంది. గుంటూరు నగరపాలక సంస్థలో వైఎస్సార్‌సీపీ ఆధిపత్యానికి తాజాగా గండి పడింది. మొత్తం 56 మంది కార్పొరేటర్లు ఉన్న కౌన్సిల్లో 34 మంది టీడీపీ నేతృత్వంలోని కూటమికి మద్దతు పలికారు. దీంతో మేయర్ కావటి




మనోహర్ నాయుడు ఆధ్వర్యంలోని వైసీపీ కౌన్సిల్ కు కౌంట్ డౌన్ మొదలైంది. తాజాగా జరిగిన స్టాండింగ్ కౌన్సిళ్ల ఎన్నికల్లో ఆరుగురు సభ్యుల్ని గెలిపించుకోవడంలో సక్సెస్ అయిన కూటమి ప్రభుత్వం.. ఇప్పుడు అవిశ్వాసానికి సిద్ధమవుతున్నాయి.

మార్చి 17వ తేదీతో గుంటూరు మేయర్ పదవి కాలం నాలుగేళ్లు పూర్తి అవుతుంది. ఆ మరుసటి రోజే (మార్చి 18న) ప్రస్తుత వైఎస్సార్‌సీపీ మేయర్ కావటి మనోహర్ నాయుడిపై అవిశ్వాసం పెట్టేందుకు కూటమి పార్టీలు రంగం సిద్ధం చేస్తున్నాయి. ఇందులో భాగంగా కొత్త మేయర్‌ను కూడా ఖరారు చేసేసింది. గుంటూరు నగరపాలక సంస్థ కూటమి మేయర్ అభ్యర్థిగా కోవెలమూడి రవీంద్ర నానిని ఖరారు చేస్తూ తాజాగా కూటమి పార్టీలు నిర్ణయం తీసుకున్నాయి.

భారత శక్తి
VOICE OF INDIAN

## అశాంతి జ్వాలల్లో బంగ్లాదేశ్

విద్యార్థి ఉద్యమ జ్వాలలు ఎగసిపడటంతో నాలుగు నెలల క్రితం బంగ్లాదేశ్ ప్రధాని హసీనా అవమానకర రీతిలో స్వదేశాన్ని వీడాల్సి వచ్చింది. ఆ సమయంలోనే ఆమె పార్టీ అవామీ లీగ్ మద్దతుదారులైన మైనారిటీలు, వారి ప్రార్థనా మందిరాలపై పెద్దయెత్తున దాడులు జరిగాయి. బంగ్లా తాత్కాలిక ప్రభుత్వాధినేతగా మహమ్మద్ యూనస్ బాధ్యతలు చేపట్టిన తరవాత సైతం పరిస్థితిలో పెద్దగా మార్పు రాలేదు. విధ్వంసక మూకల వికృత క్రీడకు నిరసనగా బంగ్లాలో హిందువులు నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తున్నారు. ఇలాంటి ఒక భారీ ర్యాలీలో జాతీయ జెండాను అవమానించారనే ఆరోపణలతో ఇస్కాన్ ప్రచారకర్త, మైనారిటీల హక్కుల బృంద ప్రతినిధి చిన్మయ్ కృష్ణదాస్‌ను ఢాకాలో అరెస్టు చేయడం, కోర్టు ఆయనకు బెయిల్ తిరస్కరించడం ఉద్రిక్తతలకు దారితీసింది. ఈ సందర్భంగా చెలరేగిన ఘర్షణల్లో ఒక న్యాయవాది హత్యకు గురయ్యారు. కృష్ణదాస్ అక్రమ నిర్బంధాన్ని నిరసిస్తూ మన దేశంలోనూ పలు చోట్ల ఆందోళనలు చోటుచేసుకున్నాయి. తాజాగా బంగ్లాలో మరో ఇద్దరు ఇస్కాన్ సాధువులు అరెస్టయ్యారు. ఢాకా మీదుగా వస్తున్న భారత బస్సుపై అల్లరిమూకలు దాడికి పాల్పడ్డాయి. ఇలాంటి వాటితో అక్కడ ప్రబలమవుతున్న అశాంతి– భారత్, బంగ్లా బంధాన్ని బీటలు వారుస్తోంది.

బంగ్లాదేశ్ పరిణామాలు ఆ దేశ అంతర్గత వ్యవహారాలని ఇండియా వ్యాఖ్యానించినా, అక్కడి మైనారిటీల భద్రతపై మొదటి నుంచీ ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఈ క్రమంలో స్థానిక అల్పసంఖ్యాక వర్గాల రక్షణ బంగ్లాదేశ్ సర్కారీ బాధ్యత అని తాజాగా పార్లమెంటులో భారత ప్రభుత్వం స్పష్టంచేసింది. వాస్తవానికి బంగ్లాలో మైనారిటీలను భద్రంగా చూసుకుంటామని లోగడ యూనస్ స్వయంగా మోదీకి ఫోన్ చేసి మరీ హామీ ఇచ్చారు. దాన్ని నిలబెట్టుకోవడంలో ఆయన ఘోరంగా విఫలమవుతున్నారు. పైగా, యూనస్ బాధ్యతలు చేపట్టాక బంగ్లాలో మతఛాందసవాద శక్తులు బలం పుంజుకొంటున్నాయన్న విశ్లేషణలు మరింతగా కలవరపరుస్తున్నాయి. బంగ్లాదేశ్ హిందూ బుద్ధిస్ట్ క్రిస్టియన్ యూనిటీ కౌన్సిల్ లెక్కల ప్రకారం ఈ ఏడాది ఆగస్టు నాలుగు నుంచి అక్కడ మైనారిటీలపై రెండు వేలకు పైగా దాడులు చోటుచేసుకున్నాయి. దాదాపు డెబ్భై ప్రార్థనా మందిరాలపైనా అల్లరి మూకలు విరుచుకుపడ్డాయి. ఇటీవల దుర్గాపూజ సైతం తీవ్ర భయాందోళనల నడుమ కొనసాగింది. పాకిస్థాన్ మాదిరిగా బంగ్లాదేశ్ మత ఛాందసత్వంలో కూరుకుపోతే– ఆ దేశాభివృద్ధి స్తంభించిపోవడమే కాదు, ఇండియా భద్రతకూ అది ప్రమాదకరమవుతుంది!

బంగ్లాదేశ్‌తో భారత్ 4,096 కిలోమీటర్ల సరిహద్దును పంచుకుంటోంది. సంస్కృతి, సంప్రదాయాల పరంగా ఇరు దేశాల మధ్యా సన్నిహిత సంబంధాలున్నాయి. బంగ్లా స్వాతంత్ర్య సాధనలోనైతే భారతదేశ సహకారం వెలకట్టలేనిది. బంగ్లాదేశ్‌లో ఎలాంటి సంక్షోభం తలెత్తినా ఇండియాలోకి వలసలు పోటెత్తుతాయి. దాంతో మన సరిహద్దు ప్రాంతాల్లో జనాభా స్వరూప స్వభావాలు మారిపోయి స్థానికంగా సంక్షోభాలకు అంటుకట్టే ముప్పు పొంచి ఉంది. మొన్న ఆగస్టు తరవాత అక్రమంగా భారత్‌లోకి ప్రవేశించేందుకు యత్నించిన బంగ్లా వాసులెందరినో మన భద్రతాదళాలు అడ్డుకొన్నాయి. బంగ్లాదేశ్‌లో మత శక్తులు విజృంభిస్తే ఈశాన్య రాష్ట్రాల్లో ఉగ్రవాదం కొత్త కోరలు తొడుక్కొంటుంది. ఇండియాను అస్థిరపరిచేందుకు కాచుక్కూర్చున్న చైనా– ప్రస్తుత అనిశ్చితిని ఆసరాగా చేసుకుని బంగ్లాపై పట్టుసాధిస్తే మరిన్ని ఇబ్బందులు తప్పవు. అది అమెరికాకూ అవాంఛనీయమే. కాబట్టి, బంగ్లాదేశ్‌లో శాంతియుత వాతావరణం నెలకొనేందుకు అగ్రరాజ్యంతో కలిసి ఇండియా కృషి చేయాలి. ముఖ్యంగా డ్రాగన్ బిగి కౌగిట్లోకి బంగ్లా జారిపోకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలి!



## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణి

కమాన్ పూర్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా వీర్లపల్లి లోని ఈశ్వరకృప వృద్ధుల ఆశ్రమంలోని 25 మంది వృద్ధులకు దుప్పట్లు పంపిణి చేయనైనది. ఇండియాన్ రెడ్ క్రాస్ సొసైటీ పెద్దపల్లి జిల్లా శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం లో రెడ్ క్రాస్ చైర్మన్ కావేటి రాజగోపాల్ మాట్లాడుతూ చలికాలంలో ఆశ్రమం లోని వృద్ధులు ఎదుర్కొంటున్న సమస్యలు సొసైటీ దృష్టికి రాగ వెంటనే 25 దుప్పట్లు పంపిణి చేసినట్లు తెలిపారు. ఈశ్వరకృప వృద్ధుల ఆశ్రమ అధ్యక్షులు ఖు స్వామి అధ్యక్షతన నిర్వహిస్తున్న ఈ ఆశ్రమం లో వృద్ధుల పట్ల నిర్వాహకులు తీసుకుంటున్న జాగ్రత్తలు, అందిస్తున్న ఆహారం, పరిశుభ్రత మొదలగు విషయాలు చాలా బాగున్నాయని అన్నారు. తన వంతుగా ఆశ్రమం నిర్వహణ కొరకు గాను 15,000/- రూపాయలు విరాళం అందించనున్నట్లు తెలిపారు. రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా సెక్రటరీ సాదుల వెంకటేశ్వర్లు గారు మాట్లాడుతూ వృద్ధుల నుండి ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా 25 మంది వృద్ధులను కంటికి రెప్పలా కాపాడుతున్న నిర్వాహకుల కృషిని అభినందిస్తూ 15,000/ - రూపాయలు విరాళం ప్రకటించారు. ఆశ్రమ అధ్యక్షులు పిటి స్వామి మాట్లాడుతూ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో బ్లాంకెంట్స్ పంపిణి చేయడమే కాకుండా ఆశ్రమ నిర్వహణ కొరకు ఆర్థిక సహకారం అందుస్తున్న రెడ్ క్రాస్ చైర్మన్ కావేటి రాజగోపాల్ (15,000), సాదుల వెంకటేశ్వర్లు (15,000), డివిసి మూర్తి (10,0000, మీసాల సత్యనారాయణ (5000) కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం రెడ్ క్రాస్ చైర్మన్ కావేటి రాజగోపాల్, ఆశ్రమ అధ్యక్షులు పిటి స్వామి, రెడ్ క్రాస్ సెక్రటరీ సాదుల వెంకటేశ్వర్లు, జిల్లా కార్యవర్గ సభ్యులు గూళ్ళ అంజన్ కుమార్, డి వే సి మూర్తి, మీసాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రెండు రోజులపాటు జేఎన్టీయూ కళాశాలలో వర్క్ షాప్

కమాన్ పూర్ రామగిరి మండలం సెంటినరీ కాలనీలోనిమంథని జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన సిఎస్ఇ, సిఎస్ఎం బ్రాంచ్లు రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న మెషిన్ లర్నింగ్, బిగ్ డాటా జాతీయ స్థాయి వర్క్షాప్ శుక్రవారం ప్రారంభమైంది. వర్క్షాప్ను కళాశాల ప్రిన్స్ పాల్ చెరుకు శ్రీధర్రెడ్డి ముఖ్యఅతిధిగా హజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పుస్తక పరిజ్ఞానానికి, పరిశ్రమ పరిజ్ఞానానికి చాలా వ్యత్యాం ఉంటుందని, ఇట్టి వ్యత్యాసాన్ని పూరించుకునేందుకు ఇలాంటి వర్క్షాప్లు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. ఎవరి



ప్రమేయం లేకుండా కంప్యూటర్ ప్రోగ్రాం ద్వారా స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకొవడం, సమస్యలకు సరైన సమాదానాలు ఇచ్చే సామార్థ్యాన్ని సంతరించుకోవడమే మిషన్ లర్నింగ్ అని ప్రిన్సిపుల్ అన్నారు. ఇవన్నియు అనుభవం ద్వారానే సిద్దిస్తాయన్నారు. ప్రస్తుతం మిషన్లర్నింగ్, బిగ్ డేటా ట్రెడింగ్ ఉన్నందున రెండు రోజుల పాటు జరిగే వర్క్షాప్ను విద్యార్థులు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. వర్క్షాప్కు ఇతర కళాశాలలకు చెందిన 25 మంది విద్యార్థులు హజరైనారు. మొదటి రోజున పైథాన్, మెషిన్ లర్నింగ్ పరిచయం, బేసిక్స్ను వివరించడం జరిగింది. రాబోయే కాలమంతా మిషన్ లర్పింగ్స్ అన్నారు. హైద్రాబాద్కు చెందిన సాఫ్ట్వేర్ ఇంజనీర్లు సాదిక్, జయసూర్య, అభి లెక్చర్తో పాటు మిషన్ లర్నింగ్ టూల్స్తో విద్యార్థులకు ప్రాక్టికల్స్ ద్వారా నేర్పించారు. కార్యక్రమంలో వర్క్షాప్ కన్వీనర్ డాక్టర్ పి తరుపతి, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్లు కె శ్రీనివాస్రావ్, ఎన్ వంశీ, అజ్మీరా నరహరి, జి శ్రీధర్, స్టూడెంట్ సమన్వయ కర్తలు సందీప్, సహస్ర, అంకిత, దేవిచరన్, 150 మంది విద్యార్థులు పాల్గోన్నారు.

## గింజ కటింగ్ లేకుండా వరి ధాన్యం కొనుగోళ్లు
### -మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్

మంథని గింజ కటింగ్ లేకుండా వరి ధాన్యం కేంద్రాల్లో కొనుగోళ్లు జరుపుతున్నామని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మండలంలోని పోతారం, ఖాన్ సాయిపేట్ గ్రామాల్లో



ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ, రైతుల సౌకర్యార్థం గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 17శాతం తేమ కలిగిన ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధరలను పొందాలని సూచించారు. రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దనే ఉద్దేశంతో ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు అన్ని గ్రామాల్లో కేంద్రాలను సకాలంలో ప్రారంభించుకున్నామని అన్నారు. గత ఎన్నికల్లో రేవంత్ రెడ్డి పాదయాత్రలో పాల్గొన్నప్పుడు రైతుల బాధలకు చలించి సన్న వడ్లకు బోనస్ ప్రకటించిన విధంగా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతుల ఖాతాల్లో రూ.500బోనస్ జమ చేస్తుండటం పట్ల రైతుల్లో ఎనలేని సంతోషం వ్యక్తమవుతుందని అన్నారు. కేంద్రాల్లో వరి ధాన్యం కొనుగోళ్లు సక్రమంగా జరిగేందుకు సహకరిస్తున్న మంత్రి శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్, ఇతర అధికార యంత్రాంగం, రైతులు, ప్రజాప్రతినిధులు, నాయకులకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో సంఘ డైరెక్టర్లు పెద్దిరాజు ప్రభాకర్, దాసరి లక్ష్మీ–మొండయ్య, ఉడుత మాధవి–పర్వతాల్ యాదవ్, నాయకులు ఎడ్ల సత్యనారాయణ, జాగిరి సదానందం, దాసరి గట్టయ్య, కారెంగుల తిరుపతి, మంథని లింగయ్య, కుడుదుల కోటయ్య, మహదేవ్, దాసరి వెంకన్న, రైతులు, హమాలీలు, సంఘ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత ఫిజియో థెరపీ సేవా కేంద్రంను ప్రజలు వినియోగించుకోవాలి:జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి ప్రతినిధి :జిల్లా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఉచిత వయోవృద్ధుల ఫిజియో థెరపీ సేవా కేంద్రం ను అవసరమైన ప్రజలు ఉపయోగించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి తనిఖీలో భాగంగా ఉచిత వయోవృద్ధుల ఫిజియో థెరపీ సేవా కేంద్రం ను ప్రత్యేకంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఆపరేషన్ జరిగిన వారికి, నడుం నొప్పి, మెడ నొప్పి, దీర్ఘకాలిక నొప్పులు బారిన పడిన వారు, పక్షవాతం, వెన్న పూస సమస్యలు, డిస్క్ సమస్యలు ఉన్నవారు ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన వయోవృద్ధుల ఫిజియో థెరపీ సేవా కేంద్రం ను ఉపయోగించుకోవాలని అన్నారు.

ఫిజియోథెరపీ సేవలు ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయని అవసరమైన వారు తప్పనిసరిగా వినియోగించు కోవాలని అనవసరంగా ప్రైవేటు ఆసుపత్రులలో డబ్బులు వృధా చేసుకోవద్దని కలెక్టర్ తెలిపారు. ఈ తనిఖీల్లో జిల్లా కలెక్టర్ వెంట ఆర్.ఎం.ఓ రవీందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అజ్ఞాత దళ కమాండర్ "పూనెం రమేష్" అరెస్టును ఖండించండి.




రామగుండం కామ్రేడ్ పూనేం రమేష్ అన్న అరెస్టును ఖండిస్తూ. వెంటనే కోర్టులో హాజరు పరచాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం నాడు గోదావరిఖని పైలాన్ చౌరస్తాలో సిపిఐ(ఎం–ఎల్) న్యూడెమోక్రసీ పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలపడం జరిగింది.

ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు రాష్ట్ర అధ్యక్షులు ఐ క్రిష్ణ మాట్లాడుతూ.. కామ్రేడ్ పూనెం రమేష్ అన్న ను ఇల్లందు మండలం మర్రిగూడెం పంచాయితీ ఎల్లాపురంలో ఆరోగ్యం బాగా లేక ఇంట్లో విశ్రాంతి తీసుకుంటన్న సమయంలో గురువారం నాడు పోలీసులు పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారని,

కామ్రేడ్ పూనెం రమేష్ అన్న కు ఎటువంటి హాని తలపెట్టకుండా ఏమైనా కేసులు ఉంటే వెంటనే కోర్టులో హాజరు పరచాలని రాష్ట్ర ప్రభుత్వం ని డిమాండ్ చేసారు.ప్రజల కోసం ప్రజా హక్కుల కోసం నిరంతరం పోరాడుతూ పోడు భూముల రక్షణ కొరకు పోరాడుతున్న న్యూడెమోక్రసీ నాయకులపై పోలీస్ నిర్బంధాన్ని కొనసాగించడాన్ని ఖండిస్తున్నామ్మన్నారు, కామ్రేడ్ రమేష్ అన్నకు ఎలాంటి ప్రాణహాన్ని జరగకుండా బేసరత్తుగా కోర్టులో హాజరుపరచాలని సిపిఐ (ఎం–ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుందన్నారు.

ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ (ఎం–ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఏ వెంకన్న, ఇ నరేష్, బి అశోక్, కొల్లూరి మల్లేశ్, ఏ ఐ కే ఎం ఎస్. జిల్లా అధ్యక్షులు మేరగు చంద్రయ్య, ఎం దుర్గయ్య, పైడిపల్లి రమేష్, సమ్మెట తిరుపతి, ఎం కొమరయ్య, ఐ సాంబయ్య, సదయ్య, ఏ చంద్రయ్య, జనార్ధన్, మాడ స్వామి, ఆటో సాయి, శ్రీనివాస్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసులు దాడి 9 మంది వ్యక్తులు అరెస్టు

నరసరావుపేట, పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు మధ్యాహ్నం 12.50నిమిషాలకు నరసరావు పేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లింగంగుంట్ల గ్రామం లోని లక్ష్మి విజయ పార్కింగ్ రూంలో పేకాట ఆడుతున్న వారిని నరసరావు పేట రూరల్ ఎస్సై కిషోర్ తమ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. పేకాట నిర్వహిస్తున్న 9మంది వ్యక్తులను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుండి 72,100/ నగదు స్వాధీనం చేసుకున్నారు. నరసరావు పేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎస్పీ ఆదేశాల మేరకు చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## మూసీ ప్రక్షాళనకు ఇజ్రాయెల్ సాంకేతిక పరిజ్ఞానం -ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

మంథని న రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుకు సాంకేతిక పరిజ్ఞానం అందించడానికి ఇజ్రాయెల్ సంసిద్ధత వ్యక్తం పట్ల ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హర్షం వ్యక్తం చేసారు.

సచివాలయంలో తనను కలిసిన ఆ దేశపు రాయభారి రువెన్ అజర్ కు ఆయన ఈమేరకు కృతజ్ఞతలు తెలిపారు.

రెండు దేశాల మధ్య పరస్పర సహకారానికి ఇజ్రాయెల్ ఎంతో ఆసక్తి కనబర్చడం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. కృత్రిమ మేథ, సైబర్ సెక్యూరిటీలో ఇజ్రాయెల్ ప్రపంచంలోనే అగ్రగామిగా ఉందని, ఆ రంగాల్లో తెలంగాణాకు సహకరించాలని శ్రీధర్ బాబు కోరారు. డిఫెన్స్, వ్యవసాయం, నీటి వినియోగంలో ఆధునిక సాంకేతికత, నూతన పరిశోధనలు, పారిశ్రామిక అభివృద్ధిలో తోడ్పాడునందించాలని మంత్రి చేసిన అభ్యర్థనకు రువెన్ అజర్ సానుకూలంగా స్పందించారు. 200 ఎకరాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సిటీని ఏర్పాటు చేస్తున్న విషయాన్ని శ్రీధర్ బాబు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఏఐ, సైబర్ సెక్యూరిటీ, శిక్షణనిచ్చే వారికి అత్యాధునిక శిక్షణ (ట్రెయినింగ్ టు ట్రెయినర్స్) లో మద్ధతు ఇవ్వాలని ఆయన కోరారు. వ్యర్థ జలాల పునర్వినియోగ సాంకేతికలో తమకు సహకరించాలని శ్రీధర్ బాబు కోరారు.రాష్ట్రంలో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేసామని ఇజ్రాయెల్ దేశం ఏ పరిశ్రమ పెట్టడానికి ముందుకొచ్చినా నైపుణ్యం కలిగిన మానవ వనరులు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. నూతన పరిజ్ఞానం, పరిశ్రమల ఏర్పాటులో సాయపడితే ఇక్కడి నుంచే ఉత్పత్తులను ప్రపంచ దేశాలకు ఎగుమతి చేసుకోవచ్చని సూచించారు.

డిఫెన్స్, ఏరో స్పేస్ లో స్టార్టప్ సంస్థలకు టెక్నాలజీ సమకూర్చి ముందుకు నడపాలని శ్రీధర్ బాబు కోరారు. మౌలిక వసతుల నిర్మాణంలో రెండు దేశాలు సహకరించుకోవాలన్ని ఇజ్రాయెల్ రాయభారి ప్రతిపాదనకు ఆయన ఆమోదం తెలిపారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శ్రీధర్ బాబులు తమ దేశాన్ని సందర్శించాలని రాయబారి రువెన్ ఆహ్వానం పలికారు.

భేటీలో ఇండో ఇజ్రాయెల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కెన్ ఉదయ కుమార్, డైరెక్టర్ డా. రాధాకృష్ణ, ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కన్ సింగ్ , సిఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, ఐటీ సలహాదారు సాయికృష్ణలు పాల్గొన్నారు.

# కొత్త ఫించన్ కోసం దరఖాస్తులు

కడప, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్తగా పింఛను కావాలనుకునే వారికి గుడ్ న్యూస్ చెప్పింది. ఈ నెల తొలి వారం నుంచి దరఖాస్తులను స్వీకరించనుంది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ లో 65 లక్షల మంది వరకూ పింఛనుదారులున్నారు. వారిలో వృద్ధులకు నెలకు నాలుగు వేల రూపాయలు, వితంతువులకు నాలుగు వేలు, దివ్యాంగులకు ఆరు వేల రూపాయలు ఇస్తున్నారు. ఇది చిన్న మొత్తం కాదు. ఒక వ్యక్తికి నెలలో నాలుగు వేల రూపాయలంటే చాలా వరకూ ఖర్చులు మిగిలినట్లే. కూటమి ప్రభుత్వం ఒక్కసారిగా నాలుగు వేల రూపాయలకు పింఛను మొత్తం అందిస్తుండటంతో వృద్ధులు, వితంతువులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రతి నెల ఒకటో తేదీన జీతాల తరహాలో ఇంటికి వచ్చి మరీ పింఛను చెల్లిస్తుండటంతో వారి ఆనందానికి అవధులు లేకుండా ఉన్నాయి. ఈ స్థాయిలో పింఛను మరే రాష్ట్రంలో ఇవ్వడం లేదు. పొరుగున ఉన్న తెలంగాణలోనూ నెలకు 2,116 మాత్రమే చెల్లిస్తున్నారు. కానీ ఏపీ ప్రభుత్వం మాత్రం నాలుగు వేల రూపాయలు చెల్లిస్తున్నారు. ఇంత పెద్దమొత్తాన్ని పొందేందుకు అనేక మంది ఎదురు చూస్తున్నారు. సుదీర్ఘకాలంగా పింఛను కోసం ఎదురు చూపులు చూస్తున్నారు. అయితే గత ప్రభుత్వ హయాంలో వారి ఆశలు ఫలించలేదు. కొత్త పింఛన్లను మంజూరు చేయలేదు. కొత్త రేషన్ కార్డులను కూడా ఇవ్వలేదు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త పింఛన్లు మంజూరు చేయడానికి సిద్ధమయింది. జనవరి నెలలో కొత్త పింఛను దారులకు పెన్షన్ అందేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుంది. ఈ నెల మొదటి వారం నుంచి దరఖాస్తులను సచివాలయాలలో స్వీకరించనున్నారు. వృద్ధాప్య పెన్షన్, వితంతువు పెన్షన్, ఒంటరి మహిళా పెన్షన్, వికలాంగుల



పెన్షన్, డప్పు కళాకారుల పెన్షన్, చర్మ కళాకారుల పెన్షన్, కల్లు గీత కార్మికుల పెన్షన్ కోసం కొత్తగా దరఖాస్తు చేసుకోదలచుకున్న వారు ఈ క్రింది డాకుమెంట్స్ ను సిద్దంగా ఉంచుకోవాలని ప్రభుత్వం తెలిపింది. ఈ డాక్యుమెంట్ల ఆధారంగా పింఛనుకు అర్హులా? కాదా? అన్నది నిర్ణయించి ఈ నెలాఖరులోగా ఒక జాబితాను ఏపీ ప్రభుత్వంవిడుదల చేసే అవకాశముంది. వారికి జనవరి నెల నుంచి పింఛను అందనుంది. కావాల్సిన డాక్యుమెంట్లు ఇవే... 1.ఆధార్ కార్డు జిరాక్స్ 2.ఆధార్ కార్డు అప్డేట్ హిస్టరీ జిరాక్స్ 3.కులధ్రువీకరణ పత్రం జిరాక్స్ 4.ఆదాయ ధ్రువీకరణ పత్రం జిరాక్స్ 5.బియ్యం కార్డు జిరాక్స్ 6. గడిచిన 6 నెలల కరెంటు బిల్లు జిరాక్స్,

# జగన్ మానసిక స్థితి బాగోలేదు.. ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు విసుర్లు

విశాఖపట్న%శీ%: మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి 2.0 అంటూ ఊహల్లో విహరిస్తున్నారని బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు సెటైర్లు గుప్పించారు. జగన్ మానసిక సమస్యతో బాధపడుతున్నారని విమర్శించారు. విశాఖపట్నంలోని బీజేపీ కార్యాలయంలో విష్ణుకుమార్ రాజు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విష్ణుకుమార్ రాజు మీడియాతో మాట్లాడుతూ...వైఎస్ జగన్ వైసీపీకి , అధ్యక్షులుగా ఉన్నంతకాలం కూటమికి భయం లేదని విష్ణుకుమార్ రాజు అన్నారు.

కేంద్రంలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ.. ఏపీలో జగన్, ఉన్నంతవరకు.. ఇక్కడ కూటమికి, అక్కడ బీజేపీకి ఎలాంటి ఢోకా లేదని చెప్పారు. ఢిల్లీ నుంచి గల్లీ వరకు ఎప్పుడు ఎన్నికలు జరిగినా బీజేపీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. జగన్ మాటలు సినిమాల్లో సరిపోతాయని.. నిజ జీవితంలో ఇలాంటి మాటలు సూట్ కావని చెప్పారు. అసభ్యంగా మాట్లాడే మంత్రులను కూటమి

శ్రీకాకుళం, ,రాజకీయాల్లో ఎంత దూకుడుగా ఉంటే అంత మనుగడ ఉంటుంది. వాగ్గాటితో పాటు సబ్జెక్ట్ ఉన్న వారికి పాలిటిక్స్‌లో మంచి ఫ్యూచర్ ఉంటుంది. అలా తన వాక్ చాతుర్యంతో చిన్న వయసులోనే రాజకీయాల్లో ఉద్దండులను సైతం మెప్పించిన యువ నాయకుడు చింతకాయల విజయ్.. అనకాపల్లి జిల్లాలోని నర్సీపట్నం అసెంబ్లీ నియోజకవర్గంలో నుంచి ఏడుసార్లు గెలుపొంది , అనకాపల్లి ఎంపీగా ఒకసారి గెలిచి, మంత్రిగా పనిచేసి, ప్రస్తుతం ఏపీ అసెంబ్లీ స్పీకర్ గా ఉన్న చింతకాయల అయ్యన్నపాత్రుడు కుమారుడైన చింతకాయల విజయ్ ఇప్పుడు పెద్దల సభ రేసులో ముందంజలో ఉన్నాడు. ఏపీలో ఖాళీ అయిన మూడు రాజ్యసభ స్థానాల్లో ఒక సీటును చింతకాయల విజయ్ ఆశిస్తున్నారంట.గత సార్వత్రిక ఎన్నికల్లో అనకాపల్లి పార్లమెంటు నియోజకవర్గం ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయాలని చింతకాయల విజయ్ ఆశించారు. అయ్యన్నపాత్రుడు సైతం తన కొడుక్కి ఎంపీ సీటు ఇవ్వాలని అప్లికేషన్ పెట్టుకున్నట్లు బహిరంగంగానే ప్రకటించారు. అయితే పొత్తులో భాగంగా అనకాపల్లి ఎంపీ సీటు బీజెపికి వెళ్లడంతో కొంత నిరాశకు చెందిన చింతకాయల విజయ్ తర్వాత తన తండ్రి గెలుపులో కీలక పాత్ర వహించారు.తన తండ్రి సీటు వరకే పరిమితం కాకుండా వైసీపీ ప్రభుత్వ అరాచకాలను తనదైన శైలిలో ఎండగడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రచారం నిర్వహించారు. తన తండ్రిని అరెస్టు చేయాలనే ఆలోచన చేసినప్పుడు కానీ, ఇంటిని కూల్చాలనే ప్రయత్నం చేసినప్పుడు కానీ చింతకాయల విజయ్ అన్ని తానే వ్యవహరించి అటు కుటుంబంలో, ఇటు పార్టీ శ్రేణుల్లో ధైర్యాన్ని నింపారు. 2019 నుండి 2024 వరకు వైసీపీ



పార్టీల్లోకి ఎప్పుడూ తీసుకోమని స్పష్టం చేశారు. తన వ్యక్తిగత అభిప్రాయం ప్రకారం.. రిషికొండ ప్యాలెస్‌లో ఒక హైకోర్టు బెంచ్ పెడితే మంచిదని సలహా ఇచ్చారు. భవిష్యత్తులో కూటమికి విజయాలే వస్తాయని.. వైసీపీ ఇంకా అపజేయాలను మూటగట్టుకుంటుందని ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు విమర్శించారు.

ప్రభుత్వ హయాంలో ఎన్ని ఇబ్బందులకు గురిచేసినా ఆయన పార్టీ కార్యకలాపాల్లో పాల్గొనడం మాత్రం మానలేదు.చింతకాయల విజయ్ అయ్యన్నపాత్రుడు కొడుకుగానే కాకుండా తనకు తాను తన సొంత ఐడెంటిటీని క్రియేట్ చేసుకునే క్రమంలో సక్సెస్ అయ్యారు. ప్రస్తుతం టీడీపీలో సీఎం చంద్రబాబు తర్వాత అత్యంత కీలకంగా వ్యవహరిస్తున్న నారా లోకేష్ కి అత్యంత సన్నిహితుడుగా పేరు తెచ్చుకున్న చింతకాయల విజయ్ తనను రాజ్యసభకు పంపాలనే మనసులోని కోరికను లోకేష్ దగ్గర బయటపెట్టినట్లు తెలుస్తుంది. 2019 నుంచి 24 మధ్యకాలంలో వైసిపి అధికారంలో ఉన్నప్పుడు వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ఎండగడుతూ, టిడిపిపై పెడుతున్న కేసులను సమర్థవంతంగా ఎదుర్కోవడంలో కీలకంగా వ్యవహరించిన విజయ్.. లోకేష్ కు అత్యంత సన్నిహితుడిగా మారాడంటారు.తోడు 2024 సార్వత్రిక ఎన్నికల్లో అనకాపల్లి ఎంపీ సీటు వస్తుందని భావించి గ్రౌండ్ వర్క్ చేసుకున్న చింతకాయల విజయ్ కి సీటు దక్కలేదు. బీజేపీ కోసం సీటు త్యాగం చేసిన విజయ్‌కు ప్రతిఫలంగా రాజ్యసభ సీటు ఇవ్వాలని టీడీపీ అధిష్టానం కూడా భావిస్తున్నట్లు చెప్తున్నారు. ఇప్పటికే టిడిపి తొలితరం నాయకుల్లో చంద్రబాబు కుమారుడు నారా లోకేష్ రాష్ట్ర మంత్రిగా, మాజీ కేంద్రమంత్రి ఎర్రం నాయుడు కుమారుడు రామ్మోహన్ నాయుడు కేంద్రమంత్రిగా ఉన్నారు. రాజకీయాల్లో ఆనాటి నుండి నేటి వరకు టిడిపిలోనే కొనసాగుతున్న అయ్యన్నపాత్రుడు కుమారుడిగా విజయ్‌ని రాజ్యసభకు పంపడానికి టీడీపీ పెద్దలు సుముఖంగానే ఉన్నారంటున్నారు.రాష్ట్రంలో ఎన్నికలు జరగనున్న మూడు రాజ్యసభ సీట్లపై టిడిపి.

# బాలినేనికి మంత్రి పదవి..

ఒంగోలు, పకాశం జిల్లా రాజకీయలలో ఆసక్తి కర పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. వైసీపీ ఆవిర్భావం నుంచి ఒంగోలుతో పాటుగా ప్రకాశం జిల్లాలో అన్నీ తానై వ్యవహరించిన మాజి మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి వైసిపికి గుడ్ బై చెప్పి జనసేనలో చేరారు. ఎన్నికల ముందే బాలినేని సిఎం చంద్రబాబుతో సమావేశం అయినట్లు.. ఆ సమయం లోనే టీడీపీకి రావాలని.. అధికారంలోకి వచ్చిన తరువాత తగిన ప్రాధాన్యత ఉంటుందని చంద్రబాబు హామి ఇచ్చారని ప్రచారం జరిగింది. తాజాగా బిగ్ టీవీ ఇంటర్వ్యూలో టీడీపీలోకి వస్తే.. చంద్రబాబు మంత్రి పదవి ఆఫర్ చెసినట్లు బాలినేని వెల్లడించారు . అప్పట్లో తనకు లక్ బాగా లేక టీడీపీలోకి వెళ్లలేదని పేర్కొన్నారు.బాలినేని శ్రీనివాసరెడ్డి గత అసెంబ్లీ ఎన్నికలలో ఒంగోలులో వైసిపి నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. బాలినేని ఒంగోలు ఎంపీతో పాటు దర్శి ఎమ్మెల్యే విషయంతో తాను సూచించిన వారికి సీట్లు ఇవ్వాలని పట్టు బట్టారు. కానీ, జగన్ అంగీకరించ లేదు. ఎన్నికల్లో ఓటమి తరువాత ఈవీఎంల పైన బాలినేని కోర్టుకు ఎక్కారు. పార్టీ నుంచి మద్దతు లభించ లేదు. తరువాతి పరిణామాల్లో బాలినేని జనసేనలో చేరారు. జనసేనాని పవన్‌కళ్యాణ్‌తో సత్సంబంధాలు ఉన్న బాలినేని జనసేనలో చేరే సమయంలోనే రాజకీయ భవిష్యత్ పైన హామీ పొందారంట.ఆయనకు ఎమ్మెల్సీ పదవితో పాటుగా ప్రభుత్వంలో కీలక బాధ్యతలు అప్పగిస్తామని డిప్యూటీ సీఎం పవన్ హామీ ఇచ్చారని సమాచారం. అయితే, బాలినేని జనసేనలో ఎంట్రీ సమయం నుంచి ఒంగోలు టీడీపీ నేతలు ఓపెన్ గానే విమ్మలు గుప్పిస్తున్నారు. బాలినేని జనసేన లో చేరినా.. వైసీపీఅధికారంలో ఉన్న సమయంలో చేసిన పనులకు సమాధానం ఇవ్వకుండా వదిలేది లేదని హెచ్చరిస్తున్నారు. జనసేన లోని కొందరు నేతలు సైతం బాలినేనికి దూరంగా ఉంటున్నారు.ఇక వైసీపీ హయాంలో సెకీ ఒప్పందాలు, సోలార్ విద్యుత్తు ఒప్పందాలకు సంబంధించి జగన్‌పై ముప్పేట దాడి జరుగుతుంది. సెకీ ఒప్పందాలు జరిగినప్పుడు బాలినేని శ్రీనివాసరెడ్డి విద్యుత్తు శాఖ మంత్రిగా ఉన్నారు. అప్పటి జగన్ నిర్ణయాలపైన బాలినేని ఇటీవల కీలక వ్యాఖ్యలు చేస్తున్నారు. జగన్ ను ఇరకాటంలోకి నెట్టే విధంగా వ్యవహరిస్తున్నారు. అసలు బాలినేని ఇప్పుడెందుకు ఇలా మాట్లాడుతున్నారు. కేవలం వైసీపీని ఇరకాటంలో పెట్టి రివెంజ్ తీర్చుకోవడానికేనా.. లేక అంతకు మించిన వ్యవహారం ఇంకేదన్నా ఉందా అని ఆరా తీస్తున్న వాళ్ళకు కొత్త విషయం తెలుస్తోందట. బాలినేనికి ఎమ్మెల్సీ ఇచ్చి మంత్రి పదవి ఇప్పించాలన్నది పవన్ కళ్యాణ్ ఆలోచనగా తెలుస్తోందని.. పొలిటికల్ సర్కిల్స్ లో టాక్ నడుస్తోంది.ప్రస్తుతం కూటమి



ప్రభుత్వంలో జనసేన నుంచి పవన్ కల్యాణ్, మరో ఇద్దరు మంత్రులు ఉన్నారు. కాపు, కమ్మ కాంబినేషన్ ఉన్నందున బాలినేనికి పదవి ఇప్పిస్తే.. రెడ్డి సామాజికవర్గంనికి జనసేన నుంచి అవకాశం కల్పించినట్లు అవుతుందన్నది జనసేనాని ఆలోచనట. బాలినేనికి ఇటు ప్రకాశం జిల్లాతో పాటు పొరుగు జిల్లాలైన గుంటురు, నెల్లూరులతో పాటు రాయలసీమలో మంచి రాజకీయ పరిచయాలున్నాయి. ఆ పరిచయాలతో పార్టీని బలోపేతం చేసుకోవచ్చున్నది పవన్ కల్యాణ్ ఆలోచనగా చెప్తున్నారు.ప్రస్తుతం ఏపీ క్యాబినెట్ లో ఓ మంత్రి పదవి ఖాళీగా ఉంది. కూటమి సర్కారు ఏర్పడి అయిదు నెలలు అవుతున్నా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆ పదవి ఖాళీగానే ఉంచారు. ఆన్ని బాలినేనితో భర్తీ చేయవచ్చన్న ప్రచారం జరుగుతుంది. ఇప్పటికే వైసీపీ ఎమ్మెల్సీలు పోతుల సునీత, కర్రి పద్మశ్రీ, బల్లి కళ్యాణచక్రవర్తి, జయమంగళ వెంకట రమణ రాజీనామాలు చేశారు. శాసన మండలి చైర్మన్ మోషేన్ రాజు ఇవాళ కాకుంటే రేపైనా వాటిని ఆమోదించక తప్పదని, ఆ తర్వాత కూటమి కోటాలోకి వచ్చే ఆ ఎమ్మెల్సీ సీట్లలో ఒకటి బాలినేనికి దక్కే ఛాన్స్ ఉందని తెలుస్తోంది.ఎమ్మెల్సీ పదవి దక్కిన వెంటనే పవన్ తో ఒంగోలు లో భారీ బహిరంగ సభను కూడా బాలినేని ఏర్పాటు చేసే అవకాశం ఉందన్న ప్రచారం ప్రచారం ప్రకాశంలో జోరందుకుంది. అయితే ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, బాలినేని మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే రీతిలో వివాదాలు ఉన్నాయి. ఇప్పుడు బాలినేనికి ఎమ్మెల్సీ పదవి ఇస్తే ఒంగోలు వరలో ఆ రెండు కత్తులు ఎలా ఇముడుతాయనేది ఆసక్తికరంగా మారింది. కారణం ఏదైనా మాజీ మంత్రి కామెంట్స్ మాత్రం వైసీపీని ఉక్కిరి బిక్కిరి చేస్తూ.. వైసీపీని ఇరకాటంలో పడేస్తున్నాయట. బాలినేనికి ఎమ్మెల్సీ ,మంత్రి పదవి దక్కుతే ప్రకాశం జిల్లాలో మళ్లీ బాలినేని తన హవా కొనసాగించే అవకాశం ఉంది.

# సీమ నేతలకు బాబు సాఫ్ట్ వార్నింగ్

విజయవాడ, (ఏపీలో కూటమినేతల మధ్య విభేదాల పర్వం ప్రారంభం అయ్యింది. అందుకు రాయలసీమ వేదికగా నిలిచింది. సిమెంట్ కంపెనీలకు బూడిద తరలింపులో వివాదం ప్రకంపనలకు కారణమవుతోంది.రాయలసీమలో 'బూడిద' పంచాయితీ వివాదానికి కారణమవుతోంది.ముఖ్యంగా కూటమిలో విభేదాలకు అవకాశం కల్పిస్తోంది.ఈ తరుణంలో సీఎం చంద్రబాబు కలుగజేసుకున్నారు. దిద్దుబాటు చర్యలకు దిగనున్నారు. సిమెంట్ పరిశ్రమలకు బూడిద తరలించే విషయంలో జెసి దివాకర్ రెడ్డి, ఆదినారాయణ రెడ్డి వర్గీయుల మధ్య వివాదం తలెత్తింది. ఇప్పటివరకు జెసి వర్గీయులే బూడిద తరలిస్తుండగా.. రవాణాలో తమకు వాటా కావాలని ఆదినారాయణ రెడ్డి వర్గీయులు పట్టుపట్టారు. అప్పటినుంచి వివాదం నడుస్తోంది. ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పోలీసులు కలుగ చేసుకోవాల్సి వచ్చింది. అయితే ఇది కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరుగా నిలుస్తోంది. జెసి ప్రభాకర్ రెడ్డి టిడిపిలో సీనియర్ నేత. ఆదినారాయణ రెడ్డి సైతం బిజెపి ఎమ్మెల్యే. తాజా వివాదం కూటమి ప్రభుత్వం పై ప్రభావం చూపే అవకాశం ఉంది. అందుకే టిడిపి ఇన్చార్జ్ భూపేష్ రెడ్డి, ఆదినారాయణ రెడ్డి, జెసి ప్రభాకర్ రెడ్డిలకు ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి పిలుపు వచ్చింది. సీఎం చంద్రబాబును కలుసుకోవాలని వర్తమానం అందింది. దీంతో ముఖ్యమంత్రి కార్యాలయంలో దీనిపై పంచాయితీ జరగనుంది. దీనికి చంద్రబాబు ఒక పరిష్కార మార్గం చూపి వివాదానికి ఫుల్ స్టాప్ పెట్టే అవకాశం కనిపిస్తోంది.ఆర్టీపీపీ నుంచి సిమెంట్ పరిశ్రమలకు బూడిద తరలిస్తూ ఉండేవారు. ఈ క్రమంలో చాలా ఏళ్లుగా జేసీ ప్రభాకర్ రెడ్డి వర్గీయులు ఇలా బూడిద తరలిస్తూ వచ్చారు. అయితే తమకు కూడా వాటాలు కావాలని ఆదినారాయణ రెడ్డి వర్గీయులు కోరారు. ఈ నేపథ్యంలో బూడిదను వాహనాల్లో నింపకుండా ఆదినారాయణ రెడ్డి వర్గీయులు అడ్డుకున్నారు. అదే సమయంలో ఆదినారాయణ రెడ్డి వర్గీయుల బూడిద లారీలు తాడిపత్రి రాకుండా జేసీ ప్రభాకర్ రెడ్డి అడ్డగించారు. దీంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.కూటమి పార్టీల మధ్య విభేదాల పర్వం అంటూ సోషల్ మీడియాలో తెగ



ప్రచారం నడిచింది. దీనిపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. దిద్దుబాటు చర్యలకు దిగారు. శాంతి భద్రతల విషయంలో రాజీ పడబోమంటూ నేతలకు హెచ్చరించారు. అందుకే ముగ్గురు నేతలకు ముఖ్యమంత్రి కార్యాలయానికి రావాలని సూచించారు.మరోవైపు ఈ వివాదం నేపథ్యంలో పోలీస్ యంత్రాంగం అయింది. తాడిపత్రి జాతీయ రహదారిలోని కొండాపురం మండలం సుగుమంచిపల్లె చెక్ పోస్ట్ వద్ద భారీగా పోలీసులు మోహరించారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. ముఖ్యంగా ఈ వివాదాన్ని ఆదిలోనే తుంచేయ్యాలని చంద్రబాబు భావిస్తున్నారు. వీలైనంత త్వరగా పరిష్కార మార్గం చూపి ఎండ్ కార్డు వేయాలని చూస్తున్నారు.

# మెంబర్ షిప్ డ్రైవ్ లో అధికార కూటమి

విజయవాడ, అధికారం కోల్పోయిన తర్వాత వైసీపీ పరిస్థితి దారుణంగా తయారైంది. ఏరి కోరి నేతలకు పదవులు ఇచ్చారు జగన్. మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో నేతలు ముఖం చాటేస్తున్నారు. కొందరైతే పార్టీకి రాం రాం చెప్పేస్తున్నారు. దీంతో ఏం చెయ్యాలో తెలియక దిక్కుతోచని పరిస్థితిలో పడిపోయింది కేడర్.కొద్దిమంది నేతలు కలిసిరావడం లేదు. పార్టీ పరిస్థితి గమనించిన జగన్, నేరుగా రంగంలోకి దిగుతున్నారు. జగన్ జనంలోకి వెళ్లేందుకు రెడీ అవుతున్నారు. సంక్రాంతి తర్వాత వారంలో రెండు రోజుల పాటు జిల్లా పర్యటనలు చేయనున్నారు.పార్లమెంట్ యూనిట్‌గా ప్రతి బుధ, గురువారం



జిల్లాల్లో ఉంటూ కార్యకర్తలతో మమేకం కానున్నారు అధినేత.

ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కష్టాలు.. నష్టాలు ఉంటాయని, పోరాట పటిమతో ముందుకు సాగాలని కేడర్‌కు దిశానిర్దేశం చేయనున్నారు.కార్యకర్తలతో జగనన్న.. పార్టీ బలోపేతానికి దిశా నిర్దేశం' పేరుతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ప్రజలు–నేను–దేవుడు అని పదే పదే సభల్లో చెప్పేవారు జగన్. కార్యకర్తలను పక్కనపెట్టేశారు. దీంతో కొందరు దిగువ స్థాయి నేతలు మండిపడిన సందర్భాలు లేకపోలేదు.చెదిరిపోయిన కేడర్‌ను మళ్లీ ఒక తాటిమీదకు తెచ్చేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టారు. కేడర్ మళ్లీ పాత గూటికి చేరుకుంటుందా? అన్నదే అసలు పాయింట్. నేతలు కొంతమంది జనసేన వైపు, మరికొందరు టీడీపీ వెళ్లిపోయారు. వారితోపాటు కొంత కేడర్ వెళ్లిపోయింది. దీంతో వైసీపీ హార్డ్‌కోర్ కేడర్ డీలా పడిపోయింది.ఇంకోవైపు అటు అధికార టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలను కేడర్‌ను పెంచుకునే పనిలో పడ్డాయి. మెంబర్ షిప్‌కు కార్యక్రమానికి శ్రీకారం చుట్టాయి. కార్యకర్తలకు ఇన్యూరెన్స్ స్కీమ్‌ని వర్తింప చేస్తున్నారు. ఈ క్రమంలో వైసీపీ కేడర్ నిలబడుతుందా? అధికార పార్టీకి ధీటుగా వైసీపీ కూడా కార్యకర్తలకు సదుపాయాలు కల్పిస్తుందా? లేదా అన్నది చూడాలిఈ క్రమంలోనే తన పట్టు తగ్గకుండా, ఉనికి చాటుకునేందుకు బాలినేని వైసిపిపై, జగన్‌పై కాస్త ఘాటైన విమర్శలు చేస్తున్నారంట.

# పల్లకీ సేవలో ఆకట్టుకున్న చండ మేళం, లెస్యూమ్స్ నృత్యం, కోలాటాల ప్రదర్శనలు

తిరుపతి తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ఉదయం పల్లకీ సేవలో చండ మేళం, చండ మేళం, లెస్యూమ్స్ నృత్యం, కోలాటాల ప్రదర్శనలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.టిటిడి హిందూ ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో 12 కళాబృందాలు 250 మంది కళాకారులు ప్రదర్శనలు ఇచ్చారు.

చండమేళం

కర్ణాటక ఉడిపిలోని పాలిమర్ మఠంకు చెందిన బెల్ కల్లై చండీ మేళం బృందం 5 ఏళ్లుగా తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో చండవేళం(కేరళ డ్రమ్స్) వాయిస్తున్నారు. ఈ బృందంలో మొత్తం 8 మంది కళాకారులు ఉన్నారు. వీరు డ్రమ్స్, తాళాలు లయబద్ధంగా వాయిస్తూ అందుకు అనుగుణంగా అడుగులు వేస్తూ నృత్యం చేశారు.కర్ణాటక రాష్ట్రం మైసూరుకు చెందిన 33 మంది యువతులు లెస్యూమ్స్ నృత్యం,



తిరుపతి ఎస్వీ సంగీత నృత్య కళాశాల ఆధ్వర్యంలో మోహిని అవతారం నృత్యరూపకం, భరతనాట్యం, కూచిపూడి, కోలాటాల ప్రదర్శన ఆకట్టుకుంది.

# అన్నంలో విషం పెట్టి చంపారు

%ములుగు, : చల్పాకలో జరిగింది బూటకపు ఎన్‌కౌంటర్ అని తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల పౌర హక్కుల సంఘం నేతలు ఆరోపించారు. చెల్పాకలో ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతాన్ని పౌరహక్కుల సంఘం నేతలు పరిశీలించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ.. అన్నంలో విషం పెట్టి మావోయిస్టులను చంపారని వ్యాఖ్యలు చేశారు. రెండు రోజుల ముందు మావోలను పట్టుకు వచ్చి చిత్రహింసలు పెట్టి చంపారన్నారు.

ఎన్‌కౌంటర్ జరిగిన ప్రదేశంలో చెట్లకు తూటాలు తగిలిన ఆధారాలు లేవన్నారు. మన తెలంగాణ.. ఎన్‌కౌంటర్ల తెలంగాణగా మారిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో16 మందిని ఎన్కౌంటర్ పేరుతో హత్య చేసిందని మండిపడ్డారు. ఆరు గ్యారెంటీలతో హామీలతో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం మళ్లీ ఎన్‌కౌంటర్ హత్యాకాండను కొనసాగిస్తోందన్నారు. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతంలో మావోయిస్టుల వెపన్స్ లాక్ చేసి ఉన్నాయని తెలిపారు. చెల్పాక ఎన్‌కౌంటర్ ప్రాంతానికి వెళ్లే సమయంలో పోలీసులు తమను మళ్లీలో వెంబడించారన్నారు. నాలుగు నెలల్లో మూడు ఎన్‌కౌంటర్లలో 14 మందిని చంపి ప్రజా పాలనని చెప్పుకుంటుంది అంటూ మండిపడ్డారు. ప్రజాపాలనంటే పోలీసులతో చేసేది పాలన కాదన్నారు. రేవంత్ రెడ్డి ప్రజాపాలన అని చెప్పాలంటే గ్రేహౌండ్స్ బలగాలను వెనక్కు తీసుకోవాలని పౌరహక్కుల సంఘం నేతలు డిమాండ్ చేశారు.

కాగా.. డిసెంబర్ 2న ఏటూరు నాగారం మండలం చెల్పాక-



ఐలాపూర్ అభయారణ్యంలోని పోలకమ్మవాగు సమీపంలో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. పోలీసులకు, మావోయిస్టులకు జరిగిన ఎదురుకాల్పుల్లో ఏడుగురు మావోలు మృత్యువాతపడ్డారు. పీఎల్‌జీఏ వారోత్సవాల నేపథ్యంలో ఛత్తీసగఢ్-తెలంగాణ సరిహద్దు ప్రాంతమైన ములుగు జిల్లా వాజేడు, వెంకటాపురం, ఏటూరునాగారం అభయారణ్యాన్ని గ్రేహౌండ్స్, స్పెషల్‌పార్టీ పోలీసులు జల్లెడ పడుతున్న క్రమంలో ఏటూరు నాగారం అడవుల్లో మావోలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. వెంటనే ఇరువురి మధ్య కాల్పులు చోటు చేసుకున్నాయి. కాల్పుల అనంతరం ఏడుగురు మావోల మృతదేహాలను పోలీసులు గుర్తించారు. ఘటనాస్థలిలో రెండు ఏకే-47 తుపాకులు, జీత్రీ, 303-రైఫిల్, ఇన్సాస్ తుపాకీ, ఎస్‌బీబీఎల్ గన్, సింగిల్‌షాట్ తుపాకీ, తపంచా, కిట్‌బ్యాగులు, విప్లవ సాహిత్యం, వంట సామగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. . మృతుల్లో ఓ మహిళ సహా.. నర్సంపేట-ఇల్లందు ఏరియా కమిటీ కార్యదర్శి కుర్సం మంగు అలియాస్ భద్రు, ఏటూరునాగారం-మహదేవ్‌పూర్ డివిజన్ కమిటీ కార్యదర్శి ఈగోలపు మల్లయ్య అలియాస్ మధు ఉన్నారు. పీఎల్‌జీఏ వారోత్సవాలకు ఒకరోజు ముందే భారీ కాల్పులు జరగడం మావోయిస్టులకు కోలుకోలేని పెద్ద దెబ్బే అని చెప్పుకోవచ్చు.

# దేశాభివృద్ధికి తోడ్పడాలి

శామీర్‌పేట,

ఐపీఈలో చదువుకున్న విద్యార్థులు వృత్తిలో అంకితభావం కలిగి ఉంటూ ఉత్తమ సేవలందించి దేశాభివృద్ధికి బాధ్యతగా తోడ్పడాలని బీహెచ్‌ఈఎల్(బెల్) మాజీ సీఎండీ, ఐపీఈ గవర్నింగ్ బోర్డ్ మెంబర్ ప్రసాదరావు హితవు పలికారు. సాయంత్రం శామీర్‌పేటలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్(ఐపీఈ)లో డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాసమూర్తి ఆధ్వర్యంలో అలుమ్నీ మీట్-2024(పూర్వ విద్యార్థుల సమావేశం) నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ప్రసాదరావు మాట్లాడుతూ ఐపీఈలో చదువు పూర్తిచేసిన విద్యార్థులు భవిష్యత్తులో అత్యున్నత స్థాయికి



ఎదగాలన్నారు. ఐపీఈ బోర్డ్ గవర్నింగ్ అధ్యక్షుడు కాకి మాధవరావు(రిటైర్డ్ ఐఏఎస్) మాట్లాడుతూ ఆర్థిక విలువలకంటే మానవ విలువలు ఎంతో ముఖ్యమని చెప్పారు. ఐపీఈ విద్యార్థులు మంచి విలువలతో కూడిన విద్యనభ్యసిస్తూ జీవితంలో అత్యున్నత స్థాయికి ఎదగాలని, సమాజంలో ఆదర్శంగా నిలవాలన్నారు. ఐపీఈ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాసమూర్తి అలుమ్నీ మీట్‌కు వచ్చిన పూర్వ విద్యార్థులకు, అతిథిలకు ఘన స్వాగతం పలికారు. ఐపీఈలో పీజీడీఎం ప్రోగ్రామ్‌లకు ఎన్‌బీఏ అక్రిడిటేషన్, పూర్తి పీజీపీ నమోదు చేసుకున్న విద్యార్థులకు రూ.2కోట్ల స్కాలర్‌షిప్‌లతో పాటు ఆధునిక సౌకర్యాలను అందిస్తు విద్యార్థులకు సంస్థ చేయూతనిస్తోందని వివరించారు. కాగా, ఐపీఈలో నిర్వహించిన అలుమ్నీ మీట్‌లో చాలామంది పూర్వవిద్యార్థులు పాల్గొని ఒకనొకరు పలకరించుకున్నారు. కార్యక్రమంలో 1995-97 నుంచి 2022-24 ఐపీఈలో విద్యనభ్యసించిన విద్యార్థులు, మాజీ సీజీఎం మహపర అలీ, పూర్వవిద్యార్థుల రిలేషన్స్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ముజామిల్ అహ్మద్ బాబా, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# బిర్యానీలో వచ్చింది తినుంటే గొంతు తెగేదే..

మేడ్చల్,

: హైదరాబాద్ బిర్యానీలో హానికరమైన కలర్స్ వాడుతూ కల్తీ చేస్తుండటంతో పాటు.. బిర్యానీ తయారీలో నిర్లక్ష్యంతో హైదరాబాద్ బిర్యానీ బ్రాండ్ ఇమేజ్ బాగా దెబ్బతినే పరిస్థితికి తీసుకువచ్చారుహోటల్ నిర్వాహకులు. అయినప్పటికీ బిర్యానీ తయారీ విషయంలో వ్యాపారులు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవడం లేదు. ఇందుకు మేడ్చల్‌లోని ఓ రెస్టారెంట్‌లో జరిగిన ఘటనే ఉ



దాహరణగా చెప్పుకోవచ్చు. హైదరాబాద్ బిర్యానీ అంటే మెచ్చనివారు ఉండరు. ఎన్ని ఆహారపదార్థాలు ఉన్నా హైదరాబాద్ బిర్యానీ ఉ ందంటే చాలు లొట్టలేసుకుని మరీ తింటుంటారు. అయితే ఈ మధ్య కాలంలో హైదరాబాద్ బిర్యానీ అంటేనే చాలు ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు.

ఎందుకంటే.. బిర్యానీలో బయటపడుతున్న పదార్థాలే అందుకు కారణం. బిర్యానీలో చికెన్ పీసులకు బదులుగా సిగరెట్ పీకలు, బొద్దింకలు బయటపడుతుండంతో బిర్యానీ ప్రియులు ఆందోళన చెందుతున్నారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు ఎన్నోసార్లు తనిఖీలు చేసినా.. రెస్టారెంట్లను సీజ్ చేసినప్పటికీ వ్యాపారుల్లో మాత్రం మార్పు రావడం లేదు. బిర్యానీ తయారీలో తగు జాగ్రత్తలు తీసుకోకపోవడంతో రానురాను హైదరాబాద్ బిర్యానీ అంటేనే వామ్మో అనే పరిస్థితులు వస్తున్నాయి. తాజాగా మేడ్చల్‌లో బిర్యానీని ఆర్డర్ చేసిన కస్టమర్లకు అందులో కనిపించిన వస్తువును చూసి అవాక్కయ్యారు.

మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్‌లోని ఆదర్శ్ రెస్టారెంట్‌లో నిర్వాహకుల నిర్లక్ష్యం మరోసారి బయటపడింది. కొందరు కస్టమర్లు బిర్యానీని తినేందుకు ఘట్‌కేసర్ ఆదర్శ్ రెస్టారెంట్‌కు వెళ్లారు. బిర్యానీ కోసం ఆర్డర్ ఇచ్చారు. ఆ తరువాత కొద్దినిమిషాలకు వేడివేడి బిర్యానీని వారి టేబుల్ దగ్గరకు తీసుకొచ్చారు హోటల్ నిర్వాహకులు. దీంతో బిర్యానీని ఓ పట్టుబడదామని భావించిన ఆ కస్టమర్లకు చేదు అనుభవమే ఎదురైంది. బిర్యానీ తింటుండగా కస్టమర్‌లో అందులో ఏదో అనుమానంగా కనిపించింది. బిర్యానీలో చికెన్ పీసులకు బదులుగా బ్లేడ్ ముక్క ప్రత్యక్షమైంది.

కడపలో టెన్షన్.. టెన్షన్.

వెంటనే దాన్ని చూసిన కస్టమర్ అవాక్కయ్యాడు. బిర్యానీలో చికెన్ పీసులకు బదులుగా బ్లేడ్ ముక్కలు ప్రత్యక్షమవడంతో కస్టమర్ ఆశ్చర్యపోయాడు. ఇదేంటంటూ రెస్టారెంట్ సిబ్బందిని కస్టమర్ ప్రశ్నించాడు. అయితే రెస్టారెంట్ సిబ్బంది మాత్రం చాలా నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారు. బ్లేడ్ తీసేసి బిర్యానీ తినండి అంటూ రెస్టారెంట్ సిబ్బంది సమాధానం ఇచ్చారు. దీంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన కస్టమర్.. రెస్టారెంట్ సిబ్బందితో గొడవకు దిగాడు. ఆపై బిర్యానీలో బ్లేడ్ ప్రత్యక్షమవడంపై మున్సిపల్ ఫుడ్ సేఫ్టీ అధికారులకు కస్టమర్ ఫిర్యాదు చేశారు. ఎంతో ఇష్టంగా బిర్యానీ తిందామని వస్తే ఇలా జరిగిందని.. రెస్టారెంట్ సిబ్బంది ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారంటూ కస్టమర్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# రైతులకు న్యాయం చేసేందుకు చర్యలు

కొడంగల్, : మెడికల్, వెటర్నరీ కళాశాలల ఏర్పాటులో భాగంగా సర్వే నెంబర్ 19లో భూములు ఇచ్చిన రైతులకు అన్ని విధాలుగా న్యాయం చేసేందుకు అధికారులు చర్యలు ప్రారంభించారు. సర్వే నెంబర్ 19 పరిధిలోని అసైన్డ్ భూములకు



పరిహారం అందించగా ఇంటి స్థలాల పట్టాలను అందించే ప్రక్రియను వేగవంతం చేశారు. రెండు రోజులుగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో పలువురు రైతులకు పట్టాలు అందించగా.. మిగతా వారికి పూర్తిస్థాయిలో అందించనున్నట్లు అధికారులు తెలిపారు. అయితే, పరిహారం పూర్తిస్థాయిలో అందించిన తర్వాత పనులు చేపట్టాలని రైతులు ఇటీవలే సర్వే సిబ్బందితో తెలిపారు. దాంతో అధికారులు రైతులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

# గుంతల రోడ్డుకు మోక్షం

ఆదిభట్ల, ఢ

: మున్సిపాలిటీ పరిధిలో పాడైపోయిన అంతర్గత రోడ్లతో పాటు, ప్రధాన రోడ్ల నిర్మాణంపై పాలకవర్గం దృష్టి సారించింది. మున్సిపాలిటీలోని ప్రధాన రోడ్డు ఎంపీ పటేల్‌గూడ నుంచి బొంగ్లూర్ ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డు వరకు రోడ్డు గుంతలమయంగా ఉండేది. దాంతో ప్రయాణికులు నిత్యం ఇబ్బందులు పడేవారు. దాంతో ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి టీయూఎఫ్ఐడీసీ (తెలంగాణ అర్బన్ ఫైనాన్షియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్) నుంచి రూ.2కోట్ల నిధులు మంజూరు చేయించారు. ఈమేరకు బొంగ్లూర్ నుంచి ఎంపీ పటేల్‌గూడ రోడ్డు వరకు 1.2 కిలోమీటర్ల మేర



రోడ్డు పనులు చేపట్టారు. దాంతో వాహనదారులు, ప్రయాణికులు సాఫీగా రాకపోకలు సాగిస్తున్నారు. కాగా, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎంపీ పటేల్‌గూడ రోడ్డు నుంచి బొంగ్లూర్ చౌరస్తా వరకు ఉన్న ప్రధాన రోడ్డును డబుల్ రోడ్డుగా విస్తరించారు. దాంతో మున్సిపాలిటీకి కొత్త శోభ సంతరించుకుంది. ఏళ్ల తరబడి రోడ్డు బాగా లేకపోవడంతో ప్రయాణికులు, వాహనదారులు, నానా ఇబ్బందులు పడ్డారు.

ఇబ్బందులు తీరాయి

బొంగ్లూర్ గ్రామం నుంచి చౌరస్తా వరకు రోడ్డు సక్రమంగా లేకపోవడంతో గతంలో వాహనాదారులు ఈ రహదారిపై ప్రయాణమంటేనే భయపడేవారు. డబుల్ రోడ్డు వేయడంతో ఇబ్బందులు తప్పాయి. రోడ్డు అందుబాటులోకి రావడంతో వాహనదారులు, ప్రయాణికుల కష్టాలు తీరాయి. చాలా వరకు ప్రమాదాలు కూడా తగ్గాయి.ఆదిభట్ల మున్సిపాలిటీలో ప్రధాన సమస్యలపై దృష్టిపెట్టాం. ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సహకారంతో మున్సిపాలిటీకి అధిక నిధులు తీసుకొస్తాం. ఇప్పటికే చాలావరకు కాలనీల్లో సీసీ రోడ్లు, భూగర్భ డ్రైనేజీ పనులు పూర్తి చేశాం.

# అంతా మా ఇష్టం!

కీసర, దమ్మాయిగూడ మున్సిపాలిటీలో కీసర, చీర్యాల్, యాద్గార్‌పల్లి, తిమ్మాయిపల్లి, నర్సంపల్లి, అంకిరెడ్డిపల్లి గ్రామాలు విలీనమయ్యాయి. ఇందుల్లో మేజర్ గ్రామ పంచాయతీలైన కీసర, చీర్యాల్ గ్రామాల్లో ఎక్కడ చూసినా అక్రమ నిర్మాణాలు కనిపిస్తున్నాయి. ఇదేమిటని అడిగే నాథుడు లేకపోవడంతో ఆరు అంతస్తులు, మూడు భవనాలు అన్నట్లు సాగుతున్నాయి అక్రమ నిర్మాణాలు. ఆయా గ్రామాలు మున్సిపాలిటీలో విలీనం అయిందే మంచికి అన్నట్లు అక్రమార్కులు, అధికారులు కుమ్మక్కై విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా..

చీర్యాల్ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 78, 81



అనుమతులు లేకుండా రస్టిక్ వోగ్ పేరిట ఫంక్షన్‌హాల్‌ను నిర్మాణం చేస్తున్నారు. దీనికితోడు అక్కడే సుమారు 15 విశ్రాంతి గదులను నిర్మిస్తున్నారు. ఇప్పటికే అక్కడ ఏర్పాటు చేసిన కంటైనర్ల ద్వారా వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. ఆన్‌లైన్ ద్వారా కస్టమర్లను ఆకర్షించి అక్కడ రకరకాల వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. ఇది అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా కూడా మారింది. లేట్ నైట్ పార్టీలు, మద్యం ఏరులైపారుతున్నా సంబంధిత అధికారులు ఆ రిసార్ట్ వైపు కన్నెత్తి కూడా చూడకపోవడం పట్ల సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి. మామూళ్ల మత్తులో పడి ఎం జరిగినా పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. వీకెండ్‌లో మాత్రం గ్రూపులు, గ్రూపులుగా విభజించి పార్టీలు చేసుకునేందుకు సౌకర్యాలు కల్పించి వేల రూపాయలు అద్దె వసూళ్లు చేస్తున్నారు. కానీ, ఇందులో ప్రభుత్వానికి మాత్రం ఒక్కపైసా కూడా పన్నులు చెల్లించకపోవడం గమనార్హం.

బిల్ కలెక్టర్ల కనుసన్నల్లోనే..

మరో మేజర్ గ్రామ పంచాయతీ కీసర. ఇక్కడ పరిస్థితి మరీ దారుణం. వార్డు కార్యాలయంలో మొత్తం బిల్ కలెక్టర్ల కనుసన్నల్లోనే పనులు జరుగుతున్నాయి. వారు చెప్పిందే అక్కడ వేదం అన్నట్లుగా వార్డు కార్యాలయ అధికారి తన పని తీరు ఉంటుందంటే అతిశయోక్తి కాదు. అదే అసరాగా చేసుకొని కొంత మంది అక్రమార్కులు బిల్ కలెక్టర్లను తమ గుప్పిట్లో పెట్టుకొని అక్రమంగా అనుమతులు తీసుకొని ఇష్టానుసారంగా బహుళ అంతస్థులు నిర్మిస్తున్నారు. గ్రామంలో పలుకుబడి ఉన్న వ్యక్తుల నిర్మాణాలు చేపడుతున్నారని, ఆయా నిర్మాణాలపై చర్యలు తీసుకోకపోవడంపై వార్డు కార్యాలయం అధికారులు నిర్మోహమాటంగా వివరణ ఇస్తుండటం చర్చనీయాంశమైంది. అలాగే చీర్యాల్‌లో సెల్లార్ల విషయంపై స్థానిక అధికారిని వివరణ అడుగ్గా తమకేం సంబంధం లేదని, అంతా మున్సిపల్ అధికారులు చూసుకుంటున్నారంటూ సమాధానం దాటవేశారు.

సమస్యల పరిష్కారంలో విఫలం

మేడ్చల్ కలెక్టరేట్‌కు కూతవేటు దూరంలో ఉన్న దమ్మాయిగూడ మున్సిపాలిటీలో ఇంత జరుగుతున్నా ఉన్నతాధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. చర్యలు తీసుకోవాల్సిన అధికారులు పట్టించుకోకపోవడంతో ఒక్కసారి కూడా అక్రమ నిర్మాణదారులపై చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. దీంతో జిల్లా ఉన్నత అధికారులు అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారనే విమర్శలు సర్వత్ర వినిపిస్తున్నాయి. మున్సిపాలిటీలో విలీనమైన తర్వాత గ్రామాల్లో పరిపాలన వ్యవస్థ గాడితప్పిందని, సమస్యలు పరిష్కరించడంలో జిల్లా, మున్సిపల్ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

నోటీసులకే పరిమితం

నియమ, నిబంధనలకు తూట్లు పొడిచి చీర్యాల్ గ్రామంలో జోరుగా సెల్లార్ తవ్వకాలు జరుగుతున్నాయి. అక్రమార్కులు అనుమతులు ఒకలా తీసుకొని, నిర్మాణాలు మరొకలా చేపడుతున్నారు. సెల్లార్ తవ్వకాల విషయం అధికారుల దృష్టికి తీసుకెళ్తే వారు నోటీసులకు మాత్రమే పరిమితమయ్యారు. ఈ నోటీసులు ఇచ్చినా తమకేం పట్టనట్లు అక్రమార్కులు నిర్మాణాలను యథావిధిగా కొనసాగిస్తున్నారు.

# వార్డు ఆఫీసర్లు వచ్చేస్తున్నారు!

తాండూరు, : బీఆర్ఎస్ పాలనలో అస్తవ్యస్తమైన మున్సిపల్ వ్యవస్థను చక్కదిద్దే చర్యలు ప్రారంభమయ్యాయి. ప్రజా అవసరాలను గుర్తించి చర్యలు తీసుకోనేందుకు వార్డుకో అధికారిని నియమించారు. పూర్తిస్థాయిలో వార్డు ఆఫీసర్లను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వార్డుల్లో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడంతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా ఈ వ్యవస్థను తీసుకువచ్చారు. మున్సిపల్‌లో పూర్తి స్థాయిలో యంత్రాంగాన్ని నియమించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా కమిషనర్ నుంచి కింది స్థాయి వరకు ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీ ప్రక్రియ చేపట్టారు. ఇందులో భాగంగా మంగళ, బుధవారాల్లో వార్డు ఆఫీసర్లు, అకౌంటెంట్‌లు మున్సిపల్‌లో బాధ్యతలు చేపట్టే ప్రక్రియ కొనసాగుతుంది. తాండూరుతో పాటు ఇతర మున్సిపాలిటీల్లో కూడా ఈ ప్రక్రియ కొనసాగుతున్నది.

కమిషనర్ పోస్టులు

కొత్తగా ఏర్పడిన కొడంగల్, పరిగి మున్సిపాలిటీలకు గత నాలుగేళ్లుగా కమిషనర్ పోస్టులు మంజూరు కాలేదు. ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రెండు పోస్టులను మంజూరు చేసింది. కొడంగల్, పరిగికి పూర్తిస్థాయి కమిషనర్ నియామకమయ్యారు.

వార్డు ఆఫీసర్ల పోస్టుల భర్తీ

తాండూరు మున్సిపాలిటీలో 36వార్డులు ఉన్నాయి. ఇందులో 16వార్డులకు వార్డు ఆఫీసర్లు ఉండగా ఖాళీగా ఉన్న 20పోస్టులను మంజూరు చేసి గ్రూప్- 4 కింద నియామకం చేపట్టి 20పోస్టులను భర్తీ చేసింది. కొడంగల్‌లో 12వార్డులు ఉండగా అక్కడ ఇప్పటి పూర్తిస్థాయి వార్డు ఆఫీసర్లు ఉన్నారు. వికారాబాద్ మున్సిపాలిటీలో 34వార్డులు ఉండగా ఇప్పటికే ఆరుగురు కొనసాగుతుండగా 28మందిని కొత్తగా నియమించారు. పరిగిలో 15వార్డులుండగా 14మంది వార్డు ఆఫీసర్లు ఉండటంతో కొత్తగా ఒకరిని నియమించారు.

జూనియర్ అకౌంటెంట్ల నియామకం

తాండూరుతో పాటు కొడంగల్, పరిగిలకు కొత్తగా జూనియర్ అకౌంటెంట్ ఆఫీసర్లను నియమించారు. దీంతో అకౌంటింగ్ పూర్తిస్థాయిలో కొనసాగే అవకాశం ఉంది. గతంలో కాంట్రాక్ట్ ఉ ద్యోగులు అకౌంట్ విభాగాన్ని చూసేవారు. ప్రస్తుతం అకౌంట్స్ విభాగం కొత్త వారిని నియమించడంతో మున్సిపాలిటీలు గాడిలో పడనున్నాయి.

వార్డు ఆఫీసర్ల విధులు

రోజువారీ పారిశుధ్య కార్యక్రమాల పర్యవేక్షణ, శానిటరీ మేస్త్రీలు, కార్మికుల పనిని పర్యవేక్షించుట, డోర్ టూ డోర్ చెత్త సేకరణ, వ్యర్థాల విభజన, ప్లాస్టిక్ నిషేధం, వార్డు లెవల్ శానిటేషన్ ప్లాన్ అమలు చేయడం, మురుగుకాల్వలు, పబ్లిక్ టాయిలెట్లను శుభ్రం చేయించడం, అంటు వ్యాధుల నివారణ, నియంత్రణకు చర్యలు, ప్రభుత్వ, ప్రైవేటు, మార్కెట్లు, మటన్, చికెన్ స్టాల్స్ స్లాటర్‌హౌస్‌లను చక్కగా శుభ్రంగా ఉండేలా చూసుకోవడం చేపట్టాలి. ఘన, ద్రవ వ్యర్థాల నివారణ, వీధి దీపాల, నీటి సరఫరా పర్యవేక్షణ చేయాలి. ఇంటి పన్నులను, హరితహారం వంద శాతం చేపట్టాలి. నర్సరీలు, ప్లాంటేషన్, ఎవెన్యూ, ట్రీపార్కులను అభివృద్ధి పర్చాలి.

# భీమారం చేరుకున్న ప్రజారగ్ జోల్ యాత్ర

భీమారం, ఛ

: సామాజిక న్యాయం, రాజ్యాధికారం లక్ష్యంతో కొనసాగుతున్న ప్రజారగ్ జోల్ యాత్ర భీమారం చేరుకుంది. సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబునాయక్, సెంట్రల్ కమిటీ చైర్మన్ ప్రేమ్‌చంద్‌నాయక్, జిల్లా అధ్యక్షుడు గుగులోత్ మల్లేష్ నాయక్ అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేసి పూలమాలలు వేశారు. వారు మాట్లాడుతూ సామాజికంగా, రాజకీయంగా,



ఆర్థికంగా గిరిజనులపై జరుగుతున్న భౌతిక దాడులను అరికట్టాలన్నారు. ప్రభుత్వం గిరిజనులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ఈ యాత్ర ఈ నెల 26 వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు. నాయకులు పంతుల, రాజ్‌కుమార్ నాయక్, సుధాకర్‌నాయక్, రఘురాం రాథోడ్, రేఖ్యానాయక్, దేవేందర్‌నాయక్, మహేందర్, రవి రాథోడ్, శంకర్‌నాయక్ తదిత రులు పాల్గొన్నారు.

అనంతరం సేవాలాల్ సేన మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షు డిగా భుక్య మోతిలాల్, గౌరవాధ్యక్షుడు హరి లాల్‌నాయక్, ప్రధాన కార్యదర్శిగా మహేన్ లాల్, వర్కింగ్ ప్రెసిడెం ట్‌గా దస్రునాయక్, ఉపాధ్యక్షులుగా శంకర్‌నా యక్‌లను ఎన్నుకున్నారు.

# విద్యార్థిని కుటుంబానికి న్యాయం చేయాలి

బెజ్జూరు, మండలంలోని అందుగులగూడ గ్రామానికి చెందిన డీఎడ్ విద్యార్థిని తొర్రెం వెంకటలక్ష్మి కుటుంబానికి న్యాయం చేయాలని మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. మృతిచెందిన విద్యార్థిని కుటుంబాన్ని పరామర్శించి తక్షణ సాయం కింద రూ.20వేల నగదు, ఒక క్వింటా బియ్యాన్ని కుటుంబసభ్యులకు అందజేశారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. మృతురాలి కుటుంబాన్ని ఆదుకునేందుకు కలెక్టర్‌తో మాట్లాడతామన్నారు. ఆయనవెంట నాయకులు బషారత్‌ఖాన్, వెంకన్న, సకారాం, పుల్లూరి సతీష్, హన్మంతు, మహేష్, నరేందర్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

గాయపడిన వ్యక్తికి పరామర్శ..

కౌటాల: మండలకేంద్రానికి చెందిన మువ్వ శ్రీకాంత్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అతన్ని, కుటుంబ సభ్యులనుపరామర్శించారు. శ్రీకాంత్ కోనేరు చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచితశిక్షణ తీసుకొని ప్రభుత్వ కొలు వు సాధించాడు. ఇటీవలఉద్యోగానికి వెళ్తున్న క్రమంలో పొగమంచు కారణంగా రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. మాజీ ఎమ్మెల్యే సతీమణి రమాదేవి, మాంతయ్య తదితరులున్నారు.

# పోలీసులు క్రీడల్లో రాణించాలి

బెల్లంపల్లి,

: పోలీసులు క్రీడల్లో రాణించా లని బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ అన్నారు. ఎఎంసీ క్రీడ మైదానంలో సబ్ డివిజన్ స్థాయి పోలీసుల క్రికెట్ పోటీలను నిర్వహిం చారు. ఏసీపీ మాట్లాడుతూ రోజు పోలీసులు విధి నిర్వహణలో భాగంగా ఒత్తిడికి గురవుతారని, క్రీడలతో మానసిక ఉల్లాసంతోపాటు శారీరక ధారుఢ్యం పెరుగుతుందన్నారు.

ప్రతీ ఒక్కరికి క్రీడలు, వ్యాయామం నిత్య జీవితంలో భాగంగా ఉండాలన్నారు. తాండూర్ జట్టు గెలుపొందగా బహుమతులు అందజేశారు. సీఐలు దేవయ్య, అఫ్జలొద్దీన్, కుమారస్వామి, శశిధర్‌రెడ్డి, పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాద స్థలాన్ని పరిశీలన

జైపూర్, : ఇందారం బస్టాండ్ వద్ద శుక్రవారం రాత్రి బైక్ ఢీకొని సుంకరి మల్లయ్య అనే రిటైర్డు కార్మికుడు మృతిచెందగా ప్రమాదం జరిగిన స్థలాన్ని సీఐ వేణుచందర్ పరిశీలించారు. సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేశారని కానీ కనెక్షన్ ఇవ్వ కపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు తెలిపారు.



పశువులు ఉండడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. లైటింగ్‌తో పాటు స్పీడు బ్రేకర్లను వేయించాలన్నారు. సీఐ హెచ్‌పీకర్ రోడ్‌వేస్ మేనేజర్ రామకృష్ణతో మాట్లాడారు. వారం రోజుల్లో సెంట్రల్ లైటింగ్‌కు విద్యుత్ కనెక్షన్ ఇచ్చి లైట్లు వెలిగేలా చేయకపోతే కేసులు నమోదు చేస్తామని సీఐ హెచ్చరించారు. సర్వీసు రోడ్డు సైడ్ రేయిల్స్ కూడా బాగు చేయాలని సూచించారు. సీఐ వెంట ఎస్ఐలు శ్రీధర్, నాగరాజు తదితరులు ఉన్నారు.

# గుడ్డు ఉడుకుతలే..



బెజ్జూరు,: కోడిగుడ్డు ధర ఆకాశన్నంటుతోంది. ఇది పాఠశాలల్లో మధ్యాహ్న భోజన తయారీ ఏజెన్సీలకు భారంగా మారుతోంది. సోమ, బుధ, శుక్రవారాల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో ఉడికించిన గుడ్డు అందించాలి. కానీ కొద్దినెలలుగా గుడ్డు ధర అమాంతం పెరగడంతో చాలా పాఠశాలల్లో వారానికి ఒకటి, రెండుసార్లు మాత్రమే వడ్డిస్తున్నారు. దీనివల్ల విద్యార్థులు పోషకాహారానికి దూరమవుతున్నారు. ఒక్కో గుడ్డుకు రూ.5ప్రభుత్వం చెల్లిస్తోంది. కానీ ప్రస్తుతమార్కెట్‌లో గుడ్డు ధర రూ.8వరకు ఉంది

ధరలు పెంచితేనే..

ఐదు నెలలుగా గుడ్డు ధర అమాంతం పెరిగింది. గతంలో ఎప్పుడూ ఇంతగా పెరిగిన దాఖలాలు లేవు. కిందటి ఆగస్టు నెలలో రూ.5.50ఉండగా, ప్రస్తుతం రూ.8కి చేరింది. రానున్న రోజుల్లో ఇంకెంత పెరుగుతుందోనని వంట ఏజెన్సీ మహిళలు ఆందోళనకు గురవుతున్నారు. ఇటీవల ప్రభుత్వం గురుకులాలు,వసతిగృహాల విద్యార్థులకు డైట్‌చార్జీలు 40శాతంవరకు పెంచినక్రమంలో పెరిగిన నిత్యావసరాల కనుగుణంగా మధ్యాహ్న భోజన తయారీ ఏజెన్సీలకు ధరలు పెంచాలని కోరుతున్నారు.

నెలలో 12సార్లు..

మధ్యాహ్న భోజనంలో వారంలో మూడుసార్లు నెలలో 12సార్లు గుడ్డును అందించాల్సి ఉంటుంది. ప్రభుత్వం మాత్రం గుడ్డుకు రూ.5మాత్రమే ఇవ్వడంతో ఒక్కో విద్యార్థిపై నెలకు అదనంగా రూ.24భారం పడుతోందని నిర్వాహకులు చెబుతున్నారు. ఈభారం భరించలేక కొన్నిపాఠశాలల్లో గుడ్డుకు బదులుగా రాగి జావ, ఇతర కూరగాయలను వండి వడ్డిస్తున్నారు. కొన్నిపాఠశాలల్లో ఏజెన్సీలు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకుంటూ నష్టపోయినా సరే గుడ్డును అందిస్తున్నాయి. జిల్లాలో అన్నిరకాల పాఠశాలలు 990ఉండగా, 42,350మంది విద్యార్థులు చదువుతున్నారు. 1591వంట ఏజెన్సీలున్నాయి. దీంతో ఆయా పాఠశాలలో గుడ్డు ధరలు పెరగడం వారికి శాపంగా మారింది.

# ఎస్సారెస్పీ భూములకు ఎసరు!

కరీంనగర్, : శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు అనుసంధానంగా నిర్మించిన దిగువ మానేరు జలాశయం (ఎల్ఎండీ)లో 11 గ్రామాలు పూర్తిగా, మరి కొన్ని గ్రామాలు పాక్షికంగా ముంపునకు గురయ్యాయి. అందులో నుస్తులాపూర్ గ్రామం ఒకటి! 1985-86 ప్రాంతంలో ఈ గ్రామ ముంపు బాధితులు పాత నుస్తులాపూర్ ఖాళీ చేసి, ఇదే గ్రామ శివారులో స్థిరపడ్డారు. బ్యాక్ వాటర్‌తో ఇబ్బందులుంటాయనే ఉద్దేశంతో ఈ జలాశయం 920 లెవల్



పరిధి దాటిన ఇండ్లకు కూడా కోర్టు ఆదేశాలతో అప్పుడు నష్ట పరిహారం చెల్లించారు. కానీ, కొన్ని ఇళ్ల స్థలాలను సేకరించ లేదు. ఈ విషయమై అప్పట్లో కోర్టులో దావా వేసినా.. అది ఇప్పటికీ పెండింగ్‌లోనే ఉన్నది. అయితే ముంపు బాధితులు 40 ఏళ్ల కింద వదిలేసిన స్థలాలను తమవిగానే భావిస్తున్నా, పట్టా సర్టిఫికెట్లు, రిజిస్ట్రేషన్లు మాత్రం లేవు. ఎస్సారెస్పీ భూ సేకరణ విభాగం అధికారులు కూడా ఈ స్థలాలను సేకరించకపోవడంతో వాటిని పహాణీల నుంచి తొలగించలేదు. ఇదే అదనుగా కొందరు అక్రమార్కులు ఆ భూములపై కన్నేస్తున్నారు. కొందరు రెవెన్యూ అధికారులను మచ్చిక చేసుకొని, ఈ భూములకు సంబంధించిన పాత పహాణీల్లో ఉన్న పట్టాదారులు లేరంటే వారి వారసులను వెతికి పట్టుకొని నిబంధనలకు విరుద్ధంగా రిజిస్ట్రేషన్లు చేయించుకుంటున్నారు. తర్వాత వ్యవసాయ యోగ్యమైన ఈ భూములను లక్షలాది రూపాయలకు అమ్మేస్తున్నారు.

ఇక్కడ జరిగింది కూడా ఇదే..

తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్‌లో సరిగ్గా ఇదే జరిగింది. ఈ గ్రామానికి చెందిన కొందరు రజకులు 90 ఏళ్ల కింద సర్వే నంబర్ 1111లో ఇండ్లు కట్టుకుని, సుమారు 50 ఏళ్లపాటు నివసించారు. అప్పట్లో వీరు సాదాబైనామా ద్వారా స్థలాలు కొన్నారు. అయితే ఈ భూములు జలాశయం 920 లెవల్‌కు వెలుపల ఉ న్నాయని భావించిన అప్పటి ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించ లేదు. దీంతో బ్యాక్ వాటర్ తమ ఇండ్లలోకి వస్తుందని, క్రిమికీటకాలతో తమకు ప్రాణభయం ఉందని వీరంతా కోర్టును ఆశ్రయించగా, 1994 ప్రాంతంలో అనుకూలంగా తీర్పు వచ్చింది. అప్పుడు ఇండ్లకు మాత్రమే నష్టపరిహారం ఇస్తామని చెప్పిన ప్రభుత్వం, వీరికి ఇంటి నంబర్ల మీద భూ సేకరణ చేసింది. ఒక్క 1111 సర్వే నంబర్‌లోనే 37 నివాస గృహాలకు పరిహారం చెల్లించింది. పరిహారం రావడంతో రజకులు ఈ భూములను వదిలేసి వెళ్లిపోయారు. అయితే 40 ఏళ్ల తర్వాత అంటే ప్రస్తుతం ఆ 2.20 ఎకరాల భూమికి ఇప్పుడు కొత్త పట్టాదారులు పుట్టుకొచ్చారు. రెవెన్యూ అధికారులు వీరికి రిజిస్ట్రేషన్ చేయడం ఆశ్చర్యంగా ఉన్నా.. ఇప్పుడు ఇదే సర్వే నంబర్ 1111/ఏ/1 డివిజన్‌గా విభజించి మరో వ్యక్తికి 60321 ఖాతా నంబర్ ద్వారా రిజిస్ట్రేషన్ చేశారు.

ఫిర్యాదుతో వెలుగులోకి

నుస్తులాపూర్ పరిధిలోని ఈ సర్వే నంబర్‌లోని కొంత భూమిని ప్రస్తుతం కొన్ని రజక కుటుంబాల వారు అనధికారికంగా సాగు చేసుకుంటున్నారు. ఈ భూమికి 90 ఏండ్ల కింద ఉన్న పట్టాదారు వారసులు ఇప్పుడు వేరే వ్యక్తికి కొంత భాగం అక్రమంగా రిజిస్ట్రేషన్ చేశారు. అతను తన భూమి హద్దులు ఖరారు చేయాలని సర్వే విభాగం అధికారులకు అర్జీ పెట్టుకున్నాడు. దీంతో చుట్టు పక్కల భూముల రైతులకు సదరు అధికారులు నోటీసులు జారీ చేయడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. దీంతో అప్రమత్తమైన రజకులు వెంటనే కలెక్టర్ సహా జిల్లా ఉన్నతాధికారులకు, ఆర్డీవో మహేశ్‌కుమార్‌కు నాలుగు రోజుల క్రితం ఫిర్యాదు చేశారు. ఈ భూమి సర్వేను నిలిపి వేసి, విచారణ జరపాలని తిమ్మాపూర్ తహసీల్దార్‌ను ఆర్డీవో ఆదేశించారు. దాంతో సర్వే నిలిపి వేశారు.

ఎన్నో అనుమానాలు

ప్రభుత్వం ముంపు భూములకు నష్టపరిహారం చెల్లించి స్వాధీనం చేసుకున్న తర్వాత సదరు యజమానులకు ఎలాంటి హక్కు ఉండదు. సాగు, రిజిస్ట్రేషన్ చేసే అవకాశముండదు. కానీ, ఇప్పుడు నుస్తులాపూర్ ముంపు భూముల రిజిస్ట్రేషన్ వ్యవహారం అనేక అనుమానాలకు తావిస్తున్నది. 90 ఏండ్ల కింద ఉన్న పట్టాదారుల నుంచి కొందరు రజకులు 50 ఏండ్ల కింద భూములను కొని ఇండ్లు కట్టుకున్నారు. తర్వాత ఎల్ఎండీ ముంపు కారణంగా ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించడంతో ఆ భూములను వదిలేసి వెళ్లిపోయారు. అలాంటి భూములను ఇప్పుడు రిజిస్ట్రేషన్ చేయడం అనేక సందేహాలను తెరపైకి తెస్తున్నది. చేతులు మారిన భూమిని, పైగా ముంపు పరిహారం చెల్లించిన భూమిని ఎలా రిజిస్ట్రేషన్ చేశారనే ప్రశ్న ఉ త్పన్నమవుతున్నది. ఆ భూమిని పాత పట్టాదారులకు విరాసత్ చేశారా..? మరోలా బదిలీ చేశారా..? అన్నది తెలియకుండా ఉ న్నది. ఇలానే అనేక చోట్ల విలువైన ఎస్సారెస్పీ భూములు అన్యాక్రాంతం అవుతున్నా ఇటు రెవెన్యూ అటు ఎస్సారెస్పీ అధికారులు చోద్యం చూస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు పూర్తి స్థాయిలో విచారణ జరిపి చర్యలు తీసుకుంటేనే ఇలాంటి అక్రమాలకు అడ్డుకట్ట పడుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# విద్యార్థుల భద్రతకు భరోసా కల్పించాలి

మెట్‌పల్లి రూరల్, పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో విద్యార్థుల భద్రతకు భరోసా కల్పించాలని మెట్‌పల్లి మండల లీగల్ సెల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్, మెట్‌పల్లి సబ్ కోర్టు సీనియర్ సివిల్ జడ్జి నాగేశ్వరరావు సూచించారు. ఆయన పాఠశాలను పరిశీలించారు. ఐదు నెలల క్రితం ఇద్దరు విద్యార్థుల మృతి, నలుగురు విద్యార్థుల అస్వస్థత, తాజాగా మరో ఇద్దరు విద్యార్థుల అస్వస్థతకు గల కారణాలపై ఆరా తీశారు. విద్యార్థులు నిద్రించిన బెడ్లను పరిశీలించి ఇన్‌చార్జి ప్రిన్సిపాల్, సిబ్బంది నుంచి పలు



వివరాలను సేకరించారు.

కిచెన్ షెడ్‌కు వెళ్లి నిత్యావసర సరుకులు, కూరగాయలు, కోడిగుడ్లను పరిశీలించారు. నాణ్యత లేని సరుకులను తిప్పి పంపుతున్నారా.. లేదా? అని ఆరా తీశారు. అలాగే, గురుకుల ఆవరణను పరిశీలించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ, తమ పరిశీలన నివేదికను జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ, జిల్లా జడ్జితోపాటు రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీకి అందిస్తామని తెలిపారు.

# చెరువు పూడ్చి.. పొలం చేసి!

ఎల్లారెడ్డిపేట,

: మట్టితో ఏకంగా చెరువును పూడ్చేసి పొలం చేసి దర్జాగా కబ్జా చేశారు. చెరువు విస్తీర్ణం తగ్గిపోతుందని ఆందోళన చెందిన ఓ రైతు అధికారులకు ఫిర్యాదు చేయడంతో పొలం అచ్చుకట్టే పనులను ఏఈ నిలిపేశారు. ఈ ఘటన ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లిలో ఆదివారం వెలుగు చూసింది. గ్రామంలోని గాలన్ చెరువు కబ్జాకు గురయ్యే ప్రయత్నం జరుగుతున్నదని, అనుమతి లేకుండా చెరువు కట్టకు బలం చేకూర్చే మర్రి చెట్టును కొందరు నరికి వేశారని, ఇరిగేషన్ అధికారులకు అదే గ్రామానికి చెందిన రైతు గోగూరి శ్రీనివాస్‌రెడ్డి ఫిర్యాదు చేశాడు. అయితే, ఆదివారం అధికారులు సెలవుల్లో ఉంటారని తెలిసి ఇరిగేషన్ అధికారులకు సమాచారం ఇచ్చాడు.

చెరువులో మట్టిపోసి దున్నుతున్న రైతును వివరణ అడిగితే తాను మండలంలోని కాంగ్రెస్ నాయకుడికి, చెప్పి దున్నుతున్నట్లు తెలపడంతో చెరువు కబ్జా చేసే అధికారం అతనికి ఎక్కడిదని గ్రామస్తులు ప్రశ్నించారు. ఇదే విషయాన్ని నీటి పారుదల శాఖ అధికారులకు సమాచారం ఇవ్వగా ఏఈ భాస్కర్‌రెడ్డి అక్కడికి చేరుకుని పరిశీలించారు.

నీళ్లు లేని సమయంలో ఏకపసల్ పంట వేసుకోవచ్చని, కానీ చెరువులో అచ్చుకట్టడం నేరమే అవుతుందని వివరణ ఇచ్చారు. వెంటనే చెరువులో పోసిన అడ్డకట్టను తొలగించాలని రైతుకు సూచించారు. చెరువులో ఎలాంటి పంట వేయకూడదని, వేస్తే చట్టపరమైన చర్యలుంటాయని హెచ్చరించారు. అలాగే, కట్టపై కొందరు నరికివేసిన చెట్ల విషయాన్ని రైతు ఏఈకి తెలుపగా, అది తమ పరిధి కాదని ఏఈ బదులిచ్చారు. చెట్ల రక్షణకు బాధ్యులెవరో చెప్పాలని రైతు గోగూరి శ్రీనివాస్‌రెడ్డి ఏఈని నిలదీశారు.

# చెరువు పూడ్చి.. పొలం చేసి!

ఎల్లారెడ్డిపేట, ఛ మట్టితో ఏకంగా చెరువును పూడ్చేసి పొలం చేసి దర్జాగా కబ్జా చేశారు. చెరువు విస్తీర్ణం తగ్గిపోతుందని ఆందోళన చెందిన ఓ రైతు అధికారులకు ఫిర్యాదు చేయడంతో పొలం అచ్చుకట్టే పనులను ఏఈ నిలిపేశారు. ఈ ఘటన ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లిలో ఆదివారం వెలుగు చూసింది. గ్రామంలోని గాలన్ చెరువు కబ్జాకు గురయ్యే ప్రయత్నం జరుగుతున్నదని, అనుమతి లేకుండా చెరువు కట్టకు బలం చేకూర్చే మర్రి చెట్టును కొందరు నరికి వేశారని, ఇరిగేషన్ అధికారులకు అదే గ్రామానికి చెందిన రైతు గోగూరి శ్రీనివాస్‌రెడ్డి ఫిర్యాదు చేశాడు. అయితే, ఆదివారం అధికారులు సెలవుల్లో ఉంటారని తెలిసి ఇరిగేషన్ అధికారులకు సమాచారం ఇచ్చాడు.

చెరువులో మట్టిపోసి దున్నుతున్న రైతును వివరణ అడిగితే తాను మండలంలోని కాంగ్రెస్ నాయకుడికి, చెప్పి దున్నుతున్నట్లు తెలపడంతో చెరువు కబ్జా చేసే అధికారం అతనికి ఎక్కడిదని



గ్రామస్తులు ప్రశ్నించారు. ఇదే విషయాన్ని నీటి పారుదల శాఖ అధికారులకు సమాచారం ఇవ్వగా ఏఈ భాస్కర్‌రెడ్డి అక్కడికి చేరుకుని పరిశీలించారు.

నీళ్లు లేని సమయంలో ఏకపసల్ పంట వేసుకోవచ్చని, కానీ చెరువులో అచ్చుకట్టడం నేరమే అవుతుందని వివరణ ఇచ్చారు. వెంటనే చెరువులో పోసిన అడ్డకట్టను తొలగించాలని రైతుకు సూచించారు. చెరువులో ఎలాంటి పంట వేయకూడదని, వేస్తే చట్టపరమైన చర్యలుంటాయని హెచ్చరించారు. అలాగే, కట్టపై కొందరు నరికివేసిన చెట్ల విషయాన్ని రైతు ఏఈకి తెలుపగా, అది తమ పరిధి కాదని ఏఈ బదులిచ్చారు. చెట్ల రక్షణకు బాధ్యులెవరో చెప్పాలని రైతు గోగూరి శ్రీనివాస్‌రెడ్డి ఏఈని నిలదీశారు.

# దారిద్ర్యం వీడేనా..?

రుద్రంగి, రుద్రంగిలో అప్రోచ్ రోడ్లు అధ్వానంగా మారాయి. అసంపూర్తి పనులతో ప్రమాదకరంగా మారాయి. రుద్రంగి మండల కేంద్రంలో కొద్దిరోజుల క్రితం ఆర్అండ్‌బీ ప్రధాన రహదారి విస్తరణతో పాటు సైడ్ డ్రైనేజీ పనులు పూర్తయ్యాయి. అయితే గతంలో ఉన్న రోడ్డును కొత్తగా రెండు మీటర్ల ఎత్తున నిర్మించారు. దానికి అనుసంధానంగా ఉన్న దాదాపు 30 అప్రోచ్ రోడ్ల వెంట మట్టి పోసి రివిట్‌మెంట్ నిర్మించకుండా వదిలేయడంతో ప్రమాదకరంగా మారాయి. అయితే ప్రధాన రహదారిని రెండు



మీటర్లు ఎత్తున నిర్మించడంతో కాలనీలన్నీ డౌన్ అయ్యాయి.

బస్టాండ్ ఏరియా, మండల పరిషత్ కార్యాలయం, లక్ష్మీ నరసింహస్వామి ఆలయం ఎదుట దాదాపు 3 మీటర్ల మేర రోడ్డు ఎత్తు పెంచడం ఇబ్బందిగా మారింది. కాలనీల నుంచి ప్రధాన రహదారికి బైక్‌పై వచ్చి, వెళ్లే క్రమంలో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇటీవల పలువురికి గాయాలైన సందర్భాలు ఉన్నాయి. ప్రధాన రోడ్డు పనులు పూర్తయి నెలలు గడుస్తున్నదని, అప్రోచ్ రోడ్ల వెంటనే నిర్మించాలని అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, సీసీ రోడ్లు వేయాలని కోరుతున్నారు.

# రాబోయేది ప్రజా పోరాటాల కాలమే

భువనగిరి గంజ్,

: రాబోయేది ప్రజా పోరాటాల కాలమేనని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ అన్నారు. భువనగిరిలో పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. కార్మికుల కనీస వేతనాలు, విద్య, ఉపాధి, వైద్యం, మహిళా సంరక్షణ, వ్యవసాయ రైతు సమస్యలపై తీర్మానాలు చేశామన్నారు. రామన్నపేట మండలంలో అంబుజా సిమెంట్ పరిశ్రమ ఏర్పాటుతో చుట్టుపక్కల ఉండే అనేక గ్రామాలు, వ్యవసాయం, చేతివృత్తులు, పాడి పరిశ్రమ, ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుందని, మండలం మొత్తం నష్టం వాటిల్లే




ప్రమాదం ఉందన్నారు. బస్వాపూర్ రిజర్వాయర్ పూర్తికోసం ఇంకా ప్రభుత్వం రూ.500 కోట్లు కేటాయించాలని, గౌరెల్లి భూనిర్వాసితుల పోరాటం, రాచకొండ భూములైన సర్వే నెం.273, సర్వేనెం106, సర్వే నెం.96లలో అనేక మంది పేద రైతులు 1000 ఎకరాల్లో వ్యవసాయం చేస్తున్న రైతులందరికీ పట్టా పాస్ పుస్తకాలకోసం పోరాటం చేస్తామని, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పూర్తి చేయాలని, చిన్న నీటి ప్రాజెక్టులైన పిలాయిపల్లి, ధర్మారెడ్డిపల్లి, బునాదిగాని, ఆసిఫనహర్ పూర్తికోసం ప్రజలతో కలిసి పోరాటాలు చేస్తామన్నారు. మూడోసారి జిల్లా సీపీఎం జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా పలువురు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యవర్గ సభ్యులు మాటూరు బాల్‌రాజు, కల్లూరి మల్లేషం, దాసరి పాండు, జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నరసింహ, మాయ కృష్ణ, కోమటిరెడ్డి చంద్రారెడ్డి, గడ్డం వెంకటేష్, నాయకులు వనం రాజు, వల్లందాసు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# అమృత్ 2.0 పథకంతో మున్సిపాలిటీల అభివృద్ధి

మంచిర్యాల కలెక్టరేట్ అమృత్ 2.0 పథకంతో జిల్లాలోని మున్సిపాలిటీలు అభివృద్ధి చెందుతాయని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంచిర్యాల మున్సిపాలిటీ సమగ్ర మాస్టర్ ప్లాన్‌కు చేపట్టిన ఏరియల్ సర్వేను జిల్లా కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో ఆయన ప్రారంభించి మాట్లాడారు. మంచిర్యాల మున్సిపాలిటీ ప్రాంతంలో నివాస, వాణిజ్య, వ్యవసాయ భూముల గుర్తింపు, అభివృద్ధికి డ్రోన్ ద్వారా ఏరియల్ సర్వే చేపట్టినట్లు చెప్పారు. నివేదిక అందిన అనంతరం మాస్టర్ ప్లాన్‌లో మార్పులు చేసి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. మంచిర్యాల మున్సిపాలిటీని కార్పొరేషన్‌గా మార్చేందుకు ప్రతిపాదనలు ఉన్నందున డ్రోన్ ఏరియల్ సర్వే ద్వారా భూముల సమాచారం సేకరిస్తామని చెప్పారు. జడ్పీ సీఈవో గణపతి, జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు పోటు రవీందర్ రెడ్డి, జిల్లా సంక్షేమాధికారి రౌఫ్‌ఖాన్, జిల్లా యువజనులు, క్రీడల అభివృద్ధి అధికారి కీర్తి రాజ్‌వీరు, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి, మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో పాల్గొంటే జీవితంలోనూ రాణిస్తారని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సీఎం కప్-2024 క్రీడల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో చెస్ ఆటను ప్రారంభించి మాట్లాడారు. క్రీడలతో దేహదారుఢ్యం పెంపొందుతుందని, మానసిక ఉల్లాసం కలుగుతుందని, విద్య, ఉపాధి రంగాలలో రాణించేందుకు ఏకాగ్రత ఏర్పడుతుందన్నారు. గెలుపోటములను సమానంగా తీసుకొని క్రీడాస్ఫూర్తితో ముందుకుసాగాలని సూచించారు. జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ చూపిన వారిని ఈ నెల 27వ తేదీ నుంచి వచ్చే నెల 2వ తేదీ వరకు రాష్ట్ర స్థాయిలో జరుగనున్న పోటీలకు ఎంపిక చేస్తామని అన్నారు. జిల్లా యువజన క్రీడల అభివృద్ధి అధికారి కీర్తి రాజ్‌వీరు, జిల్లా షెడ్యూల్డ్ కులాల కార్పొరేషన్ ఈడీ దుర్గా ప్రసాద్, జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన పథకం కార్మికుల ధర్నా

నస్పూర్, సమస్యలు పరిష్కరించాలని మధ్యాహ్న భోజన పథకం కార్మికులు గురువారం కలెక్టరేట్ ఎదుట సీఐటీయు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కార్యాలయ అధికారికి అందజేశారు. యూనియన్ అధ్యక్షురాలు దాసరి రాజేశ్వరి, జిల్లా కార్యదర్శి రఫీయాలు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలన్నారు.

కోడిగుడ్ల బిల్లులు వెంటనే విడుదల చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు పెంచాలన్నారు. ప్రతి స్కూల్‌కు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇవ్వాలన్నారు. కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ప్రమాద బీమాతో పాటు ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలను కల్పించాలన్నారు. వయస్సు పైబడి కార్మికులకు పదవీ విరమణ బెనిఫిట్స్ రూ.3 లక్షలు చెల్లించాలని, భోజన పథకంను ప్రైవేట్ సంస్థలకు ఇవ్వకూడదన్నారు. జిల్లా ఉపాధ్యక్షురాలు కరింబీ, సీఐటీయు నాయకులు రమణ, ప్రకాష్, రంజిత్ కుమార్, జయరావు, లక్ష్మన్, దూలం శ్రీనివాస్, రాజేశం కార్మికులు పాల్గొన్నారు.

# గుట్టలో పనిచేయని ఏటీఎంలు

యాదగిరిగుట్ట రూరల్,

): నిరంతరం భక్తులతో రద్దీగా యాదగిరిగుట్ట పట్టణంలో ఏటీఎం(ఆటోమేటెడ్ టెల్లర్ మెషిన)లు పని చేయడంలేదు. అత్యవసర సమయాల్లో నగదును తీసుకోవడానికి ఏటీఎంలు నిరంతరం మూసి ఉండడంతో భక్తులు, స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. నగదును ఇతరుల ఖాతాలకు జమ చేసేందుకు ఏర్పాటుచేసిన సీడీఎం(క్యాష్ డిపాజిట్ మిషన) మిషన్లను అందుబాటులోకి తేలేదు. ఈ విషయమై ఎవరికి ఫిర్యాదు చేయాలో కూడా తెలియడంలేదని పలువురు స్థానికులు, భక్తులు ఆవేదన వ్యక్తం చే స్తున్నారు. యాదగిరిగుట్ట పట్టణంలో సుమారు 30వేల



మంది జానాబా కలిగి ఉండగా శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని ప్రతినిత్యం సుమారు 35వేల మంది భక్తులు దర్శనం చేసుకొని వెళుతుంటారు. పట్టణంలో ఇప్పటి వరకు 10బ్యాంకులు ఉన్నాయి. ఎస్‌బీఐ, యూనియన్ బ్యాంకు, కరూర్, గాయిత్రి, సెంట్రల్, ఇండియన్, సీడీఎం, కో ఆపరేటివ్, నాగార్జున బ్యాంకులు ఉన్నాయి. వాటి ద్వారా ప్రతీ బ్యాంకు తమ తమ వినియోగదారులు, స్వామి వారిని దర్శించుకునేందుకు విచ్చేసే భక్తులకు కోసం అత్యవసర సమయాల్లో నగదును డ్రా చేయడానికి, ఇతరులకు పంపించడానికి డిజిటల్ ఆన్‌లైన్ ద్వార ఏటీఎం సేవలను అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ మధ్య కాలంలో కొంతమంది అధికారులు నిర్లక్ష్యంతో కేవలం ఒకటిరెండు ఏటీఎం మాత్రమే వినియోగంలో ఉండగా ఏడు ఏటీఎంలు పనిచేయడంలేదు.

సెలవు రోజుల్లో అధిక ఇబ్బందులు

శని, ఆదివారాల్లో, ఇతర సెలవు రోజుల్లో స్వామిని దర్శించుకోవడానికి యాదగిరిగుట్ట క్షేత్రానికి భక్తులు అధిక సంఖ్యలో తరలి వస్తున్నారు. బ్యాంకులు మూసివేయడం, ఏటీఎంలు మూసి ఉంచడం, ఉన్న ఏటీఎంల్లో నగదు లేకపోవడం వంటి పరిస్థితులు భక్తులకు ఎదురవుతున్నాయి. ఈ పరిస్థితితో భక్తులు ఇబ్బందులకు గురవుతున్నారు. వారాంతపు సెలవుల సమయంలో, ఇతర సెలవుల సమయంలో ఏటీఎంల్లో నగదును అధికంగా అందుబాటులో ఉంచాలని భక్తులు, స్థానికులు కోరుతున్నారు.

సీడీఎం సేవలను అందుబాటులోకి తేవాలి

పర్యటక కేంద్రమైన యాదగిరిగుట్ట పట్టనంలో ఇప్పటి వరకు ఏఒక్క బ్యాంకు కూడా సీడీఎం(క్యాష్ డిపాజిట్ మెషిన) సేవలను అందుబాటులోకి తీసుకరాలేదు. దీంతో నగదును కుటుంబ సభ్యులు, వ్యాపారాలు, అత్యవసర వైద్య సేవలకోసం పంపించడానికి స్థానికులు, భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. పట్టణ జనాభాను, భక్తుల తాకిడిని దృష్టిలో పెట్టుకొని వెంటనే సీడీఎం మిషన్లను ఏర్పాటు చేయాలి. పనిచేయని ఏటీఎంలకు మరమ్మతులు చేసి, అందుబాటులోకి తేవాలి.

యాదగిరిగుట్ట పట్టణంలో భక్తుల రద్దీ, స్థానిక ప్రజల అవసరాల నిమిత్తం డిజిటల్, ఆన్‌లైన్ సేవలలో భాగంగా త్వరలో తమ బ్యాంకు ద్వారా సీడీఎం మిషన్ ఏర్పాటు చేస్తాం. మిషన్ ద్వారా డైరెక్టుగా డబ్బులు తీసుకోవడానికి, డిపాజిట్ చేయడానికి అత్యవస సమయాల్లో ఎంతో ఉపయోగంగా ఉంటుంది. ఏటీఎంల సేవలు తమ బ్యాంకులవి అందుబాటులో ఉంటే ఆ బ్యాంకు పర్యమేక్షణ చేయాల్సి ఉంటుంది. లేకుంటే ప్రైవేట్ ఏజెన్సీలకు ఇస్తే వారే పర్యవేక్షణ చేస్తారు. అన్ని సేవలూ ఆర్బీఐ నియమాల ప్రకారంగా నిర్వహించాలి.

# మాత, శిశు మరణాలు లేని జిల్లాగా మార్చాలి

నల్లగొండ రూరల్,

: నల్లగొండను మాత, శిశు మరణాలు లేని జిల్లాగా మార్చాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అదేశించారు. కలెక్టరేట్ లో వైద్య, ఆరోగ్యశాఖ అధికారులతో బుధవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రసవ సమయంలో, ప్రసవం తర్వాత మాతృ మరణా లు, శిశు మరణాలు లేకుండా చూడాలన్నారు. మాతృ, శిశు మరణాలు జరిగితే అందుకు సంబంధిత శాఖల అధికారులే బాధ్యత వాహించాలన్నారు. వైద్య సేవల్లో నిర్లక్ష్యంతో ఏ తల్లీ బాధ పడ కూడదన్నారు. మహిళ గర్భం దాల్చినప్పటి నుంచి ప్రసవమయ్యే వరకు, ప్రసవానంతరం కూడా



పూర్తిగా వైద్య ఆరోగ్యశాఖ, ఐసీడిఎస్ పర్యవేక్షణలో ఉండాలన్నారు. నెల నెలా వైద్య పరీక్షలు, ఇమ్యునైజెషన్, పౌష్ఠికాహారం అందించాలన్నారు. ప్రిస్క్రిప్షన్ లేకుండా కొన్ని మెడికల్ షాపుల్లో మం దులు, ఆస్పత్రుల్లో ఆబార్షన్ కిట్లు విక్రయిస్తున్న తమ దృష్టికి వచ్చిందన్నారు. వైద్యుల అనుమతి లేకుండా అబార్షన్ కిట్లు అమ్మడం, కొనడం చట్ట రీత్యా నేరమని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రాణాలు కాపాడటమే వైద్యులు విధి గా పనిచేయాలని, రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన సమయం ప్రకారం ప్రభుత్వ ఆసుపత్రులలో అందుబాటులో ఉండా లన్నారు. మాతా, శిశు మరణాలు నివారించే విషయంలో ఇకపై ఏరియా ఆసుపత్రుల వారీ గా, డివిజన్ల వారీగా సమీక్ష నిర్వహిస్తామన్నారు. ఫ్యామిలీ ప్లానింగ్, అబార్షన్ వంటి వాటి పట్ల పట్టణ స్థాయి మొదలుకొని గ్రామస్థాయి వరకు అవగాహన కల్పించేందుకు వైద్య, ఆరోగ్య శాఖ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిప్యూటీ డీఎంహెచ్‌వో వేణుగోపాల్‌రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, జిల్లా ప్రధాన ఆస్పత్రి సూపరింటెండెంట్ అరుణకుమారి తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలి

: ఇందిరమ్మ ఇళ్ల కో సం వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలిచాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. మండలంలోని గుర్రపుతండా పరిధిలోని దర్గాతండాలో ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తులు పరిశీలించారు. ఇల్లు మొత్తం వచ్చేలా ఫొటో లో తీయాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకొని వలస వెళ్లిన వారికి ఫోన్ లేదా ఇతరత్ర మార్గాల ద్వారా సమాచారం ఇవ్వాలన్నారు. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకోని వారు ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ఆమె వెంట ఆర్డీవో రమణారెడ్డి, గృహ నిర్మాణ శాఖ పీడీ రాజ్‌కుమార్, ఎంపీడీవో బాలరాజురెడ్డి ఉన్నారు.

: ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల పరిశీలనలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన చింతపల్లి ఎంపీడీవో సుజాతకు కలెక్టర్ ఇలా త్రిపాఠి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. మండలంలోని గాసీరాంతండా, నసర్లపల్లి గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుదారుల వివరాలు బుధవారం క్షేత్రస్థాయిలో అడిగి తెలుసుకున్నారు. గ్రామానికి చెందిన రమావత్ శంకర్, కొర్ర సరిత తదితర దరఖాస్తులను కలెక్టర్ పరిశీలించారు. ఫీల్డ్ అసిస్టెంట్ దరఖాస్తుల్లో ఫొటోలతో వివరాలు పొందుపరచలేదు. ఆన్‌లైన్ యాప్‌పై సిబ్బందికి అవగాహన కల్పించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఎంపీడీ వోపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆమెకు షోకాజ్ నోటీస్ జారీ చేశారు. వీధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కలెక్టర్ వెంట దేవరకొండ ఆర్డీవో రమాణారెడ్డి, గృహ నిర్మాణ శాఖ పీడీ రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

: ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ ఇలా త్రిపాటి ఆదేశించారు. మండలంలోని జిన్నాయిచింత గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వేను బుధవారం పరిశీలించారు. సర్వే వివరాలు పంచాయతీ కార్యదర్శి స్వీటీ, ఎంపీజీవో మంజూలను అడిగి తెలుసుకున్నారు. జిన్నాయిచింత గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం 177 మంది దరఖాస్తులు చేసుకోగా ఇప్పటి వరకు 77 దరఖాస్తుల వివరాలను తనిఖీ చేసి అప్‌లోడ్ చేసినట్లు పంచాయతీ కార్యదర్శి కలెక్టర్‌కు వివరించారు. కలెక్టర్ వెంట ఆర్డీవో రమణారెడ్డి, హౌసింగ్ పీడీ రాజ్‌కుమార్, ఎంపీవో పద్మ ఉన్నారు.

# చురుకుగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే

జగిత్యాల

రాష్ట్రంలో ఇళ్లు లేని పేదలకు ఇందిరమ్మ పథకం ద్వారా ఇళ్లు అం దించాలన్న సంకల్పంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసు కుని చేపట్టిన సర్వే జిల్లాలో జోరుగా సాగుతోంది. రాష్ట్రం లోనే ఇందిరమ్మ ఇంటి సర్వేలో జగిత్యాల జిల్లా ముందు వరసలో ఉంటోంది. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇంటి సర్వేలో జగిత్యాల జిల్లా ప్రథమ, ద్వితీయ స్థానాల్లో ఉంటుందని గృహ నిర్మాణ శాఖ వర్గాలు అంటున్నాయి. జిల్లా వ్యా ప్తంగా అందిన దరఖాస్తులను పరిశీలించి యాప్‌లో అప్ లోడ్ చేస్తున్నారు. గ్రామ పంచాయతీల్లో 380 మంది పం చాయతీ సెక్రటరీలు, మున్సిపాలిటీల్లో సుమారు 110 మంది వార్డు ఆఫీసర్లు సర్వే నిర్వహిస్తున్నారు. ప్రతీ 500 దరఖాస్తులకు ఒక సర్వే అధికారి నియమించారు. జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్, గృహ నిర్మాణ శాఖ జిల్లా అధికారి రాజేశ్వర్ ఎప్పటికప్పుడు పలు ప్రాంతాల్లో పర్యవేక్షణ జరి పి ఎదురవుతున్న సమస్యలను పరిష్కరిస్తుండడంతో సర్వే వేగవంతంగా జరుగుతున్నట్లు సంబంధిత వర్గాలు అంటున్నాయి. ఈనెల 9వ తేదీన ప్రారంభించిన సర్వే ఇ ప్పటివరకు 25.3 శాతం పూర్తయింది. ఈనెల 31 వరకు పూర్తి చేయాలన్న లక్ష్యంతో అధికారులు పనిచేస్తున్నారు. తొలి విడతలో సొంత స్థలం ఉన్న వారికి ప్రభుత్వం రూ. 5 లక్షల ఆర్థిక సాయం అందించనుంది. నియోజకవర్గా నికి 3,500 చొప్పున జిల్లా వ్యాప్తంగా జగిత్యాల, కోరుట్ల, ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్‌లతో పాటు చొప్పదండి సెగ్మెంట్‌లోని కొడిమ్యాల, మల్యాల మండలాలు, వేము లవాడ సెగ్మెంట్ పరిధిలోని కథలాపూర్, మేడిపల్లి, బీమా రం మండలాల్లో సుమారు 14 వేల ఇళ్ల నిర్మాణానికి ఆ ర్థిక సాయం అందించాలన్న లక్ష్యంతో అధికారులు ముందుకు వెళ్తున్నారు.

# అమృత్ 2.0 పథకంతో మున్సిపాలిటీల అభివృద్ధి

మంచిర్యాల కలెక్టరేట్, ౘ

అమృత్ 2.0 పథకంతో జిల్లాలోని మున్సిపాలిటీలు అభివృద్ధి చెందుతాయని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంచిర్యాల మున్సిపాలిటీ సమగ్ర మాస్టర్ ప్లాన్‌కు చేపట్టిన ఏరియల్ సర్వేను జిల్లా కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో ఆయన ప్రారంభించి మాట్లాడారు. మంచిర్యాల మున్సిపాలిటీ ప్రాంతంలో నివాస, వాణిజ్య, వ్యవసాయ భూముల గుర్తింపు, అభివృద్ధికి డ్రోన్ ద్వారా ఏరియల్ సర్వే చేపట్టినట్లు చెప్పారు. నివేదిక అందిన అనంతరం మాస్టర్ ప్లాన్‌లో మార్పులు చేసి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. మంచిర్యాల మున్సిపాలిటీని కార్పొరేషన్‌గా మార్చేందుకు ప్రతిపాదనలు ఉన్నందున డ్రోన్ ఏరియల్ సర్వే ద్వారా భూముల సమాచారం సేకరిస్తామని చెప్పారు. జడ్పీ సీఈవో గణపతి, జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు పోటు రవీందర్ రెడ్డి, జిల్లా సంక్షేమాధికారి రౌఫ్‌ఖాన్, జిల్లా యువజనులు, క్రీడల అభివృద్ధి అధికారి కీర్తి రాజ్‌వీరు, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి, మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో జీవితంలోనూ రాణింపు : కలెక్టర్

మంచిర్యాల కలెక్టరేట్

విద్యార్థులు క్రీడల్లో పాల్గొంటే జీవితంలోనూ రాణిస్తారని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సీఎం కప్-2024 క్రీడల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో చెస్ ఆటను ప్రారంభించి మాట్లాడారు. క్రీడలతో దేహదారుఢ్యం



పెంపొందుతుందని, మానసిక ఉల్లాసం కలుగుతుందని, విద్య, ఉపాధి రంగాలలో రాణించేందుకు ఏకాగ్రత ఏర్పడుతుందన్నారు. గెలుపోటములను సమానంగా తీసుకొని క్రీడాస్ఫూర్తితో ముందుకుసాగాలని సూచించారు. జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ చూపిన వారిని ఈ నెల 27వ తేదీ నుంచి వచ్చే నెల 2వ తేదీ వరకు రాష్ట్ర స్థాయిలో జరుగనున్న పోటీలకు ఎంపిక చేస్తామని అన్నారు. జిల్లా యువజన క్రీడల అభివృద్ధి అధికారి కీర్తి రాజ్‌వీరు, జిల్లా షెడ్యూల్డ్ కులాల కార్పొరేషన్ ఈడీ దుర్గా ప్రసాద్, జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# కరకట్టల నిర్మాణానికి సర్వే

మంచిర్యాల,

: మంచి ర్యాల పట్టణానికి ఇకమీదట వరద ముప్పు తప్పనుంది. యేటా వర్షాకాలంలో పట్టణాన్ని ముంచెత్తుతున్న రాళ్ల వాగు వరదలను నివారించేందుకు కరకట్టలు నిర్మించా లని నిర్ణయించిన విషయం తెలిసిందే. వాగుకు ఇరు వైపులా రిటైనింగ్ వాల్ (అడ్డుగోడ) నిర్మాణానికి అడుగు ముందుకు పడింది. ఇందులో భాగంగా బుధవారం అధికారులు రాళ్లవాగులో సర్వే జరిపారు. సంబంధిత నివేదిక ప్రభుత్వానికి అందజేసిన వెంటనే పనులు ప్రారంభమయ్యే అవకాశాలు ఉన్నాయి.

రాళ్లవాగుకు ఇరువైపులా కరకట్టలు నిర్మించేందుకు అవసరమైన నిధులు రూ.260 కోట్లను ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. గోదావరిపై నిర్మించిన కాళే శ్వరం ప్రాజెక్టుల సముదాయంలోని ఎల్లంపల్లి, సుందిళ్ల, అన్నారం, కాళేశ్వరం వరకు ప్రాజెక్టుల్లో నీటి నిల్వ ప్రభా వంతో వర్షాకాలంలో గోదావరి ఉప్పొంగినప్పుడల్లా జిల్లా కేంద్రం వరద ముంపునకు గురవుతోంది. పట్టణం గుండా ప్రవహిస్తున్న రాళ్ల వాగులోకి గోదావరి బ్యాక్ వాటర్ రావడంతో కాలనీల్లోకి వరదలు వస్తున్నాయి. రెండేళ్ల క్రితం జిల్లా కేంద్రంలోని అనేక మంది ఇళ్లు నీట మునిగి ఆస్తి నష్టం వాటిల్లింది. ఎల్లంపల్లి డ్యాం గేట్లు ఎత్తిన ప్రతీసారి అప్రమత్తంగా ఉండాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ప్రాజెక్టు నుంచి లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేసే క్రమంలో బ్యాక్ వాటర్ సమస్య తలెత్తు తోంది. ఈ క్రమంలో శాశ్వత పరిష్కారం కోసం రిటైనింగ్ వాల్ నిర్మించాలనే నిర్ణయానికి రాగా అధికారుల సర్వేతో కార్యరూపం దాల్చుతోంది. ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు ప్రత్యేక చొరవతో కరకట్టల నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నారు.

రాళ్లవాగుకు ఇరువైపుల 7.3 కిలోమీటర్ల మేర కరకట్టల నిర్మాణం చేపట్టనున్నారు. వానాకాలంలో రాళ్లవాగు నుంచి సుమారు 60వేల క్యూసెక్కుల వరద గోదావరిలో కలుస్తున్నట్లు అంచనా. ఈ వరదకు తోడు గోదావరి బ్యాక్ వాటర్ కలిసి పట్టణంలో లోతట్టు ప్రాం తాలు ముంపునకు గురవుతున్నాయి. దీన్ని నివారించేందుకు రాళ్లవాగు వరద గోదావరిలో కలిసే చోటు నుంచి ర్యాలీగడ్‌పూర్ వెళ్లే బ్రిడ్జి వరకు గోడల నిర్మాణం చేపట్టనున్నారు. వాగు గోడ ఎత్తు, స్థానికంగా వాగు లోతును బట్టి నిర్మించనున్నారు. ఎత్తుగా ఉన్న చోట కనీసం 5 మీటర్లు, గోదావరిలో కలిసే చోట 14 మీటర్ల ఎత్తు వరకు ఉండనుంది. గోదావరి నుంచి పాత మంచిర్యాల బ్రిడ్జి, అమరవీరుల స్తూపం, కార్మెల్ స్కూల్ ఆపైన ర్యాలీ వెళ్లే వంతెనకు సమీపం వరకు వాగుకు ఇరువైపుల రక్షణ గోడ నిర్మించనున్నారు. అలాగే బైపాస్ సమీపంలోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద హై లెవల్ వంతెన కూడా రూ.3 కోట్లతో నిర్మించనున్నారు. మరోవైపు వాగులోకి వర్షపు నీరు ప్రవహించేలా మూడు చోట్ల ఖాళీగా వదిలేసి, వరద వాగులోకి వచ్చేలా కరకట్టల నిర్మాణం సాగనుంది. అవసరమైన చోట గోడకు నిచ్చెనలు ఉంటాయి. వాగుకు సమీపంలో ఉన్న ఇళ్లకు ఇబ్బంది లేకుండానే గోడ నిర్మించేలా ప్రణాళిక సిద్ధం చేశారు.

# రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి కోమటిరెడ్డి

నిజామాబాద్ :నిజామాబాదు జిల్లా ఇందల్వాయి మండలం నల్లవెల్లి లో 22 కోట్ల రూపాయలు నిధులతో నిర్మిస్తున్న రోడ్డు పనులకి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శంకుస్థాపన చేసారు.

నాలుగు కోట్లతో నల్లవెల్లి టూ మంగ్యానాయక్ తండా రోడ్, 18 కోట్లతో నల్లవెల్లి టూ గౌరారం రోడ్డు లకు స్థానిక ఎమ్మెల్యే భూపతిరెడ్డి తో కలిసి రోడ్డు పనులకి మంత్రి శంకుస్థాపన చేసారు.

# కుత్బుల్లాపూర్ లో బీఆర్ఎస్ దీక్షా దివాస్

కుత్బుల్లాపూర్ కుత్బుల్లాపూర్ లోని గండిమైసమ్మ సర్కిల్ లో గల మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో దీక్షా–దీవాస్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఎంఎల్ఏ లు వివేకానంద, మాధవరం కృష్ణారావు, మల్లారెడ్డి, బండారు లక్ష్మారెడ్డి, రాజశేఖర్ రెడ్డి ,ఎంఎల్సి శంభీపూర్ రాజు తదితరులు హాజరయ్యారు. దీక్షా దివాస్ లో భాగంగా పార్టీ అధినేత కేసిఆర్ చిత్రపటానికి ఇంచార్జ్ స్వామిగౌడ్ పాలాభిషేకం చేసి,బిఆర్ఎస్ జెండాను ఎగురవేసారు. బిఆర్ఎస్ పార్టీ తో కేసిఆర్ సాధించిన తెలంగాణ ఏవిని ప్రదర్శించారు. జిల్లా నాయకులు,మండల పార్టీ అధ్యక్షులు, కార్పోరేటర్లు, కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్ లు పాల్గోన్నారు..

# పాల్మాకుల్ కేజీబీవీ పాఠశాలలో సోను సూద్ సందడి

రంగారెడ్డి ప్రముఖ బాలీవుడ్ నటుడు సోను సూద్ హైదరాబాద్ శివారులోని శంషాబాద్ లో సందడి చేశారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ పరిధిలోని పాల్మాకుల్ వద్ద ప్రముఖ సామాజికవేత్త కందకట్ల సిద్దు రెడ్డి సొంత ఖర్చులతో కేజీబీవీ పాఠశాలను కార్పొరేట్ స్థాయి హంగులతో అభివృద్ధి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సిద్దు రెడ్డి సేవలకు ముగ్ధుడైన సోను సూద్.... కేజీబీవీ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మమేకమయ్యారు. తెరపై కనిపించే హీరోల కన్నా సిద్దు రెడ్డి రియల్ హీరో అని ఈ సందర్భంగా సోను సూద్ ప్రశంసలతో ముంచెత్తారు. డబ్బులు అందరూ సంపాదిస్తారు కానీ సంపాదించిన డబ్బులను సమాజ శ్రేయస్సు కోసం ఉపయోగించే సిద్దు రెడ్డిని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. పాల్మాకుల్ కేజీబీవీ పాఠశాలను కార్పొరేట్ స్థాయి హంగులతో గుడి లా తీర్చిదిద్దుతున్న సిద్దు రెడ్డిని ఆయన ప్రశంసలతో ముంచెత్తారు.మరోవైపు కేజీబీవీ పాఠశాలలో చదువుతున్న నిరుపేద విద్యార్థులకు తాను ల్యాప్టాప్ లు అందజేస్తానని సోను సూద్ ప్రకటించారు.

# వైన్ షాపు లో దొంగలు పడ్డారు

రంగారెడ్డి శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పాలమాకుల గ్రామం వద్దగల ఎస్వీపి లక్ష్మీ నరసింహ వైన్స్ లో అర్ధరాత్రి దోపిడి దొంగలు బీభత్సం సృష్టించారు. వైన్స్ వెనక గోడకు రంధ్రం వేసి వైన్ లోకి చొరబడి మద్యం బాటిళ్లు ఎత్తుకెళ్లారు. స్థానికుల సమాచారం మేరకు సంఘటన స్థలానికి చేరుకున్న క్లూస్ టీం ఆధారాలు సేకరించింది.

# జయనగర్ లో భారీ చోరీ

రంగారెడ్డి కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని జయ నగర్ కాలనీలో భారీ చోరీ జరిగింది. గురువారం రాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంటి తాళాలు పగలగొట్టి దొంగతనానికి పాల్పడ్డారు గుర్తు తెలియని వ్యక్తులు. ఉదయం వచ్చి చూసేసరికి డోర్ ఓపెన్ చేసి ఉండడంతో గమనించి పోలీసులకు సమాచారం అందించారు విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. ఇంట్లో ఉన్న బీరువాలో 80 తులాల బంగారం రెండు లక్షల నగదును చోరీకి గురైనట్లు బాధితులు వెల్లడించారు

# గంజాయి స్వాధీనం? మహిళ అరెస్టు

విశాఖపట్నంగంజాయి అక్రమ రవా ణాపై విశాఖ జిల్లా పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. పాడే రు నుంచి తమిళనాడు తరలిస్తున్న 135 కిలోల గంజాయిని దువ్వాడ పోలీ సులు పట్టుకున్నట్లు విశాఖ జోన్–2 ఆఅఖ మేరీ ప్రశాంతి చెప్పా రు. వాహనాలు తనికీ చేస్తున్నా సమ యంలో తమిళనాడుకు చెందిన సెల్వి మహిళ వద్ద గంజా యిని పోలీసులు స్వాధీనం చేసు కున్నా మని చెప్పారు.

# షాద్ నగర్ ఎమ్మెల్యే శంకరయ్యకు హృదయపూర్వక అభినందనలు

## సంచార జాతుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పెంద్ర వీరన్న

హైదరాబాద్ ఇటీవల తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే కె.శంకరయ్య శాసనసభ సమావేశాల్లో సంచార జాతులకు సంబంధించిన అంశాలపై మాట్లాడటం జరిగింది ఆ సందర్భంగా ది 29-11-2024 తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లా సంచార జాతుల సంఘం అధ్యక్షులు ఓరుగంటి రమేష్ ఆధ్వర్యంలో, ఏపీ ఎంబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, సంచార జాతుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పెంద్ర వీరన్న, షాద్ నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే కె.శంకరయ్య గారిని, వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేస్తూ, 1956 సంవత్సరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఆదిమతెగలను, సంచార జాతులను షెడ్యూల్ తెగల జాబితాలో చేర్చాలని, కేంద్ర ప్రభుత్వానికి, ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వ ఇచ్చిన సిఫారసులను పున పరిశీలించి, మా ఆదిమ తెగలు, సంచార జాతులను ఎస్టీ జాబితాలో చేర్చే విధంగా కృషి చేయాలని ఎమ్మెల్యే కె.శంకరయ్య ని కోరడం జరిగింది, ఆయన సానుకూలంగా స్పందిస్తూ త్వరలో తప్పనిసరి ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి



తీసుకెళ్లి అసెంబ్లీలో బలంగా మాట్లాడతానని ఆయన హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఒంటెద్దు రాంబాబు, పిట్టల దస్తగిరి, తదితరులు పాల్గొన్నారు

# భూంపల్లి, పోలీస్ స్టేషన్ సందర్శించిన పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ,

భూంపల్లి, వార్షిక తనిఖీల్లో భాగంగా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, శుక్రవారం భూంపల్లి పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలను, మరియు సీజ్ చేసిన వాహనాలను, రిసెప్షన్ ఏరియాను, పోలీస్ స్టేషన్ పరిధిలోని పార్ట్ 2 మ్యాప్ ను పోలీస్ స్టేషన్లో ఉండే మాల్ రూమును పరిశీలించారు. పోలీస్ సిబ్బంది కిట్ ఆర్టికల్ ను పరిశీలించి బాగుందని సిబ్బందిని అభినందించారు. మరియు రెస్ట్ రూమ్లను రికార్డ్ రూమ్ను పరిశీలించారు. మరియు పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు.

పోలీస్ స్టేషన్లో వివిధ కేసులలో ఉన్న వాహనాల యొక్క అడ్రస్ తెలుసుకుని సంబంధిత యజమానులకు అప్పగించినందుకు ఎస్ఐని మరియు సిబ్బందిని అభినందించారుఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి సాధ్యమైనంత త్వరగా వారి సమస్యలు




పరిష్కరించాలిడయల్ 100 కాల్ కు వెంటనే రెస్పాండ్ కావాలివిజబుల్ పోలీసింగ్ పై దృష్టి సారించాలి విపిఓ వ్యవస్థను మరింత బలపరచాలి ప్రతిరోజు ఉదయం సాయంత్రం విజబుల్ పోలీసింగ్ విధులు నిర్వహించాలని సూచించారురోడ్డు ప్రమాదాల నివారణ గురించి రోడ్ సేఫ్టీ కమిటీ మెంబర్లతో తరచూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారుగంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై నిఘా పటిష్టం చేసి సమూలంగా నిర్మూలించాలి సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలిఅధికారులు సిబ్బంది నిజాయితీగా విధులు నిర్వహించాలి విధి నిర్వహణలో ఎలాంటి అలసత్వం వహించరాదుపోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తించాలిఇసుక,జూదం, పిడిఎస్ రైస్, అక్రమ రవాణా జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు కేసులు నమోదు చేయాలని సూచించారుఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలు మరియు పోలీస్ స్టేషన్ రికార్డ్స్ సిడి ఫైల్స్ తనిఖీ చేశారు ప్రతి రికార్డ్ అప్డేట్ ఉండాలని ఎస్ఐకి సూచించారు.ఈ సందర్భంగా సిబ్బందితో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సిబ్బంది యొక్క సమస్యలు అడిగి తెలుసుకుని, వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారుప్రతి కేసులో పారదర్శకంగా ఇన్వెస్టిగేషన్ చేయాలని సూచించారు. ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని తెలిపారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి దరఖాస్తుకు రిసిప్ట్ ఇవ్వాలని రిసెప్షన్ సూచించారు.అంకితభావంతో విధులు నిర్వహించాలని,అదే సమయంలో ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలని సూచించారు. గంజాయి ఇతర మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరూ కంకణ బద్ధులై విధులు నిర్వహించాలని సూచించారు. సైబర్ నేరాల గురించి మరియు ప్రజలు ఎవ్వరూ సైబర్ నేరాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ప్రతి రోజు ఉదయం సాయంత్రం విజబుల్ పోలీసింగ్ విధులు నిర్వహించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి ప్రజలకు అవగాహన కల్పించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. విపిఓ విలేజ్ పోలీస్ ఆఫీసర్ బుక్స్ తనిఖీ చేశారు, గంజాయి, డ్రగ్స్ మరియు ఇతర మత్తుపదార్థాల వల్ల కలిగే పర్యవసానాల గురించి గురించి స్కూల్ లలో కాలేజీలలో గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాలు అమ్మే వారిపై సేవించే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి చట్ట ప్రకారం కేసులు నమోదు చేయాలని సూచించారు. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలను ఉక్కు పాదంతో అణిచివేయాలని తెలిపారు. గ్రామాలలో మండల కేంద్రంలో అక్రమంగా బెల్టు షాపులు నిర్వహించే వారిపై నిఘా పెంచాలని తెలిపారు ఇసుక అక్రమ రవాణా జరగకుండా చూడాలని సూచించారు.

పోలీస్ అధికారులు సిబ్బంది తరచుగా గ్రామాలను సందర్శించి ప్రజల యొక్క సాధక బాధకాలు తెలుసుకోవాలని సూచించారు. ఇన్ఫర్మేషన్ వ్యవస్థను పటిష్టం చేసుకోవాలి. ప్రజల రక్షణకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలని సూచించారు. నూతన చట్టాల గురించి గ్రామాలలో మండల కేంద్రంలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. మహిళల రక్షణకు పెద్దపీట వేయాలని సూచించారు. సిబ్బంది యొక్క సాధక బాధలు అడిగి తెలుసుకుని వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. సిబ్బంది విధి నిర్వహణతో పాటు ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలని సూచించారు. సమయం దొరికినప్పుడల్లా వాకింగ్ రన్నింగ్ యోగా చేస్తూ ఉండాలని తెలిపారు. ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు అని తెలిపారు. ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ విధులు నిర్వహించాలని సూచించారు.

స్కూళ్లు కాలేజీలు బస్టాండ్లు తదితర ప్రాంతాల్లో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. గ్రామాలలో పట్టణాలలో పనిచేయని సీసీ కెమెరాలు గురించి సంబంధిత వ్యాపారులు ప్రజాప్రతినిధులతో కలసి నేను సైతం ద్వారా రిపేర్ చేయించాలి, మరియు కొత్త సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. సీసీ కెమెరాల వల్ల కలిగే ఉపయోగాలు గురించి వ్యాపారస్తులకు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. వర్టికల్ వారిగా విధులు నిర్వహించే సిబ్బంది గురించి అడిగి తెలుసుకుని తగు సూచనలు సలహాలు చేశారు ప్రతి సమాచారాన్ని ఆన్లైన్ చేయాలని సూచించారు. సీసీటీఎన్ఎస్ లో డాటా ను ఏ రోజు కా రోజు అప్డేట్ చేయాలని సూచించారు. మీసేవ ద్వారా వచ్చిన దరఖాస్తులను త్వరగా డిస్పోజల్ చేయాలని తెలిపారు. విధినిర్వహణలో పోటీపడి విధులు నిర్వహించే వారికి ప్రతి నెల రివార్డులు అవార్డులు అందజేయడం జరుగుతుందన్నారు. చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి సమూలంగా నిర్మూలించాలని తెలిపారు. పాత నేరస్తులైన కేడీలు డీసీలు సస్పెక్ట్ లను తరచుగా తనిఖీలు చేయాలని సూచించారు. పాత నేరస్తులపై నిఘా ఉంచాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలను మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉండేటట్లు చూసుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఏసీపీ మధు, దుబ్బాక సీఐ శ్రీనివాస్, ఎస్బి ఇన్స్పెక్టర్లు శ్రీధర్ గౌడ్, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ రామకృష్ణ, కోర్టు లైజనింగ్ ఇన్స్పెక్టర్ కమలాకర, భూంపల్లి ఎస్ఐ హరీష్ గౌడ్, సీసీ నితిన్ రెడ్డి,భూంపల్లి హెడ్ కానిస్టేబుళ్లు నాగేశ్వరరావు, బాబు, రవీందర్, వెంకటేశ్వర్లు,మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హ్యాండ్బాల్ పోటీలకు ఎంపికైన వివేకానంద పాఠశాల విద్యార్థిని ఉపాధ్యాయ బృందం

చొప్పదండి ఉమ్మడి కరీంనగర్ జిల్లా హ్యాండ్బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా లోని రైసింగ్ ఫిట్నెస్ అండ్ స్పోర్ట్స్ అకాడమీ ఈ నెల 24 న ఉమ్మడి జిల్లా స్థాయి జూనియర్ బాలుర మరియు బాలికల సెలెక్షన్స్ ట్రైల్స్ నిర్వహించారు.జిల్లా స్థాయి హ్యాండ్ బాల్ ఎంపిక పోటీలలో కరీంనగర్ జిల్లా గంగాధర మండల కేంద్రంలోని వివేకానంద పాఠశాల విద్యార్థిని జె. సాత్విక ప్రతిభ కనబరిచగా నిజామాబాదు జిల్లా ఆర్మూర్ లో జరిగే జూనియర్ రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైంది.నవంబర్ 29,30,1 డిసెంబరు తేదీల్లో నిజామాబాదు జిల్లా ఆర్మూర్ లో జరిగే జూనియర్ రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు వెళుతున్న వివేకానంద పాఠశాల విద్యార్థి సాత్విక ను పాఠశాల చైర్మన్ లక్ష్మారెడ్డి శుక్రవారం అభినందించి ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉషారాణి, నర్సింగరావు,డైరెక్టర్ అనంతరెడ్డి, పలువురు ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థిని తోటి విద్యార్థులు పాల్గొన్నారు.

# 2లక్షల 50వేల ఎల్వోసి మంజూరు చేయించిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

మంథని మంథని నియోజకవర్గం రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామానికి చెందిన రొడ్డ శంకర్ ఊపిరితిత్తుల వైద్య చికిత్సకు సంబంధించిన నిమ్స్ ఆసుపత్రి లో అనారోగ్యంతో చికిత్స పొందుతు సహాయం కొరకు తెలంగాణ రాష్ట్ర ఐటి,పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కు తెలుపగా వెంటనే స్పందించిన మంత్రి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తనీ వీరికి 2 లక్షల 50 వేల ఎల్వోసి మంజూరు చేయించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు శుక్రవారం వారికి హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎల్వోసి పత్రాలను అందజేశారు. రెండు లక్షల 50 వేల రూపాయలు మంజూరు చేపించి అండగా నిలిచినా మంత్రి శ్రీధర్ బాబు కు శంకర్ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# విద్యార్థులకు మహిళల భద్రతపై, ఆన్లైన్ మోసాలపై అవగాహన కల్పించిన షి టీం

మంథని, మంథని మండలం ఆరెంద గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు షీ టీం ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. రామగుండం సిపి ఆదేశాల మేరకు షి టీం ఇంచార్జ్ మల్లన్న ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో మహిళల భద్రత, ఆన్లైన్ మోసాలపై, ఆంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షీ టీం మెంబర్ స్నేహలత మాట్లాడుతూ మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ తోపాటు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని అన్నారు. ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు. ఆకతాయిల నుండి ఎలా రక్షణగా ఉండాలో తెలిపారు. ఈ కార్యక్రమంలో షి టీం సభ్యుడు సురేష్, హెడ్ మాస్టర్ శ్రీలత ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణతో పోలీసులు బాధ్యతలు నిర్వహించాలి ఐ టి మంత్రి డి.శ్రీధర్ బాబు

హైదరాబాద్, నూతనంగా ఎంపికయిన తెలంగాణా స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ సిబ్బందికి శుభాకాంక్షలు. ఉన్నత నైపుణ్యం కలిగిన మీకు భద్రత రంగాల్లో పెట్టడం జరుగుతుంది. క్రమశిక్షణ తో మీ బాధ్యతలు నిర్వర్తించాలని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. మీరు వేసుకున్న యూనిఫామ్ మీ అధికారినికే కాదు మీ బాధ్యతకు చిహ్నం. ప్రభుత్వం మీకు ఎల్లవేళలా అండగా ఉంటుంది మీ సంక్షేమం మా బాధ్యత. తెలంగాణ ఆస్తులను కాపాడడమే కాకుండా ప్రజలకు భరోసా ఇచ్చే విధంగా ఉండాలి.

# తేమ శాతం రాగానే ధాన్యం కొనుగోలు చేయాలి.....అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి

ఖమ్మం : ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం తేమ శాతం రాగానే కొనుగోలు చేసి తరలించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు.అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మధిర ప్రాంత పరిధిలో విస్తృతంగా పర్యటించారు.మధిరలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం, సీసీఐ ద్వారా దెందుకూరు లో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రం, మధిర మండలం సరిహద్దులో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ , ఎర్రుపాలెం తహసిల్దార్ కార్యాలయాన్ని అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం నాణ్యత ప్రమాణాలను పరిశీలించి, తేమ శాతం రాగానే



కాంటా వేసి కొనుగోలు చేయాలని అన్నారు. నాణ్యమైన ధాన్యం కొనుగోలు వేగవంతంగా జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు.రానున్న మూడు వారాలలో ధాన్యం ఎక్కువ పరిమాణంలో రానున్నట్లు వ్యవసాయ శాఖ నుంచి సమాచారం అందుతుందని, కొనుగోలు కేంద్రాల వద్ద అధికారులు అప్రమత్తంగా ఉంటూ ధాన్యం కొనుగోలు సకాలంలో పూర్తి అయ్యే విధంగా చూడాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.రైతులు జిన్నింగ్ మిల్ వద్ద ఎదురుచూసే అవకాశం రానివ్వకుండా సాయంత్రం 6 గంటల లోపు వచ్చిన నాణ్యమైన పత్తిని ఆ రోజే కొనుగోలు చేయాలని పత్తి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని, రైతులందరూ పత్తి తేమ శాతం 8 నుంచి 12 లోపు ఉండే విధంగా చూసుకుని కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలని అదనపు కలెక్టర్ కోరారు.మన పొరుగు రాష్ట్రాలలో సన్న రకం ధాన్యానికి బోనస్ లేనందున మన రాష్ట్రంలో వచ్చి అమ్మే ప్రయత్నం చేస్తారని, రాష్ట్రంలోకి ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యం రాకుండా చెక్ పోస్ట్ వద్ద అప్రమత్తంగా ఉండాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంట మధిర మండల తహసీల్దార్ ఆర్. రాంబాబు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గమ్మను దర్శించుకున్న మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్

విజయవాడ న భారత మాజీ రాష్ట్రపతి రామ్నాథ్ కోవింద్ కుటుంబ సభ్యులు నాడు ఇంద్రకీలాద్రిలో అమ్మవారిని దర్శించుకున్నారు.

అమ్మవారి ఆలయంలో ద పండితులు మాజీ రాష్ట్రపతి కుటుంబ సభ్యులకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం రామనాధ్ కుటుంబ సభ్యులకు వేద ఆశీస్సులు అందజేసారు. అమ్మవారి చిత్రపటాన్ని ప్రసాదాన్ని శేష వస్త్రాలను అందజేసారు.

# ఎపి ఛాంబర్స్ ఆధ్వర్యంలో మెగా బిజినెస్ ఎక్స్ పో

విజయవాడ యస్.యస్. కన్వెన్షన్ లో ఎపి ఛాంబర్స్ ఆధ్వర్యంలో మెగా బిజినెస్ ఎక్స్ పో ను మంత్రులు కొండపల్లి శ్రీనివాస్, కొల్లు రవీంద్ర ప్రారంభించారను. మూడు రోజుల పాటు జరిగే ఎక్స్ పో లో 150 అంశాలపై అవగాహన కార్యక్రమాలుంటాయి. పరిశ్రమలు ఏర్పాటు, ప్రభుత్వం సహకారం, ఉన్న అవకాశాలు పై తొమ్మిది సెమినార్లు నిర్వహిస్తున్నారు

# కేసీఆర్ చిత్తశుద్ధి, నిబద్ధత వల్లే రాష్ట్రం సాధ్యమైంది

## దీక్షా దివస్ పురస్కరించుకొని ఎక్స్ వేదికగా మాజీ మంత్రి హరీష్ రావు..

హైదరాబాద్ తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో' అని నినాదమిచ్చి రాష్ట్ర సాధన కోసం మృత్యువును సైతం ముద్దాడేందుకు కేసీఆర్ తెగించిన రోజు నేడని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. తెలంగాణ ప్రజలే శ్వాసగా, తెలంగాణ ప్రజల ప్రయోజనాలే పరమావధిగా ఉద్యమం సాగించి..స్వరాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసిన సందర్భం.

ఇన్నేళ్ళు గడిచినా ఆ నాటి పరిస్థితులు ఇంకా నా ముందు కదలాడుతూనే ఉన్నాయి. కేసీఆర్ చిత్తశుద్ధి, నిబద్ధత వల్లే రాష్ట్రం సాధ్యమైంది. మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ గారు తనపుస్తకంలో కెసిఆర్ నిబద్ధత గురించి ఇలా ప్రస్తావించారు. కేంద్ర మంత్రిగా మీకు ఏ శాఖ కేటాయించాలి అని అడిగినప్పుడు కేసీఆర్ ఇచ్చిన సమాధానం.

"ప్రణబ్జీ, నా లక్ష్యం మీకు తెలుసు. నాకు ప్రత్యేక తెలంగాణ కావాలి. మీరు నాకు ఏ శాఖను కేటాయించారనేది ముఖ్యం కాదు. మీరేది కేటాయించినా నాకు సమ్మతమే. కానీ దయచేసి తెలంగాణను ఇవ్వండి." ఇదీ కేసీఆర్ అంటే. ఇదీ ఆయన కమిట్మెంట్. కేసీఆర్ త్యాగాల ఫలం తెలంగాణ. కెసిఆర్ ఉద్యమ ఫలితం తెలంగాణ అని అయన అన్నారు.

# అల్పపీడన ప్రకటనతో వరి రైతుల ఆందోళన..

నందిగామ :బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావంతో రానున్న మూడు రోజులు కోస్తాంధ్రలో ఒక మాదిరి వర్షాలు పడతాయని వాతావరణ శాఖ హెచ్చరించడంతో వరి రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వరి కోతకు వచ్చినప్పటికీ యంత్రాల కొరత ఏర్పడడంతో చాలా వరి పొలాలు పంట పొలాలలో అంతే ఉన్నాయి మరి కొందరు వరి పొలాలు కోసినప్పటికీ వడ్లు ఎండడానికి కల్లాలలో పోసి ఉన్నారు. కనీసం కల్లాలలో పది రోజులు పాటు ధాన్యం ఉండాల్సి ఉన్నది అందువలన వర్షాలు కురిస్తే కోసిన పంట చేతికి రాదేమోనని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు అలానే ఇప్పటికి కోయని వరి పొలాలు పండిన పంట చేతికి అందదేమోనని పెట్టిన పెట్టుబడులు సైతం వచ్చే అవకాశాలు ఉండవని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ అల్పపీడనం వలన వర్షాలు కురిస్తే ఉభయ కృష్ణ జిల్లాల్లో వరి రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉంది.

# మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన పీఏ మురళి అరెస్ట్

విజయవాడ న:మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన పీఏ మురళి అరెస్ట్ అయ్యారు. ఏసీబీ అధికారులు అయనను ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో అరెస్ట్ చేసారు. గురువారం అర్ధరాత్రి వరకు ఏసీబీ అధికారుల సోదాలు కొనసాగాయి. పీఏ మురళి పేరిట 20 ఎకరాలకు పైగా భూమి, విశాఖ, శ్రీకాకుళం సహా పలు ప్రాంతాల్లో ప్లాట్లు వున్నట్లు అధిక్ఆరుల గుర్తించారు.

పలుకీలక డాక్యుమెంట్లు, కిలో బంగారం, 11.36 కిలోల వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు.

# వికారాబాద్ దీక్ష దివాస్ కార్యక్రమంలో లొల్లి

వికారాబాద్ వికారాబాద్ దీక్షా దివాస్ కార్యక్రమంలో లొల్లి మొదలయింది. బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఆనంద్ మాట్లాడుతూ . కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి పేరు ప్రస్తావించక పోవడం వివాదానికి దారి తీసింది. దాంతో కార్యక్రమంలో గందరగోళం ఏర్పాడింది. . జై తెలంగాణ అంటూ నినాదాలు చేస్తూ కొడంగల్ కార్యకర్తలు స్టేజ్ పైకి వెళ్లారు.

# బంగ్లాలో హిందువులపై ఆగని దాడులు

ఢాకా, : బంగ్లాదేశ్‌లో ప్రజాస్వామ్య ప్రభుత్వం కూలిపోయిన తర్వాత ఆ దేశంలో హిందువుల పై దాడులు కొనసాగుతున్నాయి. షేక్ హసీనాపై నిరసనలో భాగంగా అక్కడి హిందువులపై దుండగులు దాడిచేశారు. షేక్ హసీనా దేశం విడిచి వెళ్లిన తర్వాత కూడా దాడులు కొనసాగాయి. ఇక ఇప్పుడు ఇస్కార్‌పై నిసేధం విధించే కుట్ర జరుగుతోంది.బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు ఆగడం లేదు. ప్రజాస్వామ్య ప్రభుత్వం కూలిన తర్వాత ఏర్పడిన తాత్కాలిక ప్రభుత్వ పాలనలో హిందువులకు రక్షణ కరువైంది. తరచూ దుండగులు మైనారిటీలు అయిన హిందువులను లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తున్నారు. తాజాగా బంగాదేశ్‌లో ఇస్కాన్‌కు చెందిన చిన్మయ కృష్ణదాస్‌ను అరెస్టు చేశారు. బంగ్లాదేశ్ జెండాను అవమానించారనే ఆరోపణలతో ఢాకా విమానాశ్రయంలో అరెస్టు చేశారు. దీనిపై హిందువులు భారీగా నిరసన తెలిపారు. ఈ క్రమంలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇస్కాన్‌ను నిషేధించాలని బంగ్లాదేశ్ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఇస్కాన్ అసాంఘిక చర్యలకు పాల్పడుతోందని పిటిషన్‌లో పేర్కొన్నారు. విచారణ జరిపిన కోర్టు శాంతిభద్రతలపై నివేదిక ఇవ్వాలని కోరింది. ఉద్రిక్తతలు పెరగకుండా చూడాలని ఆదేశించింది.నెల క్రితం చిన్మయ్ కృష్ణదాస్ ఓ ర్యాలీలో బంగ్లాదేశ్ జెండాను అవమానించేలా వ్యాఖ్యలు చేశారని ఆరోపణలు వచ్చాయి. ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదులు కూడా అందాయి. దీంతో కృష్ణదాస్‌ను ఢాకా విమానాశ్రయంలోనే పోలీసులు అరెస్టు చేశారు. ఇప్పటికే ఆ దేశంలో మైనారిటీలపై దాడులు ఆగడం లేదు. తాజాగా ఇస్కార్ ప్రతినిధి చిన్మయ్ కృష్ణదాస్ అరెస్టుపై భారత్ ఆందోళన వ్యక్తం చేసింది.చిన్మయ్ కృష్ణదాస్ బంగాలదేశ్‌లోని ఇస్కాన్‌తోపాటు హిందువులకు ముఖ్యమైన వ్యక్తిగా మారారు. ఆదేశంలో ఇస్కాన్ సంస్థ గురించి ప్రచారం చేశాడు. బంగ్లాదేశ్‌లో హిందువుల జనాభా తగ్గుతున్న సమయంలో హిందువుల గురించి హిందూ ధర్మం గురించి అవగాహన కల్పించేలా ఇస్కాన్ కృషి చేస్తోంది. ఇవీ తాత్కాలిక ప్రధాని మహ్మద్ యూనిస్‌కు నచ్చడం లేదు. దీంతో ఆయన ఇస్కాన్‌ను లక్ష్యంగా చేసుకున్నారు. దీనిని నిషేధించాలని భావిస్తున్నారు.

ఇస్కాన్ అనేది శ్రీకృష్ణుడి గురించి ప్రజలకు అవగాహన కల్పించే సంస్థ. భగవద్గీత సందేశాన్ని ఇంటింటికీ తీసుకెళ్లేందుకు కృషి చేస్తోంది. స్వామి శ్రీల ప్రభుపాద ఈ ఇస్కాన్ సంస్థను 1966 జూలై 11న స్థాపించారు. ఈ ఇస్కాన్‌ను ప్రపంచ వ్యాప్తంగా 10 లక్షల మంది ఫాలోవర్లు ఉన్నారు. ఇది హరేకృష్ణ హరేరామ ఆలయంగా సాధారణ ప్రజల్లో గుర్తింపు పొందింది. ఇస్కాన్ ఆలయాలో భారత్‌తోపాటు అమెరికా, రష్యా, బ్రిటన్, పాకిస్తాన్‌లో కూడా ఉన్నాయి. ప్రపంచ వ్యాప్తంగా 108 ఆలయాలు ఉన్నాయి. బంగ్లాదేశ్‌లోని ఢాకా, రాజ్‌షాహి, చిట్టగాంగ్, సిల్హెట్, రంగ్‌పూర్, ఖుల్నా, బరిషల్, మైమెన్‌సింగ్‌లలో ఇస్కాన్ ఆలయాలు ఉన్నాయి.

# కొత్తకొండ వీరభద్రస్వామికి మంత్రి పొన్నం ప్రత్యేక పూజలు

హనుమకొండ : మాస శివరాత్రి సందర్భంగా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ వీరభద్రస్వామి వారికి రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, కోడె మొక్కులు చెల్లించుకొని ప్రత్యేక పూజలు చేసారు. కొత్తకొండ లో కొండ పైన ఉన్న పురాతన వీరభద్ర స్వామి ఆలయానికి 10 లక్షల రూపాయలతో మెట్ల మార్గానికి శంఖు స్థాపన చేసారు. తరువాత కొత్తకొండ లో నూతన పల్లె దవాఖానను ప్రారంభించారు.

మంత్రి మాట్లాడుతూ ఈరోజు మాస శివరాత్రి సందర్భంగా భద్రకాళి సామెత వీరభద్రస్వామి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం అన్ని రకాలుగా అభివృద్ధి చెందాలని , మంచి వర్షాలతో ,ప్రకృతితో ,వ్యవసాయం ,పరిశ్రమలు ,ఆర్థిక ఇబ్బందులు లేకుండా రాష్ట్ర ప్రజలకు అన్ని రకాలుగా ప్రయోజనాలు కలగాలని ప్రజలు ఆయు ఆరోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆ దేవుడిని కోరుకున్న. ప్రభుత్వం తరపున అనేక రకాల కార్యక్రమాలు చేపడుతున్నాం.

ఇప్పటికే 2 లక్షల రూపాయల వరకు రుణమాఫీ జరిగింది.. కుటుంబ నిర్ధారణ పూర్తొ 2 లక్షల లోపు రుణమాఫీ ఉన్న వారు 4 లక్షల మందికి రేపు రుణమాఫీ జరుగుతుంది. ప్రభుత్వం ఉచిత ఆర్టీసీ బస్సు,200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కి గ్యాస్ అందిస్తున్నాం. నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక జరుగుతుంది. త్వరలోనే రేషన్ కార్డులు వస్తాయని అన్నారు.

రాష్ట్రంలో ఎక్కడైనా హాస్టల్ లలో ఫుడ్ పాయిజన్ అయితే అధికారులే బాధ్యత వహించాలి . అధికారులు అప్రమత్తంగా ఉండాలి. ఇప్పటికే ఫుడ్ సేఫ్టీ అధికారులతో స్థాన అధికారులతో మండల జిల్లా కమిటీ వేసామని అన్నారు.

అధికారులు, ప్రజా ప్రతినిధులు విధిగా గురుకుల హాస్టల్ లు సందర్శించాలి. విద్యార్థులను మన పిల్లలాగా చూస్కునే బాధ్యత మన అందరిదీ. అన్ని గురుకుల హాస్టల్ లలో కాస్మొటిక్ ఉ డైట్ చార్జీలు పెంచాం. ఉపాధి హామీ ద్వారా పాఠశాల ఆవరణలో పరిశుభ్రంగా ఉంచుకోవాలి. దీక్షా ధివాస్ పేరుతో బీఆర్ఎస్ చేస్తుంది. నిమ్మరసం తాగి దీక్ష విరమిస్తే ఆ కాడ ఉస్మానియా విద్యార్థి లోకం ఉద్యమాన్ని ఎత్తుకున్నారు. ఈ దినం రాజకీయంగా విమర్శలు చేయను. ఒకసారి ఆత్మవిమర్శ చేస్కోవాలని అన్నారు.

మేము తెలంగాణ ఎంపీలుగా తెలంగాణ సాధనలో ఏ పాత్ర పోషించామో. తెలంగాణ ఇవ్వాలని దృఢ సంకల్పం సోనియా గాంధీ కి లేకుంటే తెలంగాణ రాష్ట్రం ఏర్పడేదా...? సోనియా గాంధీ పట్ల అన్ని రాజకీయ పార్టీలు కృతజ్ఞత తో ఉండాలి. బీజేపీ నాయకులు జవాబు చెప్పాలి. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఇక్కడి ప్రజల దీర్ఘకాలిక ఆకాంక్ష.. కానీ బీజేపీ నేతలు సమాధానం చెప్పాలి.. తల్లిని చంపి బిడ్డను ఎత్తుకుపోయారు అంటే ఎందుకు స్పందించలేదు. .తెలంగాణ సాధించడం కోసం ఎంతో మంది ప్రాణాలు అర్పించారు. దశాబ్దాలుగా పోరాటం జరిగింది. అలాంటి తెలంగాణ సోనియా గాంధీ నిర్ణయం మేరకు ఆనాడు పార్లమెంటు లో బిల్లు పెడితే తలుపులు మూసి తల్లిని చంపి బిడ్డను ఎత్తుకు వెళ్ళారు అని చెప్పారు.

తెలంగాణ దేశద్రోహులుగా వ్యవహరించారని అన్నారు.. చీము నెత్తురు ఉన్న బీజేపీ నేతలు ఎందుకు మాట్లాడడం లేదు. అది తెలంగాణ ప్రజల ఆకాంక్ష అని ఎందుకు చెప్పడం లేదు. తెలంగాణ కు కేంద్ర బడ్జెట్ లో ఎందుకు వివక్ష చూపిస్తున్నారు. ప్రధాని తో సమావేశమైన తెలంగాణ ఎంపీలు ఆ విషయం ఎందుకు చెప్పలేదు. ఇక్కడ వరదలు వచ్చి 10 వేల కోట్ల తీవ్ర నష్టం వాటిల్లితే ముష్టి 400 కోట్లు ఇచ్చారని అన్నారు.

తెలంగాణ ప్రయోజనాలను కాపడుతాం. రాష్ట్ర ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఒకటో తారీఖు నే జీతాలు వేస్తున్నాం. కుల గణన సర్వే జరుగుతుంది.. దాదాపు పూర్తి కావచ్చింది. ఎక్కడైనా పెండింగ్ ఉంటే స్పెషల్ డ్రైవ్ పెడతాం.. వాళ్ళు వివరాలు నమోదు చేసుకోవాలి. కొత్తకొండ ఆలయ పాలక కమిటీ త్వరలోనే ఏర్పడుతుంది. ఎన్యుమారెటెర్స్ కి పిలిచి మీ వివరాలు నమోదు చేసుకోవాలి. ఎవరికెంతో వారికంత ఉంటే భవిష్యత్ లో న్యాయం జరుగుతుందని అన్నారు.

# ఆ విషయంలో జగన్ కు ఆస్కార్ అవార్డు ఇవ్వాలి: వైఎస్ షర్మిలా రెడ్డి

విజయవాడ అబద్ధాలను అందంగా అల్లటంలో మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గారికి ఆస్కార్ అవార్డు ఇవ్వాలి. శాలువలు, సన్మానాలు, అవార్డులు కోరుకొనే ముందు జగన్ కొన్ని ప్రశ్నలకు సమాధానం చెప్పాలని ఏపీసీసీ ఛీఫ్ షర్మిలా రెడ్డి అన్నారు. .2021, మే నెలలో సెకీ వేసిన వేలంలో యూనిట్ ధర గరిష్టంగా రూ.2.14 పైసలు ఉంటే, తమరు రూ 2.49 పైసలకు కొన్నందుకు శాలువలు కప్పాలా ? అదానీ వద్ద గుజరాత్ రాష్ట్రం యూనిట్ ధర రూ 1.99 పైసలకే కొంటే.. అదే కంపెనీ నుంచి 50పైసలు ఎక్కువ పెట్టి, రూ.2.49 పైసలకు కొన్నందుకు మీకు సన్మానాలు చేయాలా ? అదానీతో ఒప్పందానికి దేశంలో ఏ రాష్ట్రం ముందుకు రాకుంటే.. ఆగమేఘాల మీద ఒప్పందానికి మీరు ముందుకు వచ్చినందుకు మీకు అవార్డులు ఇవ్వాలా ? ట్రాన్స్మిషన్ ఛార్జీల భారం అక్కడ ఇక్కడ లేకుంటే .. గుజరాత్కి ఇచ్చిన రేటు ప్రకారం ఏపీకి రూ 1.99 పైసలకు అదానీ ఎందుకు ఇవ్వలేదు ? రూ.2.49 రేటుకు మీరెందుకు ఒప్పుకున్నారు ? ట్రాన్స్మిషన్ ఛార్జీలు గరిష్ఠంగా యూనిట్ రూ.1.70 పైసలు పడతాయని. మీ హయాంలోనే ఇంధన శాఖ చెప్తుంటే ఎటువంటి ఛార్జీలు లేవని చెప్పే మీ మాటలు శుద్ధ అబద్ధం కాదా ? ఒక ముఖ్యమంత్రిని ఒక వ్యాపారవేత్త అధికారికంగా కలిస్తే గోప్యత పాటించడం దేశంలో ఎక్కడైనా ఉందా ? దమ్ముంటే జగన్ మోహన్ రెడ్డి సమాధానం చెప్పాలని అన్నారు.




నిజమే.. అదానీతో మీ ఒప్పందం రాష్ట్రంలోనే కాదు అంతర్జాతీయంగా చరిత్ర. అదానీ కలవడం ఒక చరిత్ర. రూ.1750 కోట్లు నేరుగా ముఖ్యమంత్రికి ముడుపులు ఇవ్వడం చరిత్ర. ఎవడు కొనేందుకు ముందుకు రాని విద్యుత్ను బంపర్ ఆఫర్గా ప్రకటించుకోవడం చరిత్ర. గంటల్లోనే క్యాబినెట్ పెట్టడం చరిత్ర. ప్రజా అభిప్రాయం లేకుండా గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం చరిత్ర. అదానీ కోసం అన్ని టెండర్లు రద్దు చేయడం చరిత్ర. ఒక వ్యక్తి స్వప్రయోజనాల కోసం ఏపీ రాష్ట్ర ప్రజల నెత్తిన రూ.1.67 లక్షల కోట్ల భారాన్ని మోపడం చరిత్ర. ప్రపంచం మొత్తం ఇప్పుడు తమరి అవినీతి గురించి మాట్లాడుకోవడం మీ గొప్ప చరిత్ర. భూగోళం అవినీతి పరుల జాబితాలో మీపేరు చేరడం మీకు పెద్ద చరిత్ర.అమెరికా దర్యాప్తు సంస్థలు ఇచ్చిన రిపోర్ట్ లో నాపేరు ఎక్కడుందని బుకాయించే జగన్, ఆంధ్రప్రదేశ్ చీఫ్ మినిస్టర్ అంటే ఆనాడు మీరు కారా.. ఆ కుర్చీలో మీరు కాకుండా మిమ్మల్ని నడిపించే వాళ్లు కూర్చున్నారా? ఇదేం ఆఫ్ బెస్ట్ నాలెడ్జ్ ? ఇదేం అహంకారపు తిరస్కరణ సమాధానం..? మీరు అవినీతి చేశారని చెప్పింది మేము కాదు. అమెరికా అధికారిక దర్యాప్తు సంస్థలు ఎఫ్బీఐ, ఎస్ఈసీ స్వయంగా రిపోర్ట్ ఇచ్చాయి. సోలార్ పవర్ ఒప్పందాల్లో రూ.1750 కోట్లు ఏపీ చీఫ్ మినిస్టర్కి ఇచ్చారని తమ దర్యాప్తు లో కుండబద్దలు కొట్టాయి.

ముడుములు ముట్టాకే ఒప్పందాలు చేసుకున్నారని ఓ వంద పేజీల రిపోర్ట్ కూడా ఇచ్చాయి. వివిధ సోర్స్ ల నుంచి సాక్ష్యాలు, ఆధారాలు సమీకరించాం అని రిపోర్ట్ లో స్పష్టంగా పేర్కొన్నాయి. గత టీడీపీ ప్రభుత్వం ఎక్కువ ధరకు పిపిఎల్ ఓ చేసుకుందని, రూ.35వేల కోట్ల భారం వేసిందని చెప్పే మీరు. అధికారంలోకి వచ్చాక గాడిదలు కాశారా ? టెండర్లు రద్దుతో ఎందుకు సరిపెట్టారని అన్నారు.

ఎందుకు విచారణ జరిపించలేదు ? లాంగ్ స్టాండ్ ఒప్పందాలతో నష్టమని తెలిసి..అదానీకి 25 ఏళ్లు రాష్ట్రానికి తాకట్టు పెట్టినప్పుడే మీకెంత ముట్టాయో అర్థమవుతోంది. గంగవరం పోర్టును అడ్డికి పావుసేరు లెక్కన రూ.640కోట్లకే అమ్మినప్పుడే మీ ముడుపుల బంధం ఏపాటితో తెలిసిపోయింది. రాష్టాన్ని బ్లాంక్ చెక్కులా అదానీకి కట్టబెట్టినప్పుడే మీ వాటాల సంగతి తేలిపోయింది. నిజంగా అదానీతో చేసుకున్న ఒప్పందంలో అవినీతి లేకుంటే, అదానీతో రహస్య ఒప్పందాలు జరగకుంటే, అమెరికా దర్యాప్తు సంస్థలు మీ మీద తప్పుడు ఆరోపణలు చేసి ఉంటే, మీరు అదానీ వల్ల ఆర్థికంగా లబ్ధి పొందలేదు అని బైబిల్ మీద ప్రమాణం చేయండి. దమ్ముంటే జగన్ మోహన్ రెడ్డి ఈ సవాల్ను స్వీకరించాలని అన్నారు.

# భోజనం బాగాలేదని ఓయూ విద్యార్థుల అందోళన

సికింద్రాబాద్. నాణ్యమైన ఆహారం అందించడం లేదని ఆరోపిస్తూ ఓయూ న్యూ గోదావరి హాస్టల్ విద్యార్థులు రోడ్డెక్కారు. నీళ్ల కూర పాత్రలతో రోడ్డుపై రాస్తారోకో నిర్వహించారు. ఓయూ అధికారులకు వ్యతిరేకంగా నినదించారు. భోజనం సరిగా లేకుండా ఎలా చదువుకోవాలని ప్రశ్నించారు. ఆందోళన చేస్తున్న విద్యార్థుల వద్దకు అధికారులు వచ్చి చర్చలు జరిపారు. ఎట్టకేలకు ధర్నా విరమింపజేశారు. రోడ్ మొత్తం బంద్ చేయడంతో వాహనదారులు వెనుదిరిగారు.

# పులిదాడిలో మహిళ మృతి

కొమురం భీం :కొమురంభీం జిల్లా: కాగజ్ నగర్ మండలం ఈస్గాం ఏరియా లోని విలేజ్ నెంబరు-6 సమీపంలో మహిళపై పులి దాడి చేసింది. పత్తి చేనులో పనిచేస్తున్న మహిళపై దాడి చేసింది. మహిళకు తీవ్ర గాయాలు అయ్యాయి. ఆమెను, ఆసుపత్రికి తరలించారు.ఆసుపత్రిలో ఆమె మరణించింది. మృతురాలు కాగజ్నగర్ మండలం గన్నారంకి చెందిన మోర్లే లక్ష్మి బాయిగా గుర్తించారు.

# చిరుత దాడిలో నాలుగు మేకలు మృతి

ఆదిలాబాద్.. బోథ్ మండలం బాబెర తండాలో చిరుతపులి సంచారం హడలెత్తిస్తోంది. గ్రామంలో గురువారం అర్ధరాత్రి మేకల మందపై చిరుతపులి దాడి చేసింది.ఈ దాడిలో నాలుగు మేకలు మృతి చెందాయి. మేకల అరుపులకు మేల్కొన్న గ్రామస్థులు కేకలు వేయడంతో చిరుత పారిపోయింది.

# పట్నం నరేందర్ రెడ్డికి తెలంగాణ హైకోర్టులో ఊరట

హైదరాబాద్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డికి తెలంగాణ హైకోర్టు లో ఊరట కలిగింది. నరేందర్ పై నమోదైన 3 ఎఫ్ఐఆర్ లలో రెండింటిని హైకోర్టు కొట్టేసింది. ఒకే ఘటనలో 3 ఎఫ్ఐఆర్ ల నమోదును నరేందర్ రెడ్డి సవాల్ చేసారు. నిబంధనలకు విరుద్ధంగా ఎఫ్ఐఆర్ లు నమోదు చేశారని నరేందర్రెడ్డి వాదన. నరేందర్ తరఫు న్యాయవాది వాదనలతో ఏకీభవించిన హైకోర్టు, రెండింటిని కొట్టేసింది.!

# మాజీ ఎంఎల్ఏ రామ్మూర్తి నాయుడు కర్మ క్రియల ప్రక్రియలు పూర్తి

తిరుపతి : నారావారి పల్లె లో సోదరుడు చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు కర్మ క్రియల ప్రక్రియలు పూర్తి చేసుకుని నేటి శుక్రవారం ఉదయం 11.05 గం.లకు రేణిగుంట విమానాశ్రయం నుండి తిరుగు ప్రయాణం అయిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి సాదర వీడ్కోలు లభించింది.

డిఐజి షిమోషి బాజ్ పేయ్, జిల్లా కలెక్టర్ డా.ఎస్ వెంకటేశ్వర్ , ఎస్పీ సుబ్బరాయుడు, తిరుపతి మునిసిపల్ కమిషనర్ నారపు రెడ్డి మౌర్య, జెసి శుభం బన్సల్, ఎంఎల్ఏలు చంద్రగిరి పులివర్తి నాని, శ్రీకాళహస్తి బొజ్జల సుధీర్ రెడ్డి, సత్యవేడు కోనేటి ఆది మూలం, నగరి భాను ప్రకాష్, సూళ్లూరుపేట నెల వల విజయశ్రీ, పూతలపట్టు మురళి, ఎంఎల్సీ బల్లి కళ్యాణ చక్రవర్తి, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, మాజీ ఎంఎల్ఏ సుగుణమ్మ, శ్రీధర వర్మ, తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు ముఖ్యమంత్రికి సాదర వీడ్కోలు పలికారు.

# బీజేపీ నేతల అరెస్టు

మల్కాజిగిరి గురుకుల పాఠశాలలో కల్తీ ఆహారం కారణంగా పిల్లలు ప్రాణాలు కోల్పోవడంపై ప్రభుత్వ వైఖరిని ప్రశ్నిస్తూ బిజెపి సంయుక్త మోర్చాల ఆధ్వర్యంలో మాసబ్ ట్యాంక్ లోని బీసీ భవన్ లో మెమోరాండం ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టింది. కార్యక్రమానికి వెళుతున్న బిజెపి కార్యకర్తలను పోలీసులు ఉదయాన్నే ఇంటివద్ద నుంచి అరెస్ట్ చేసి నేరేడ్మెట్ పోలీస్ స్టేషన్ కు తరలించారు.

# వివేకా హత్య కేసులో సుప్రీంకోర్టులో మరో పిటిషన్

న్యూ ఢిల్లీ వైఎస్ వివేకానంద రెడ్డి హత్యకేసు కు సంబంధించి సుప్రీంకోర్టులో మరో పిటిషన్ దాఖలయింది. తెలంగాణ హైకోర్టు ఉత్తర్వులను సుప్రీంకోర్టులో సిబీఐ సవాల్ చేసింది. ఈ కేసులో నిందితుడుగా వున్న వైఎస్ భాస్కరెడ్డికి తెలంగాణ హైకోర్టు, ఇటీవల బెయిల్ మంజూరు చేసింది. వైఎస్ భాస్కర్ రెడ్డి బెయిల్ రద్దు చేయాలని సీబీఐ పిటిషన్ దాఖలు చేసింది.

# బాపట్ల కోర్టుకు వర్రా రవీందర్ రెడ్డి

బాపట్లన

వైకాపా సోషల్ మీడియా కార్యకర్త వర్రా రవీందర్ రెడ్డిని పోలీసులు బాపట్ల కోర్టులో ప్రవేశపెట్టారు. అసభ్య పోస్టులు పెట్టారని వర్రా రవీందర్ రెడ్డిపై పెదనందిపాడు పీఎస్ లో కేసు నమోదయిన విషయం తెలిసిందే. జనసేన నాయకుల ఫిర్యాదు మేరకు వర్రా రవీందర్ రెడ్డిపై కేసు నమోదు అయింది. కడప జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న వైసీపీ కార్యకర్త వర్రా రవీందర్ రెడ్డిని పీటీ వారెంట్ పై బాపట్ల తీసుకు వచ్చారు. .

# ఇచ్చేది అరకొర.. పౌష్టికాహారమెలా?

బెజ్జూరు, : సర్కారు బడుల్లో చేరేది ఎక్కువగా పేద కుటుంబాల పిల్లలే. వీరి కోసం ప్రభుత్వం పాఠశాలల్లో ఉచితంగా మధ్యాహ్న భోజనం పెట్టే పథకాన్ని అమలు చేస్తోంది. పౌరసరఫరాల శాఖ ద్వారా సన్నబియ్యాన్ని పిల్లల సంఖ్యను బట్టి ఒకటి నుంచి ఐదు తరగతుల విద్యార్థులకు 100, ఆరు నుంచి పది విద్యార్థులకు 150గ్రాముల చొప్పున ఉచితంగా సరఫరా చేస్తున్నారు. ఆహార పదార్థాలను వండి, వడ్డించేందుకు మహిళా సంఘాలతో ఏజెన్సీలను నియమించి వారికి నెలకు రూ.3000చొప్పున చెల్లిస్తున్నారు. రోజువారీగా విద్యార్థులకు జాతీయ పోషకాహార సంస్థ సూచించిన మెనూ ప్రకారం ఆహారం అందించాలని ప్రభుత్వం నిర్దేశించింది. లక్ష్యం బాగానే ఉన్నా తమకు రోజుకు కనీసం రూ.500కూలి రావడం లేదన్నది ఏజెన్సీల వాదన. సొంత డబ్బుతో సరకులన్నీ కొని పెడితే మూడు నెలలైనా బిల్లులు రావడం లేదంటున్నారు.



మార్కెట్‌లో నూనే ధరలు ఒక్కసారిగా ఆకాశాన్నంటాయి. దీనికి తోడు వివిధ రకాల పప్పు ధరలు మండుతున్నాయి. మొన్నటికి మొన్న కూరగాయల ధరలు కూడా చుక్కలనంటగా, ఇప్పుడిప్పుడే కిందకు దిగి వస్తున్నాయి. పాఠశాలల్లో వండే ఏజెన్సీలకు ధరలకు అనుగుణంగా పెంచుతూ, నెలానెలా బిల్లులు చెల్లించాలని నిర్వాహకులు కోరుతున్నా ఈ విషయంలో ప్రభుత్వం స్పందించడం లేదు. దీంతో అవస్థలు పడుతున్నామని నిర్వాహకులు వాపోతున్నారు.

మధ్యాహ్న భోజన లక్ష్యాలు..

ఆకలి బాధ నుంచి దూరం చేయడం, ప్రభుత్వ పాఠశాలల్లో చేరికలు పెంచడం, హాజరు శాతం మెరుగు పరచడం, పౌష్టికాహార లోపాన్ని తగ్గించడం, పిల్లల్లో సామాజిక సమభావన పెంచడంతోపాటు ప్రభుత్వం నిర్దేశించిన మెనూప్రకారం పిల్లలకు భోజనం వడ్డించడం మధ్యాహ్న భోజన లక్ష్యం.

ప్రభుత్వం రోజువారీగా నిర్దేశించిన మెనూ ఇలా ఉంది. సోమవారం కిచిడి, పలు రకాల కూరగాయలతో కూర, ఉడికించిన గుడ్డు, మంగళవారం అన్నం, సాంబారు, కూరగాయలతో కూర, బుధవారం అన్నం, ఆకుకూర పప్పు, కూరగాయలతో కూర, ఉడికించిఇన గుడ్డు, గురువారం వెజిటబుల్ బిర్యానీ, కూరగాయలతో కూర, శుక్రవారం అన్నం, సాంబారు, కూరగాయలతో కూర, గుడ్డు, శనివారం అన్నం, ఆకుకూర పప్పు, కూరగాయలతో కూరలు పెట్టాలని ప్రభుత్వం ఆదేశించింది. ఇందుకు వంట కార్మికులకు వేతనం నెలకు కేంద్ర ప్రభుత్వం రూ.1000, రాష్ట్ర ప్రభుత్వం రూ.2000 మొత్తం 3000చొప్పున ప్రభుత్వం చెల్లిస్తోంది. పాఠశాలల్లో విద్యార్థులకు వండిపెడుతున్న మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు 1నుంచి 5తరగతుల విద్యార్థులకు రూ.5.45, ఆరు నుంచి పది విద్యార్థులకు రూ.8.17, కోడి గుడ్డుకు రూ.5చొప్పున అదనంగా చెల్లిస్తోంది.

కూరగాయలు, ఉప్పు, పప్పు, నూనె, కిరాణా సరకుల ధరలు విపరీతంగా పెరిగాయి. పిల్లల సంఖ్యను బట్టి రోజూ దుకాణాల్లో అప్పు చేసి సరకులు తెచ్చి వంట చేస్తున్నాం. బిల్లులు మాత్రం ప్రభుత్వం నుంచి నెలానెలా రావడం లేదు. డబ్బు వచ్చినా సరిపోక చేతి నుంచి కట్టాల్సి వస్తోంది. అవి కూడా నెలల తరబడి ఆలస్యంగా ఇస్తున్నారు. భోజన చార్జీలు, వేతనాలు పెంచి మాకు న్యాయం చేయాలి.

ధరలు చుక్కలంటుతుంటే మెనూ ఎలా అమలు చేసేదని మధ్యాహ్న భోజన ఏజెన్సీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. గురుకులాల మాదిరిగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు భోజన చార్జీలు పెంచాలని, మెనూ అమలు చేయించాలని పిల్లల తల్లిదండ్రులు కోరుతున్నారు.

మూడు నెలలకోసారి చెల్లింపులు..

మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు ప్రతినెలా వేతనాలు మంజూరు కావడం లేదు. జూలైలో వేతనాలు చెల్లించగా అప్పటి నుంచి ఎదురుచూస్తున్నారు. మెనూప్రకారం ఆహారపదార్థాలు కొనడానికి ప్రభుత్వం ముందుగా డబ్బు చెల్లించకపోవడంతో ఏజెన్సీలే సొంతంగా కొనుగోలు చేసి వండి పెడుతున్నాయి. ఆ డబ్బు ప్రభుత్వం నుంచి రావడానికి కనీసం మూడు నెలలు ఎదురుచూడాల్సిన పరిస్థితులు ఉన్నాయి.

పెరిగిన ధరలతో బెంబేలు...

ప్రస్తుతం అన్నిరకాల వస్తువుల ధరలు అమాంతం పెరగడంతో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వండి పెట్టడం తలకుమించిన భారంగా మారుతోందని ఏజెన్సీ నిర్వాహకులు వాపోతున్నారు.

# కలగానే మిగిలిన ఇంజనీరింగ్ కళాశాల

బెల్లంపల్లి,

జిల్లాలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు కలగానే మిగిలింది. దీంతో పాలిటెక్నిక్, ఇంజర్ పూర్తి చేసిన విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థులు పాలిటెక్నిక్ పూర్తి చేసి ఇంజనీరింగ్ చదువుల కోసం దూర ప్రాంతాలకు వెళ్లి చదివించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. కొందరు తల్లిదండ్రులు దూర ప్రాంతాలకు పంపించే ఆర్థిక స్థోమత లేక డిగ్రీ కోర్సుల్లో చేర్పిస్తున్నారు. కళాశాల ఏర్పాటు చేస్తామని ఎన్నికల సమయంలో ప్రజాప్రతినిధులు హామీలు ఇస్తున్నా అనంతరం విస్మరిస్తున్నారు. కళాశాల ఏర్పాటు చేయాలని విద్యార్థులు, ప్రజలు, డిమాండ్ చేస్తున్నా అందని ద్రాక్షగానే మిగిలుతుంది.

బెల్లంపల్లిలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, శ్రీరాంపూర్‌లో సింగరేణి పాలిటెక్నిక్ కళాశాల ఉంది. ఈ కళాశాలలు దాదాపు 20 ఏండ్ల క్రితమే ఏర్పాటయ్యాయి. వీటిలో ఈఈఈ, ఈఐ, మైనింగ్, సివిల్, మెకానిక్, సీఎస్ఈ కంప్యూటర్స్ వంటి కోర్సులు ఉన్నాయి. బెల్లంపల్లి పాలిటెక్నిక్ కళాశాలలో 540 మంది, శ్రీరాంపూర్ కళాశాలలో 900 మంది విద్యార్థులు వివిధ కోర్సుల్లో విద్యనభ్యసిస్తున్నారు. పాలిటెక్నిక్ అనంతరం దూర ప్రాంతాలకు వెళ్లి ఇంజనీరింగ్ చదవాల్సిన దుస్థితి ఏర్పడుతుంది. హైద్రాబాద్, వరంగల్, జగిత్యాల, రంగారెడ్డి, మేడ్చల్ ప్రాంతాలకు వెళ్లి ఇంజనీరింగ్ చదువుతున్నారు. పేద విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్లి చదవాలంటే లక్షల రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తుంది.

–జిల్లాలో ఇంజనీరింగ్ కళాశాల లేని వైనం

జిల్లాలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల రాష్ట్రంలో పది పాలిటెక్నిక్ కళాశాలలను ఇంజనీరింగ్ కళాశాలలుగా ప్రభుత్వం అప్‌గ్రేడ్ చేసినప్పటికీ జిల్లాలోని పాలిటెక్నిక్ కళాశాలలకు చోటు దక్కలేదు. ఇతర ప్రాంతాల్లో ప్రైవేట్‌లో ఇంజనీరింగ్ విద్య చదవాలంటే రూ. 10 లక్షలకు పైగా ఖర్చు అవుతుందని పేర్కొంటున్నారు. ప్రైవేటు ఫీజులు చెల్లించలేని ఎంతో మంది విద్యార్థులు చదువులకు దూరమవుతున్నారు.

42 ఎకరాల విశాలమైన స్థలం...

బెల్లంపల్లి పాలిటెక్నిక్ కళాశాల 1993లో ఏర్పాటు చేశారు. ఈ కళాశాల 42 ఎకరాల విశాలమైన స్థలంలో ఉంది. కళాశాల భవనం, తరగతి గదులు, ప్రయోగశాలలు, వసతి గృహాలు ఉన్నాయి. ఇంకా 40 ఎకరాల స్థలం ఉంది. ఇందులో ఇంజనీరింగ్ కళాశాల భవనం నిర్మించవచ్చు. ప్రస్తుతం పాలిటెక్నిక్ కళాశాలలో వందలాది మంది విద్యార్థులు చదువుతున్నారు. పాలిటెక్నిక్ కళాశాలను ఇంజనీరింగ్ కళాశాలగా ప్రభుత్వం అప్‌గ్రేడ్ చేస్తే జిల్లా విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడనుంది. గతంలో విద్యార్ధులు, విద్యార్థి సంఘాల నాయకులు మెడికల్ కళాశాలతోపాటు ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయాలని ఆందోళనలు చేపట్టారు. గత ప్రభుత్వ హయాంలో మెడికల్ కళాశాలను మంచిర్యాలకు కేటాయించారు. బెల్లంపల్లిలోని పాలిటెక్నిక్ కళాశాలను ఇంజనీరింగ్ కళాశాలగా అప్‌గ్రేడ్ చేస్తామని ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చి గెలిచిన తర్వాత అమలు చేయడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇంజనీరింగ్ కళాశాల కోసం ప్రజాప్రతినిధులు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని విద్యార్థులు, విద్యార్థి సంఘాల నాయకులు పేర్కొంటున్నారు.

# మధ్యాహ్న భోజనం పరిశీలన

మరికల్/కొత్తపల్లి,

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడంతో పాటు పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని తహసీల్దార్ జమీల్ తెలిపారు. బుధవారం మరికల్ మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, విద్యార్థులతో కలిసి భోజ నం చేశారు. అంతకుముందు ఆయన విద్యార్థులకు వడ్డించే బియ్యం, గుడ్లు, స్టాకు గదులు, పరిసరాలు, మరుగుదొడ్లు పరిశీలించారు. మెనూ ప్రకారంగా భోజనం వడ్డిస్తున్నారా, లేదా అనే అంశాలపై విద్యార్థులను అడిగి



తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆర్ఐ సుధాకర్‌రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ గోపాల్‌రావు, ఉపాధ్యాయులు, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

అదేవిధంగా, ఉమ్మడి మద్దూర్ ఎంపీడీవో నర్సింహారెడ్డి బుధవారం కొత్తపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం వంట ఏజెన్సీ సిబ్బందికి, ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఎంపీవో రామన్న, పంచాయతీ కార్యదర్శి శ్రీనునాయక్ తదితరులున్నారు.

విద్యార్థులతో కలిసి భోజనం చేసిన స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్

మాగనూరు : రాష్ట్ర స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఈ.వెంకటనరసింహారెడ్డి బుధవారం మాగనూరు జడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులతో క లిసి మధ్యాహ్న భోజనం చేశారు. పాఠశాలలో కలుషిత ఆహారం వల్ల 22 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైన సంఘటనపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపేందుకు పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎస్పీ యోగేష్ గౌతమ్‌తో కలిసి ఘటన తాలుకు విచారణ అనంతరం ఆయన విద్యార్థులతో పాటు అక్కడ వండిన మధ్యాహ్న భోజనాన్ని తిన్నారు.

# విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టాలి: కలెక్టర్

ఆసిఫాబాద్ రూరల్, ప్రభుత్వ పాఠశాలలు, వసతిగృహాల్లో విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, మెనూ తప్పనిసరిగా అమలు చేయాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ దీపక్‌తివారితో కలిసి ప్రధానోపాధ్యాయులు, ఎంఈవోలతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యంపట్ల ప్రత్యేకశ్రద్ధ వహించాలని తెలి పారు. విద్యార్థులకు సకాలంలో విలువప్రకారం నాణ్య మైనభోజనాన్ని వేడిగా అందించాలన్నారు. శుద్ధమైన నీటిని అందించేవిధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆర్వోప్లాంట్ నుంచి నీటినమునాలు సేకరించి పరీక్షించా లని, వంట తయారుచేసే పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. తాజాకూరగాయలు, నాణ్యమైన సరు కులు వినియోగించాలని తెలిపారు. భోజనానికి ముందు విద్యార్థులు చేతులు శుభ్రపర్చుకునేలా అవగాహన కల్పించాలన్నారు.



మాదకద్రవ్యాలను నియంత్రించాలి..

పాఠశాలల, కళాశాలల విద్యార్థుల భవిష్యత్‌పై మాదకద్రవ్యాల ప్రభావాన్ని నియంత్రించాలని కలెక్టర్ వెంకటే ష్ దోత్రే అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన నిషా ముక్తి భారత్ అభియాన్ కార్యక్రమానికి జిల్లాసంక్షేమశాఖ అధికారి ఆడెపు భాస్క ర్, జిల్లాపంచాయతీ అధికారి భిక్షపతి, జిల్లాషెడ్యూల్డ్ కులాల అభివృద్ధిశాఖాధికారి సజీవన్, డ్రగ్ఇన్‌స్పెక్టర్, మున్సిపల్ కమిషనర్ భుజంగరావుతో కలిసి హాజరయ్యా రు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మాదకద్రవ్యాల ప్రభావాన్ని నియంత్రించేందుకు డ్రగ్ వీన్ సొసైటీని ఏర్పాటుచేయాలన్నారు. తద్వారా ప్రజలు, విద్యార్థులకు మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామా లపై అవగాహన కల్పించాలన్నారు. మాదకద్రవ్యాల ఉత్పత్తి, రవాణా, విక్రయం, వినియోగం నిరోధించేందుకు అన్నిశాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. అలాగే వాటివినియోగంవల్ల కలిగే దుష్పరిణా మాలపై అవగాహన కల్పించాలన్నారు. మత్తుపదార్థాల వినియోగంవల్ల కలిగే నష్టాలను అర్థమయ్యేలా ర్యాలీలు, వ్యాసరచన, చిత్రలేఖనం తదితరాలను నిర్వహించాలన్నా రు. ఎక్కడైనా మత్తు పదార్థాల నిలువలు ఉన్నట్లయితే వెంటనే 100, హెల్ప్‌లైన్ టోల్ ఫ్రీ 14446కు సమాచారం అందించాలన్నారు.

జిల్లాలో కుష్టువ్యాధి వ్యాప్తిని నిరోధించేందుకు అధికా రులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. జిల్లాలోని కాగజ్‌నగర్ డివిజన్ పరిధిలోని లోనవెల్లిలో కొన్ని కేసులను గుర్తించామన్నారు. ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలు తమపరి?ధిలో ప్రజలకు కుష్టు వ్యాధి నియంత్రణపై అవగాహన కల్పించాలన్నారు. శరీరంపై మచ్చలు కనిపించిన వెంటనే చికిత్స చేసుకునే విదంగా తెలియజేయాలని తెలిపారు. జిల్లాలోని అన్ని పాఠశాలలో విద్యార్థులకు వివరించాలన్నారు. గ్రామపం చాయతీ పరిధిలోని కార్యదర్శుల ద్వారా డిసెంబరు 2 నుంచి 15వరకు 15రోజులపాటు ప్రత్యేకప్రచారం నిర్వ హించాలన్నారు. దహెగాం, కౌటాల, లోనవెల్లి గ్రామాల్లో 102 కేసులు గుర్తించామని, నియంత్రణ దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. గిరిజన గ్రామాల్లో రక్తనమూనాలు సేకరించి సికిల్‌సెల్ పరీక్షలు నిర్వహించి నివేదికలు అందించాలని తెలిపారు. జిల్లాలో మూడు ప్రత్యేకబృం దాలను ఏర్పాటుచేసి ఈనెల29నుంచి మూడురోజుల పాటు నియంత్రణపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కుష్టువ్యాధిగ్రస్థులకు ప్రభుత్వం నుంచి సహాయం అందిస్తామని తెలిపారు. కుష్టువ్యాధి ఎవరికైనా రావచ్చని ముఖ్యంగా చర్మానికి, నరాలకు సోకుతుందన్నారు. వ్యాధిలక్షణాలు బహిర్గతం కావడానికి సగటుగా 3నుంచి 5సంవత్సరాల సమయం పడుతుందని తెలిపారు. ఈవ్యాధి ఎండీటీ చికిత్సతో ఆరునెలల నుంచి 12నెలల్లో పూర్తినయం అవుతుందన్నారు. ప్రారంభదశలోనే గుర్తించి సరైన చికిత్స అందించిన ట్లయితే విలువైన ఫలితాలు ఉంటాయని తెలిపారు. జిల్లాలో కుష్టు వ్యాధి నివారణకు ప్రతిఒక్కరూ సహకరించాలని తెలిపారు.

# కలెక్టరేట్ ముట్టడి ఉద్రిక్తం

ఆసిఫాబాద్ రూరల్,

మృతిచెందిన విద్యార్థిని శైలజ కుటుం బానికి మద్దతుగా విద్యార్థి, ప్రజా,యువజన సంఘాల నాయకుల పిలుపు మేరకు చేపట్టిన కలెక్టరేట్ ముట్టడి ఉద్రిక్తంగా మారింది. విద్యార్థులు కలెక్టరేట్ లోనికి వెళ్లడానికి ప్రయ త్నించగా పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేసి అడ్డుకున్నారు. దీంతో వారంతా కలెక్టరేట్‌ఎదుట



బైఠాయించి ధర్నా నిర్వహించారు.

విద్యార్థినిశైలజ మృతికి ఇప్పటికే పాఠశాల ప్రిన్సిపాల్ తోపాటు నలుగురిని సస్పెండ్‌చేయగా జిల్లా గిరిజన సంక్షేమశాఖ అధికారులతోపాటు ఏటీడీవోను కూడా సస్పెండ్ చేయాలంటూ విద్యార్థిసంఘాల నాయకులు కలెక్టరేట్ ఎదుట బైఠాయించారు.

# సైబర్ నేరాలపై అవగాహన ఉండాలి

మన్ననూర్, సైబర్ నేరాలపై ప్రతీ ఒక్కరూ అవగాహన కల్గి ఉండాలని జిల్లా అదనపు ఎస్పీ రామేశ్వర్ రావు అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబా ద్ మండల పరిధిలోని తుర్కపల్లి గ్రామంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటా క్ట్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. డివిజన్‌లోని పోలీస్ ఎస్ఐల ఆధ్వర్యంలో గ్రా మంలో వేకువజాము నుంచే ఇళ్లలో సోదాలు నిర్వహించి ఇంటి ఆవరణలో ఉన్నటువంటి 75 ద్విచక్ర వాహనాలు, ఏడు ఆటోలు, ఒక కా రును స్వాధీనం చేసుకొని



గ్రామంలో శివాల యం ముందుకు చేర్చారు. వాహనాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ పత్రాలను తనిఖీ చేశా రు. ఆటోలను అమ్రాబాద్ ఠాణాకు తరలించి వాటికి సంబంధించిన పత్రాలను పరిశీలించా రు. ఈ సందర్భంగా గ్రామస్థులతో కలిసి నిర్వ హించిన అవగాహన సమావేశంలో అదనపు ఎస్పీ మాట్లాడారు. సైబర్‌క్రైం, డ్రగ్స్ నిర్మూల న, మహిళల రక్షణ , వాహనాల కొనుగోలు, అమ్మకాలు చేసే క్రమంలో తీసుకోవాల్సిన జా గ్రత్తలు వంటి అంశాలపై అవగాహన కల్పిం చారు. ఏదేని నేరాలు జరిగిన సందర్భంలో స్థానిక పోలీస్ స్టేషన్లలో బాధితులు ఫిర్యాదు దరఖాస్తులు చేసుకొని అట్టి రషీదులను తీసు కోవాలని కోరారు. ప్రజల్లో శాంతియుత వాతావరణాన్ని కల్గిం చేందుకే పోలీస్ శాఖ పనిచేస్తుందన్నారు. స్వా ధీనం చేసుకున్న వాహనాల యొక్క రిజిస్ట్రేషన్ పత్రాలను చూపించి మీ వాహనాలను తీ సుకెళ్లాలని కోరారు. అచ్చంపేట డీఎస్పీ శ్రీని వాసులు, అమ్రాబాద్ సీఐ శంకర్‌నాయక్, అ మ్రాబాద్, అచ్చంపేట ఎస్ఐలు రజిత, ఇం దిరమ్మ, రమేష్ పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనం పరిశీలన

మరికల్/కొత్తపల్లి, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడంతో పాటు పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని తహసీల్దార్ జమీల్ తెలిపారు. మరికల్ మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, విద్యార్థులతో కలిసి భోజ నం చేశారు. అంతకుముందు ఆయన విద్యార్థులకు వడ్డించే బియ్యం, గుడ్లు, స్టాకు గదులు, పరిసరాలు, మరుగుదొడ్లు పరిశీలించారు. మెనూ ప్రకారంగా భోజనం వడ్డిస్తున్నారా, లేదా అనే అంశాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆర్ఐ సుధాకర్‌రెడ్డి, సీనియర్



అసిస్టెంట్ గోపాల్‌రావు, ఉపాధ్యాయులు, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

అదేవిధంగా, ఉమ్మడి మద్దూర్ ఎంపీడీవో నర్సింహారెడ్డి కొత్తపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం వంట ఏజెన్సీ సిబ్బందికి, ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఎంపీవో రామన్న, పంచాయతీ కార్యదర్శి శ్రీనునాయక్ తదితరులున్నారు.

విద్యార్థులతో కలిసి భోజనం చేసిన స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్

మాగనూరు : రాష్ట్ర స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఈ.వెంకటనరసింహారెడ్డి మాగనూరు జడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులతో క లిసి మధ్యాహ్న భోజనం చేశారు. పాఠశాలలో కలుషిత ఆహారం వల్ల 22 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైన సంఘటనపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపేందుకు పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎస్పీ యోగేష్ గౌతమ్‌తో కలిసి ఘటన తాలుకు విచారణ అనంతరం ఆయన విద్యార్థులతో పాటు అక్కడ వండిన మధ్యాహ్న భోజనాన్ని తిన్నారు.


# సైబర్ నేరాలపై అవగాహన ఉండాలి

మన్ననూర్, సైబర్ నేరాలపై ప్రతీ ఒక్కరూ అవగాహన కల్గి ఉండాలని జిల్లా అదనపు ఎస్పీ రామేశ్వర్ రావు అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబా ద్ మండల పరిధిలోని తుర్కపల్లి గ్రామంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటా క్ట కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. డివిజన్‌లోని పోలీస్ ఎస్ఐల ఆధ్వర్యంలో గ్రా మంలో వేకువజాము నుంచే ఇళ్లలో సోదాలు నిర్వహించి ఇంటి ఆవరణలో ఉన్నటువంటి 75 ద్విచక్ర వాహనాలు, ఏడు ఆటోలు, ఒక కా రును స్వాధీనం చేసుకొని గ్రామంలో శివాల యం ముందుకు చేర్చారు. వాహనాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ పత్రాలను తనిఖీ చేశా రు. ఆటోలను అమ్రాబాద్ ఠాణాకు తరలించి వాటికి సంబంధించిన పత్రాలను పరిశీలించా రు. ఈ సందర్భంగా గ్రామస్థులతో కలిసి నిర్వ హించిన అవగాహన సమావేశంలో అదనపు ఎస్పీ మాట్లాడారు. సైబర్‌క్రైం, డ్రగ్స్ నిర్మూల న, మహిళల రక్షణ , వాహనాల కొనుగోలు, అమ్మకాలు చేసే క్రమంలో తీసుకోవాల్సిన జా గ్రత్తలు వంటి అంశాలపై అవగాహన కల్పిం చారు.

## మోసపూరిత హామీలతో మభ్యపెడుతున్న కాంగ్రెస్

చేవెళ్ల, రాష్ట్రంలో ఏడాది పాలన పూర్తవుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా మోసపూరిత హామీలతో ప్రజలను మభ్యపెడుతోందని బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుమార్ యాదవ్ తెలిపారు. బీజేవైఎం చేవెళ్ల అసెంబ్లీ కన్వీనర్ దారెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి సమక్షంలో చేవెళ్ల పట్టణ కేంద్రంలో బీజేవైఎం ఆధ్వర్యంలో క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్



ప్రభుత్వం చేతకాని హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తవుతున్నా ఆరు గ్యారెంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో విఫలమైందని, రేవంత్‌రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేకనే ప్రజాపాలన దరఖాస్తులు, హైడ్రా, కుటుంబ సమగ్ర సర్వే తదితర వాటితో కాలయాపన చేస్తున్నారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది దరిద్ర పాలనను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు డిసెంబరు 1 నుంచి 5వ తేదీ వరకు ప్రతీ మండల కేంద్రంలో బైక్ ర్యాలీలు నిర్వహించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రాష్ట్ర ట్రైనింగ్ సెల్ కన్వీనర్ సుజేంద్రశర్మ, చేవెళ్ల మండల ప్రధాన కార్యదర్శి అనంత్‌రెడ్డి, యువ నాయకుడు డాక్టర్ వైభవ్‌రెడ్డి, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి ఎం. మధుకర్‌రెడ్డి, మొయినాబాద్, షాబాద్ మండలాధ్యక్షులు శ్రీకాంత్, మహేశ్, చేవెళ్ల టౌన్ అధ్యక్షుడు శ్రీతంరెడ్డి, నాయకులు, కార్యర్తలు పాల్గొన్నారు.

## నిరుపేదల సంక్షేమమే ధ్యేయం

ఆమనగల్లు, నిరుపేదల సంక్షేమం, కల్వకుర్తి నియోజకవర్గ సమగ్రాభివృద్ధే ఐక్యత ఫౌండేషన్ ధ్యేయమని టాస్క్ సీవోవో, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. ఆమనగల్లు పట్టణంలోని శ్రీలక్ష్మీ గార్డెన్‌లో 9 రోజులపాటు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా కంటి వైద్యశిబిరం



ముగిసింది. రాఘవేందర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. శిబిరంలో వైద్య సేవలు, కంటి చికిత్సలు అందించిన చెన్నై శంకరన్ నేత్రాలయ వైద్యులు, సిబ్బందిని సత్కరించి అభినందించారు. కంటి చికిత్సలు, పరీక్షలు చేయించుకున్న వారితో ఆయన సమావేశమై శిబిరం నిర్వహణ తీరును అడిగి తెలుసుకున్నారు. మెగా వైద్య శిబిరం ద్వారా కల్వకుర్తి నియోజకవర్గానికి చెందిన 4 వేల మందికి కంటి పరీక్షలు నిర్వహించి 2,800 మందికి ఉచితంగా కంటి అద్దాలు అందించినట్లు వివరించారు. కంటి శుక్లాలు ఉన్న 150 మందికి కంటి ఆపరేషన్లు విజయవంతంగా పూర్తి చేసినట్లు చెప్పారు. టాస్క్ ద్వారా యువతకు శిక్షణ ఇచ్చి ఉపాధి, ఉద్యోగాలు కల్పించడం జరుగుతుందన్నారు. శంకరన్ నేత్రాలయ వైద్యులు డాక్టర్ శంకర్, డాక్టర్ ఆస్తా, రాజు, ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన రవాణా కల్పించడమే లక్ష్యం

శంషాబాద్ రూరల్, : మెరుగైన రవాణా సౌకర్యం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే ప్రకాషగౌడ్ అన్నారు. శంషాబాద్ మున్సిపాలిటీలోని పద్మావతి గార్డెన్ నుంచి నర్కూడ వరకు రూ.18 కోట్లతో చేపట్టే 100 ఫీట్ల బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పా టు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యంగా మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో అధిక నిధులు కే టాయిస్తోందని చెప్పారు. శంషాబాద్ సమీపంలోని అనేక పరిశ్రమలు ఉన్నాయని, వ్యాపార కార్యకలాపాలు



కొనసాగుతాయని చెప్పారు. ప్రభుత్వం ప్రతీ గ్రామానికి బీటీ, సీసీ రోడ్ల నిర్మాణం దిశగా చర్యలు తీసుకుంటోందని చెప్పారు. అలాగే ప్రతీ గ్రామానికి రోడ్డు, బస్సు సౌకర్యం కల్పిస్తామని, రామంజాపూర్ నుంచి శంషాబాద్ బస్టాండ్ వరకు రోడ్డు ఇరుకుగా ఉండడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, కొందరు ప్రాణాలు కోల్పోయారని, వంద ఫీట్ల రోడ్డుగా విస్తరిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ నీరటి తన్వీరాజు, వైస్ చైర్మన్ బండి గోపాల్‌యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకటేషగౌడ్, కౌన్సిలర్లు అశోక్, వెంకటేష్, జహంగీర్‌ఖాన్, నాయకులు పారేపల్లి శ్రీనివాసగౌడ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ వైభవానికి బీఆర్ఎస్ తహతహ

కరీంనగర్

తెలంగాణ మలి దశ ఉద్యమానికి శ్రీకారం చుట్టిన నాటి నుంచి రాష్ట్ర సాధన వరకు, ప్రభుత్వ ఏర్పాటులోనూ బీఆర్ఎస్ పార్టీకి, దాని అధినేత కేసీఆర్‌కు వెన్నుదన్నుగా ఉంటూ వస్తున్న కరీంనగర్ జిల్లాలో ఆ పార్టీ పునర్‌వైభవం సాధించాలని తహతహలాడుతోంది. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జరిగిన రెండు అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఉన్న 13 అసెంబ్లీ స్థానాల్లో ఒక్క స్థానాన్ని మినహా పన్నెండింటిలో విజయాన్ని సాధించి ఈ గడ్డ తన కంచుకోటగా చెప్పుకున్నది. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఊహించని విధంగా ఐదు స్థానాలకే పరిమితమైపోగా కాంగ్రెస్ ఎనిమిది స్థానాలను గెలుచుకున్నది. ఇటీవల జరిగిన పరిణామాల్లో జగిత్యాల శాసనసభ్యుడు కూడా బీఆర్‌ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరడంతో బీఆర్ఎస్ సంఖ్య నాలుగుకు పడిపోయింది. 2009 నవంబర్ 29న కేసీఆర్ సచ్చుడో...తెలంగాణ వచ్చుడో ఏదో ఒకటి తేల్చుకుంటానని ఆమరణ దీక్షా దివస్‌ను వినియోగించుకోవాలని ఆ పార్టీ వ్యూహరచన చేసింది. కేసీఆర్‌ను 2009 నవంబర్ 29న అరెస్టు చేసిన అల్గునూరు కేంద్రంగా దీక్షాదివస్‌ను నిర్వహించి భారీ బహిరంగ సభ జరుపాలని నిర్ణయించారు. 30వేల మందికి తగ్గకుండా ఈ సభకు జనం హాజరయ్యేలా చూడాలని పార్టీ సన్నాహాలు చేస్తోంది. పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఈ సమావేశానికి హాజరై ప్రసంగించనున్నారని సమాచారం. ఈ నెల 29 నుంచి డిసెంబర్ 9వరకు దీక్షా దివస్ కార్యక్రమాలను రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో నిర్వహించాలని పార్టీ నిర్ణయించింది. 11రోజులపాటు జరిగే దీక్షా దివస్ కార్యక్రమాలను సెంటిమెంట్ రగిల్చే విధంగా నిర్వహించాలని, ప్రభుత్వ వైఫల్యాలను అమలుకు నోచుకోని పథకాలను ప్రజలకు వివరించి తిరిగి ప్రజల్లో రాజకీయంగా బీఆర్ఎస్ సానుకూలవైఖరి పెంపొందించుకోవాలని ఆ పార్టీ నేతలు భావిస్తున్నారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు రానున్న నేపథ్యంలో బీఆర్ఎస్ సానుకూల వైఖరిని పెంచుకోవడం



నిరాహారదీక్షకు కరీంనగర్ నుంచి సిద్దిపేటకు తరలివెళ్లిన సందర్భాన్ని బీఆర్ఎస్ పార్టీ దీక్షా దివస్‌గా పాటిస్తున్నది. ఈ నెల 29న ఆ దీక్షా దివస్‌ను గుర్తు చేస్తూ బీఆర్ఎస్ కరీంనగర్ జిల్లాలో సెంటిమెంట్‌ను మరోసారి రగిల్చి ఈ ఉమ్మడి జిల్లాలో మళ్లీ తనపట్టును పెంచుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నది. 2001 ఏప్రిల్ 27న హైదరాబాద్‌లోని జలదృశ్యంలో టీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించింది. ఆ తర్వాత అదే సంవత్సరం మే 17న కరీంనగర్‌లో సింహగర్జన పేరిట భారీ బహిరంగ సభను ఏర్పాటు చేసి కేసీఆర్ మలిదశ ఉద్యమానికి శంఖం పూరించారు. ఆనాటి నుంచి తెలంగాణ ఉద్యమంలో ప్రతి కీలక ఘట్టంలోనూ కరీంనగర్ కీలకపాత్ర వహిస్తూ వచ్చింది. కేసీఆర్‌ను 2004లో ఆ తర్వాత 2006, 2008 పార్లమెంట్ ఉప ఎన్నికల్లో మూడుసార్లు కరీంనగర్ ఎంపీగా గెలిపించింది. తన సెంటిమెంట్ జిల్లాగా కేసీఆర్ ముఖ్యమంత్రిగా పలు పథకాలను కూడా ఇక్కడి నుంచే ప్రారంభించారు. అలాంటి చోట టీఆర్ఎస్ బీఆర్ఎస్‌గా మారిన తర్వాత చేదు ఫలితాలను చవిచూసింది.

కరీంనగర్‌లో ప్రతికూల పవనాలు వీస్తుండడం బీఆర్ఎస్ పార్టీ నేతలకు జీర్ణం కాని అంశంగా మారింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 11 మాసాలు అవుతున్నా ఆ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని భావిస్తున్న బీఆర్ఎస్ పార్టీ ఈ పరిస్థితులను ప్రజల్లోకి తీసుకవెళ్ళాలని నిర్ణయించింది. అధికార పార్టీ వైఫల్యాలపై రాజకీయ దాడి కొనసాగించి మళ్లీ ప్రజల్లో ఉద్యమ స్పూర్తిని నింపాలని అందుకు ఎంతైనా అవసరమని వారు భావిస్తున్నారు. స్థానిక సంస్థల్లో పట్టుసాధించడం ద్వారా వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి తిరుగులేని శక్తిగా ఎదుగాలని ఆ పార్టీ నేతలు కార్యాచరణ రూపొందించుకుంటున్నారు.

## సభా స్థలాన్ని పరిశీలించిన నాయకులు

తిమ్మాపూర్, తెలంగాణ ఉద్యమ సమయంలో దీక్ష నిర్వహిస్తున్న కేసీఆర్‌ను నవంబర్ 29న అలుగునూర్ వద్ద కేసీఆర్‌ను అరెస్టు చేసిన అలుగునూర్ వద్ద దీక్షా దీవస్ ఏర్పాటు చేస్తున్నట్లు మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తెలిపారు. బుధవారం అలుగునూర్‌లో నిర్వహించే దీక్షా దివస్ సభా స?లాన్ని, ఏర్పాట్లను గంగుల కమలాకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ వచ్చుడో, కేసీఆర్ సచ్చుడో అనే నినాదంతో బీఆర్ఎస్ ఆధినేత కేసీఆర్ చేసిన ఆమరణ దీక్షతోనే కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ఇచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తదితరులు హాజరుకానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎన్ పార్టీ జిల్లా అధ్యక్షులు జివి.రామకృష్ణారావు, మేయర్ సునీల్‌రావు, మాజీ ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, సుంకె రవిశంకర్, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 'సర్వే'త్రా నిరీక్షణ!

రంగారెడ్డి అర్బన్, : జిల్లాలో కొలతల సార్ల కొరత ఏర్పడింది. ఫలితంగా భూ సమస్యల పరిష్కారం కోసం వచ్చే దరఖాస్తుల సంఖ్య పేరుకుపోతుంది. సర్వే ల్యాండ్ రికార్డ్ విభాగంలో పెద్ద సంఖ్యలో పోస్టులు ఖాళీలు ఉన్నాయి. కీలకమైన సర్వేయర్లతో పాటు డిప్యూటీ సర్వేయర్ల కొరత తీవ్రంగా ఉంది. దీంతో సరిహద్దు పంచాయితీలు తెగడం లేదు. భూ వివాదాలు కొలిక్కిరావడం లేదు. భూ సర్వే కోసం రైతులు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. సర్వే కోసం రుసుము చెల్లించి కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. డబ్బులిచ్చిన వారి భూముల సర్వేకు మాత్రమే వెళ్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. జిల్లాలో మొత్తం 27 మండలాలు ఉండగా జిల్లా కేంద్రం మినహాయించి మండలానికి ఒకరు చొప్పున సర్వేయర్‌ను నియమించాల్సి ఉంది. 27 మండలాలకు 14 మంది సర్వేయర్లు, డిప్యూటీ సర్వేయర్లు ఉన్నారు. ఒక్కో సర్వేయర్‌కు రెండు మండలాలను అప్పగించారు. సర్వేయర్ల కొరత కారణంగా ఐకేపీలో పనిచేస్తున్న ముగ్గురిని



సర్వేయర్లుగా విధుల్లోకి తీసుకున్నారు. కందుకూరు, మంచాల, మొయినాబాద్ మండలాల్లో ఐకేపీలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను రెవెన్యూశాఖలోకి తీసుకున్నారు. ప్రస్తుతం ఈ మూడు మండలాల్లో సర్వేయర్లుగా పనిచేస్తున్నారు.

కొత్త నియామకాల్లేవ్..

మండల వ్యవస్థ ఏర్పాటు నుంచి ఇప్పటి వరకు కొత్తగా సర్వేయర్లను నియామకం చేపట్టక పోవడంతో సర్వే సమస్య తలెత్తుతోంది. చైన్‌మెన్లు, సర్వేర్లు, సీనియర్ సర్వేయర్లు, డిప్యూటీ సర్వేయర్లు, ఇనెస్పెక్టర్, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఉండాలి. గతంలో ప్రభుత్వ భూములు కొలిచేందుకు ప్రత్యేక సర్వేయర్లు ఉండేవారు. వారు రిటైర్డ్ కావడంతో కొత్తవారిని తీసుకోలేదు.

జిల్లాలోనే ఎందుకు ఇలా?

మేడ్చల్ జిల్లాలో 15 మండలాలు ఉంటే.. 18 మంది సర్వేయర్లు ఉన్నారు. హైదరాబాద్ జిల్లాలో కూడా 16 మండలాలకు గాను 19 మంది సర్వేయర్లు ఉన్నారు. కానీ.. రంగారెడ్డి జిల్లాలో మాత్రం 27 మండలాలకు 14 మంది సర్వేయర్లు ఉన్నారు. సర్వేయర్ల కొరత, తలెత్తుతున్న సమస్యలను ముందే గుర్తించి ప్రభుత్వానికి తగిన నివేదిక ఇవ్వాల్సిన జిల్లా స్థాయి అధికారులు ఎందుకు ప్రభుత్వానికి నివేదించటం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ఘర్షణకు దారి తీస్తున్న వివాదాలు

దశాబ్దకాలంగా గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో భూ క్రయ, విక్రయాలు పెరిగిపోయాయి. ధరణి పోర్టరల్ వచ్చిన తర్వాత దస్త్రాలు, భూ కొలతల్లో చాలా వ్యత్యాసాలు వస్తున్నాయి. కమతాల హద్దుల పక్కనే ఉన్న రైతుల మధ్య వివాదాలు ప్రారంభమై ఘర్షణలకు దారి తీస్తుంది. దీంతో సర్వే చేయాలంటూ రెవెన్యూ, భూ కొలతల శాఖ అధికారులకు దరఖాస్తులు చేసుకుంటున్నారు. ప్రభుత్వం నిర్ధేశించిన రుసుం చెల్లించి మీసేవ కేంద్రాల్లో దరఖాస్తులు చేసుకుంటున్నారు.

పెండింగ్‌లో వేల దరఖాస్తులు..

## రోడ్డుపైనే మురుగు

మొయినాబాద్ రూరల్,

: రోడ్డుపై మురుగు నీరు పారుతుండటంతో మండల పరిధిలోని హిమాయత్ నగర్ రోడ్డు అధ్వానంగా మారింది. పట్టించుకోవాల్సిన అధికారులు కనీసనం ఇటువైపు కన్నెత్తి చూడకపోవడంతో రోడ్డుపైనే మురుగు నిలుస్తోంది. దాంతో దోమలు, ఈగలు వ్యాపిస్తున్నాయి. రోగాలు ప్రబలే అవకాశం ఉ



ండటంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాగా, నిత్యం హిమాయత్ నగర్ గ్రామస్థులు, చిలుకూరు బాలాజీ దేవాలయానికి వెళ్లే భక్తులు ఈ రోడ్డు నుంచే వెళుతుంటారు. మురుగు నిలుస్తుండటంతో ఇబ్బందులు పడుతున్నారు. కుమ్మరి బస్తీ, ఇతర కాలనీల్లో మురుగు సక్రమంగా వెళ్లేందుకు హిమాయత్‌నగర్ ప్రధాన రోడ్డుపై కల్వర్టును ఏర్పాటుచేసి కుమ్మరి కుంటకు మళ్లించేవారు. అక్కడి నుంచి గండిపేట చెరువు బూరుకుంటలోకి మురుగు నీరు వెళ్లేలా చిన్న పిల్లకాలువ ఉండేది. అయితే, ప్రధాన రోడ్డుపై ఉన్న కల్వర్టులో కొందరు పెద్దపెద్ద రాళ్లు వేసి మూసివేశారు. దాంతో మురుగు నీరు కాలువలోకి వెళ్లకుండా తిరిగి మ్యాన్‌హోల్ ద్వారా రోడ్డుపైకి వస్తోంది. ఈ మురుగు నీటితో గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విష పురుగులు సంచరిస్తున్నాయని భయాందోళనకు గురౌతున్నారు. ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకోవాలని వాహనదారులు, గ్రామస్తులు కోరుతున్నారు.

బోరులో నుంచి మురుగు నీరు వస్తోంది

హిమాయత్ నగర్‌లో సాయిబాబా గుడి వద్ద మురుగు నీరు రోడ్డుపై పారుతున్నా అధికారులు కన్నెత్తి చూడడం లేదు. కల్వర్టు వద్ద మురుగు నీరు వెళ్లే పైపులో కొందరు రాళ్లను వేయడంతో నీరంతా అక్కడే నిలిచి పోతోంది. మా ఇంటి పరిసరాలు అస్తవ్యస్థంగా మారాయి. తాగునీటి బోరులో నుంచి మురుగు నీరు వస్తోంది. అధికారులు సమస్యను పరిష్కరించా

## పిల్లలకు ఇబ్బందులు రానీయొద్దు

పరిగి, : బాలసదనంలో చిన్నారులకు ఎలాంటి ఇబ్బందులు రానీవ్వొద్దని, వారికి అవసరమైన కనీస వసతులు అన్ని కల్పించాలని వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్‌జైన్ సూచించారు. బుధవారం ఆయన పరిగి బాలసదనాన్ని సందర్శించారు. అక్కడ నెలకొన్న సమస్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అంసపూర్తిగా ఉన్న భవనం గురించి ఆరా తీశారు. దాన్ని పూర్తి చేసేందుకు కావాల్సిన నిధులు సమకూరుస్తామని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అక్కడున్న సమస్యలను వెంటనే పరిష్కారిస్తామన్నారు. పిల్లలకు భోజనం కూడా నాణ్యతగా అందించాలని సూచించారు. బాలసదనంలో అందరూ తల్లిదండ్రులను కోల్పోయినవారే ఉంటారని, వారి పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.



కార్యక్రమంలో జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారిణి కృష్ణవేణి, తహసీల్దార్ ఆనంద్‌రావు, ఎంపీడీవో కరీం, సూపర్‌వైజర్లు నిర్మల తదితరులు పాల్గొనానరు.

బీసీ వసతి గృహాల్లో సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ ప్రతీక్‌జైన్‌కు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం.లాల్‌కృష్ణప్రసాద్ వినతిపత్రాన్ని అందజేశారు. వసతి గృహాల్లో కనీస వసతులు లేక విద్యార్థులు నానా ఇబ్బందులు పడుతున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. పరిగిలో బీసీ బాలుర, అంతారంలో బీసీ హాస్టల్ భవనాలు శిథిలావస్థలో ఉన్నాయన్నారు. కిటికిలు, తలుపులు లేక చలికి విద్యార్థులు గజగజ వణికిపోతున్నారని తెలిపారు. మరుగుదోడ్లు, మూత్రశాలలు కూడా శిథిలావస్థకు చేరుకున్నాయని తెలిపారు. వెంటనే కనీస మరమ్మతులు చేయించాలని కలెక్టర్‌ను కోరగా, ఆయన సూనుకూలంగా స్పందించారని తెలిలిపారు.

## భానుడి రహస్యాల కోసం ప్రోబా 3 ప్రయోగం

భానుడి రహస్యాలు తెలుసుకోవడానికి సిద్ధమైన ఇస్రో ఈనెల 4న ప్రోబా–3 మిషన్ ప్రయోగం చేయనుంది. భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ మరోసారి చరిత్ర సృష్టించేందుకు రెడీ అయ్యింది అనే చెప్పవచ్చు. భానుడి రహస్యాలను ఛేదించేందుకు సిద్ధమైంది అని కూడా చెప్పవచ్చు. గతంలో ఆదిత్య ఎల్–1 మిషన్‌ను చేపట్టిన ఇస్రో తాజాగా.. ప్రోబా–3 మిషన్ ప్రయోగించబోతున్నది. వివిధ దేశాలకు చెందిన శాస్త్రవేత్తలు ఈ ప్రయోగంలో భాగస్వాములయ్యారు. మిషన్ ప్రయోగం బాధ్యతలను ఇస్రో తీసుకుంటుండగా.. శాటిలైట్‌ను నింగిలోకి ఇస్రో విజయవంతమైన రాకెట్ పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికిల్ తీసుకెళ్లనున్నది. యూరోపియన్ స్పేస్ ఏజెన్సీప్రోబా–3 మిషన్‌ను డిసెంబర్ 4న ఏపీలోని శ్రీహరికోట స్పేస్‌పోర్ట్ నుంచి ప్రయోగించనున్నట్లు ఇస్రో వెల్లడించింది. ఇస్రో వాణిజ్య విభాగం న్యూస్పేస్ ఇండియా లిమిటెడ్ సహకారంతో ప్రోబా–3ని ప్రయోగించబోతున్నారు.

## వృత్తి శిక్షణ తరగతులు ప్రారంభం

గోదావరిఖని, ఆర్‌జీ-1 ఏరియా సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతులు, మహిళలకు సామాజిక భాధ్యత, స్వయం ఉపాధి కల్పనలో భాగంగా బుధవారం వృత్తి శిక్షణ కేంద్రాలను నెలకొల్పారు. ఈ కార్యక్రమాన్ని సేవా అధ్యక్షురాలు అనిత లలిత్‌కుమార్, ఆర్‌జీ-1 జీఎం లలిత్ కుమా ర్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభిం చారు. టైలరింగ్, మగ్గం వర్క్స్, బ్యూటీషి యన్, ఫ్యాషన్ డిజైనింగ్ తదితర 15 వృత్తి శిక్షణ కేంద్రాలను ప్రారంభించారు. అలాగే గత సంవత్సరం వృత్తి శిక్షణ పరీక్షల్లో ఉత్తీ ర్ణత సాధించిన 18మంది అభ్యర్థులకు సర్టి ఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా అని త మాట్లడుతూ ప్రస్తుత సమాజానికి అను గుణంగా ప్రతి ఒక్కరు తమ కాళ్ల మీదా తాము



నిలబడానికి వివిధ వొకేషనల్ ట్రైనింగ్ పొందుతున్నారని, సమాజంలో వివిధ ఫ్యాషన్‌తో కూడిన డిజైన్లు కొనుగో లు చేయడానికి ఖర్చుకు వెనుకాడటం లేద న్నారు. ప్యాషన్‌తో కూడిన కుట్లు అల్లికలు, మగ్గంవర్క్స్, అందంగా అలంకరించడానికి బ్యూటీషియన్‌లాంటి వాటికి ఎక్కువ ప్రా ధాన్యం ఇస్తున్నారన్నారు. ఇటువంటి వాటి లో శిక్షణ ఇచ్చేందుకు సింగరేణి సంస్థ ఖర్చుకు వెనుకాడడం లేదన్నారు. మార్కెట్ కు అనుగుణంగా వివిధ శిక్షణలు పొందా లని, ప్రతిఒక్కరు శ్రద్ధతో మెళకువలు నేర్చు కొని ప్రావీణ్యం సాధించి సొంతంగా యూ నిట్స్ నెలకొల్పుకొని స్వయంఉపాధి పొందా లని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ డిప్యూటీ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, సీఎంఓ ఐఏ ప్రతినిధి శ్రావణ్ కుమార్, ఎస్‌ఓటూ జీఎం గోపాల్ సింగ్, డీజీఎం(పర్సనల్) డీ కిరణ్ బాబు, హన్మంతరావు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్, సేవా సమితి సెక్రెటరీ శిరీష, బీనా సింగ్, లేడీస్ క్లబ్ సెక్రెటరీ చిలుక లక్ష్మి, సభ్యులు రశ్మిసింగ్, కళ్యాణి, మేడి తిరుపతి, శిక్షకులు పాల్గొన్నారు.

## బడ్జెట్‌లో నిధులు కేటాయించడం లేదు..

కళ్యాణ్‌నగర్, :, ఎస్సీ, ఎస్టీలకు ప్రభుత్వం బడ్జెట్ లో నిధులు కేటాయించడం లేదని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు వట్ల మూరి కృష్ణ స్వరూప్ అన్నా రు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ నిధులను గత ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం దారి మళ్లిస్తున్నాయన్నారు. ఇందిరమ్మ రాజ్యం అని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ఒక్క రూపాయి కూడా నిధులు మళ్లిం చలేదని, లోన్లు మంజూరుచేయక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.



ఎస్సీ, ఎస్టీ ఉప కమిషన్‌ను ఎందుకు ఏర్పాటు చేయలేదని ఆయన ప్రభుతాన్ని ప్రశ్నించారు. ప్రతి ఏడాది ఎస్సీ, ఎస్టీలకు రూ. 12500 కోట్లు కేటాయించాల్సి ఉండగా 2004 నుంచి ఇప్పటి వరకు నిధులు రాలేదని, ఆ నిధులు ఎటు వెళ్లాయని ఆయన ప్రశ్నించారు. సింగరేణిని కూడా కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం కలిసి అంబానీ, అదానీలకు కట్టబెట్టడానికి కుట్రలు చేస్తున్నాయని, భవిష్యత్‌లో సింగరేణి కనుమరుగయ్యే ప్రమాదం ఉందని, సంస్థలపై ప్రత్యక్ష, పరోక్షంగా ఆధారపడిన 5లక్షల మంది రోడ్డున పడుతారన్నారు. అంబాని, అదానీలకు అప్పగిస్తే భవిష్యత్‌లో కార్మికులు ప్రశ్నిం చే స్థాయిని కూడా కోల్పోతారన్నారు. ఈనెల 30న హైదరాబాద్ బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఎస్సీ వర్గీకర ణ, క్రిమిలేయర్‌కువ్యతిరేకంగా జరిగే సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావే శంలో నాయకులు నీరటి శంకర్, రాంచందర్, ఈశ్వ ర్, జలపతి, రాజ్‌కుమార్, రాజేష్ పాల్గొన్నారు.

## అక్రమ నల్లా కనెక్షన్లు.. ఏడుగురిపై కేసు

శంషాబాద్ రూరల్, : అక్రమ నల్లా కలెక్షన్ కలిగిన ఏడుగురిపై కేసు నమోదు చేసిన ఘటన ఆర్జీఐఏ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై మహ్మద్ అర్షద్ అలీ కథనం మేరకు.. శంషాబాద్ పట్టణంలోని కుమ్మరి బస్తీకి చెందిన బి.రవి, బి.కృష్ణ, బి.కుమార్, బి.అంజయ్య, మహబూబ్ బీ, కె.బాల్‌రాజ్, టి.భాస్కర్‌లు మిషన్ భగీరథ పథకంలో భాగంగా ఇంటింటికీ నల్లా కనెక్షన్ తీసుకున్నారు. అయితే, వీరంతా రెండు నల్లాలతో పాటు బోరు మోటర్లతో నీళ్లను అక్రమంగా వాడుకుంటున్నారు. గతంలో హెచ్‌ఎండబ్ల్యూఎస్ అధికారులు పలుమార్లు హెచ్చరించినా వినలేదు. ఈ నెల 26న అకస్మిక తనిఖీలు నిర్వహించగా.. నల్లాలకు బోరు మోటర్ పెట్టడం, ఒక కనెక్షన్ తీసుకుని రెండు నల్లాలు వాటడం.. ఒక నల్లా బిల్లు మాత్రమే చెల్లిస్తున్నట్లు గుర్తించిన హెచ్‌ఎండబ్ల్యూఎస్ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# వంద శాతం ఉత్తీర్ణత లక్ష్యం

సిరిసిల్ల,

ప్రభుత్వ పాఠశాలల్లో పదోతరగతి వార్షిక పరీక్షల్లో మెరుగైన ఫలితాల సా?ధించేందుకు జిల్లా విద్యాశాఖ పక్కా ప్రణాళికతో ముందుకుసాగుతోంది. ఈ విద్యాసంవత్సరం వంద శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా విద్యార్థుల సామర్థ్యాలను పెంచేందుకు ప్రత్యేక తరగతులు ప్రారంభించింది. గత విద్యా సంవత్సరం 2023 - 24లో 98.27 శాతంతో రాష్ట్రంలో రాజన్న సిరిసిల్ల జిల్లా మూడో స్థానంలో నిలిచింది. ఈ సారి ప్రథమ స్థానంలో నిలిచేందుకు విద్యార్థులకు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం సాయంత్రం 4.15 గంటల నుంచి 5.15 వరకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. డిసెంబరులో సిలబస్ పూర్తయిన తరువాత ఉదయం 8 గంటల నుంచి 9 వరకు తరగతులు నిర్వహించనున్నారు. విద్యార్థులు ఉదయం, సాయంత్రం వేళల్లో అల్పాహారం విషయంలో ఇబ్బందులు పడే పరిస్థితి నెలకొంది. గతంలో అల్పాహారం అందించడానికి ప్రభుత్వంతోపాటు దాతలు కూడా ముందుకు వచ్చే వారు. ఈ సారి ప్రభుత్వం అల్పాహారంపై స్పష్టత ఇవ్వలేదు. దీంతో విద్యార్థులు అర్థాకలితో చదువుకుంటున్నారు. మధ్యాహ్నం భోజనం తర్వాత తిరిగి పాఠశాల పూర్తయిన 5.15 గంటల వరకు ప్రత్యేక తరగతుల్లో విద్యార్థులు ఉంటున్నారు. తిరిగి ఇంటికి వెళ్లే వరకు భోజనం చేయని పరిస్థితుల్లో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. అల్పాహారం విషయంలో దాతల సహాయం కోసం ఎదురు చూసే పరిస్థితి నెలకొంది. గ్రామీణ ప్రాంతాల నుంచి సిరిసిల్ల జిల్లా కేంద్రానికి, మండల కేంద్రాలకు వచ్చే పదోతరగతి విద్యార్థులు ప్రత్యేక తరగతుల కోసం ఉదయం 7 గంటలకే ఇంటి నుంచి పాఠశాలకు



బయల్దేరాల్సి ఉంటుంది. దీంతో సరైన పౌష్టికాహారం అందక ఏకాగ్రత విషయంలో ఇబ్బందులు పడుతున్నారు.

జిల్లాలో పది పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు

జిల్లాలో జిల్లా పరిషత్, ప్రభుత్వ, మోడల్, కేజీబీవీ పాఠశాలలకు సంబంధించి పదోతరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు 6918 మంది ఉన్నారు. వీరిలో బాలురు 3186 మంది, బాలికలు 3732 మంది ఉన్నారు. జడ్పీ ఉన్నత పాఠశాలల్లో 3045 మంది విద్యార్థులు ఉండగా బాలురు 1685 మంది, బాలికలు 1368 మంది, మోడల్ స్కూల్‌లలో 593 మంది ఉండగా బాలురు 287 మంది, బాలికలు 306 మంది, మైనార్టీ వెల్ఫేర్ పాఠశాలలో 74 మంది ఉండగా బాలురు 29 మంది, బాలికలు 45 మంది, బీసీ రెసిడెన్షియల్‌లో 264 మంది ఉండగా బాలురు 122 మంది, బాలికలు 142 మంది, ఏకలవ్య రెసిడెన్షియల్‌లో 106 మంది బాలురు 41 మంది, బాలికలు 65 మంది, ట్రైబల్ వెల్ఫేర్‌లో 143 మంది ఉండగా బాలికలు 143 మంది, సోషల్ వెల్ఫేర్‌లో 520 మంది ఉండగా బాలురు 153 మంది, బాలికలు 367 మంది, కేజీబీవీలో 508 మంది, తెలంగాణ రెసిడెన్షియల్‌లో 74 మంది బాలురు ఒక్కరు, బాలికలు 73 మంది, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 117 మందిలో బాలురు 67 మంది, బాలికలు 50 మంది, ప్రైవేటు పాఠశాలల్లో 1466 మంది బాలురు 798 మంది, బాలికలు 668 మంది, ఎయిడెడ్ పాఠశాలల్లో ఎనిమిది మంది ఉన్నారు.


జిల్లాలో మెరుగైన ఫలితాలు

జిల్లాలో పది వార్షిక పరీక్షల్లో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధిస్తున్నారు. గత విద్యా సంవత్సరం 6470 మంది పరీక్షలకు హాజరవగా 6358 మంది ఉత్తీర్ణులయ్యారు. రాష్ట్రంలో మూడో స్థానంలో నిలిచారు. ఈసారి జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపే విధంగా ప్రణాళికతో విద్యాశాఖ ముందుకెళ్తోంది.

# కొలువుల దందా..

కోల్‌సిటీ,

రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో కొందరు దళారులు ఉద్యోగాలు పెట్టిస్తామంటూ దందాను సాగిస్తున్నారు. సింగరేణి, ఎన్టీపీసీ, మున్సిపల్ కార్పొరేషన్‌లలో పనులు పెట్టిస్తామంటూ కోట్ల రూపాయలు అమాయకుల నుంచి వసూలు చేశారు. పరిస్థితులు తారుమారై పనులు కాకపోవడంతో తీసుకున్న డబ్బులు వాపసు



ఇవ్వకుండా కల్లబొల్లి మాటలు చెప్పి కాలయాపన చేస్తున్నారు. లక్షల రూపాయలు వడ్డీలకు తెచ్చి దళారులకు ఇచ్చిన బాధితులు మోసపోయామని తెలిసి తలలు పట్టుకుంటున్నారు. ఒక్కొక్కరుగా బయటకు వస్తున్న బాధితులు కొందరు దళారులను నిలదీస్తుంటే.. మరికొందరు పోలీసులను ఆశ్రయిస్తున్నారు. వారం రోజులుగా ఇలాంటి వరుస ఘటనలు పారిశ్రామిక ప్రాంతంలో చర్చనీయాంశం అవుతున్నాయి.

వరంగా మారిన మెడికల్ అన్‌ఫిట్లు..

రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో సింగరేణిలో మెడికల్ అన్‌ఫిట్లు దళారులకు వరంగా మారాయి. ప్రధాన కార్మిక సంఘాల నాయకులు, వైద్యులు, చోటామోటా ట్రేడ్ యూనియన్ నాయకులు వసూళ్లకు ఏజెంట్లను పెట్టుకున్నారు. మెడికల్ బోర్డుకు దరఖాస్తు చేసుకున్న వారి జాబితాను పట్టుకుని ఇళ్ల చుట్టూ తిరిగి బేరాలాడుకుంటున్నారు. సింగరేణిలో పని చేసిన ఒక కీలక మెడికల్ అధికారితో సంబంధాలున్నాయని దళారులు చెప్పుకుంటూ కోట్ల రూపాయలు వసూలు చేశారు. ట్రేడ్ యూనియన్ నాయకులు ప్రతి బోర్డులో తమ కోటా ఉంటుందంటూ నమ్మిస్తూ కోట్లు గడించారు. నడవలేని స్థితిలో ఉన్నవారు, గుండె జబ్బులు ఉన్నవారు, బైపాస్ సర్జరీలు అయినవారు సైతం మెడికల్ అన్‌ఫిట్లు కావాలంటే డబ్బులు ఇవ్వాలంటూ నమ్మించారు. గతంలో సగానికి పైగా అర్హులను అన్‌ఫిట్లు చేశారు. దీన్ని కూడా తమ ఖాతాల్లో వేసుకుని తామే అన్‌ఫిట్లు చేయించామంటూ బాధితుల నుంచి డబ్బులు గుంజారు. అన్‌ఫిట్ కాని వారికి పనికాలేదని, మరో బోర్డులో చేయిస్తామంటూ నమ్మిస్తూ కాలయాపన చేస్తున్నారు. మెడికల్ బోర్డులో బ్రోకర్లుగా మారిన సాధారణ కార్మికులు కొందరు అనతికాలంలోనే కోట్లు కూడగట్టారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో మెడికల్ బోర్డులో పరిస్థితులు మారాయి. దీంతో అర్హులనే అన్‌ఫిట్ చేయడంతో మోసగాళ్లకు చెక్ పడింది. పైరవీకారులకు డబ్బులు ఇచ్చిన కార్మికులు అన్‌ఫిట్ కావడం లేదు. వరుసగా మెడికల్ బోర్డుల్లో ఈ పరిస్థితి ఎదురవడంతో బాధితులు పైరవీకారులను నిలదీస్తున్నారు. నేరుగా ఠాణాలను ఆశ్రయిస్తున్నారు. నాలుగు రోజుల క్రితం గోదావరిఖనిలో ఒక ప్రధాన జాతీయ కార్మిక సంఘం అగ్ర నాయకున్ని ఆ సంఘంలో సాంస్కృతిక విభాగంలో కీలకంగా పనిచేస్తున్న కార్మికుడు నిలదీశాడు. తనను మెడికల్ అన్‌ఫిట్ చేయిస్తానని రూ.4లక్షలు తీసుకుని మోసం చేశావని, డబ్బులు తిరిగి ఇవ్వాలంటూ కారుకు అడ్డంగా పడుకున్నాడు. కార్యాలయం ముందటనే ఆ యూనియన్ అనుబంధ సంఘాల నాయకులు చూస్తుండగా ఈ ఘటన జరగడంతో సదరు నాయకుడు ఖంగుతిన్నాడు. ఇప్పటికే సదరు నాయకుడు గోదావరిఖని, శ్రీరాంపూర్‌లలో గనుల స్థాయి అధికారులను మధ్యవర్తులుగా పెట్టుకుని కోట్లు దండుకున్నట్టు ఆరోపణలున్నాయి. రామగుండం డివిజన్-1లోని ఒక పెద్ద గనికి సంబంధించే ఐదుగురు బాధితులు సదరు నాయకుడి మధ్యవర్తికి డబ్బులు ఇచ్చి లబోదిబోమంటున్నారు. యూనియన్ కార్యాలయం ముందే ఈ ఘటన జరుగడంతో తెల్లవారే సదరు బాధితున్ని రాజీ చేసుకున్నట్టు తెలుస్తోంది. మరో ఇద్దరు కార్మిక నాయకులపై సైతం బాధితులు పోలీసులను ఆశ్రయించినట్టు తెలిసింది.

ఎన్టీపీసీ, కార్పొరేషన్‌లలోనూ అదే తంతు..

ఆర్‌ఎఫ్‌సీఎల్‌లో కొలువుల పేర రూ.30కోట్ల దందా జరిగి ముగ్గురు కార్మికులు మరణించినా ఇక్కడి ఉద్యోగాల దందా ఆగడం లేదు. ప్రస్తుత పాలకవర్గంలో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లో పనులు పెట్టిస్తామని పలువురు కార్పొరేటర్లు, కార్మిక నాయకులు, ఉద్యోగులు, పలువురు నాయకులు పెద్దఎత్తున డబ్బులు దండుకున్నారు. పనులు కాకపోగా ఉన్న పనులు ఊడిపోయాయి. ఆరు నెలలు పని చేసిన కాలానికి కూడా జీతాలు రాని పరిస్థితి. రేపుమాపు అంటూ కొందరు కార్మిక నాయకులు కాలయాపన చేస్తున్నారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లో ఆర్థిక పరిస్థితి దృష్ట్యా కొత్తగా పనులు పెట్టుకునేది లేదని ఉన్నతాధికారులు కరాఖండిగా చెప్పారు. ఒక ప్రజాప్రతినిధికి కార్పొరేషన్ కింది స్థాయి ఉద్యోగులే మధ్యవర్తులుగా ఉండి మూడేళ్ల క్రితం రూ.4లక్షలు ఇవ్వడంతో ఆ డబ్బులు తిరిగి ఇవ్వకపోవడంతో పోలీసులను ఆశ్రయించారు. మరో ప్రజాప్రతినిధి డబ్బులు ఇవ్వకపోవడంతో పోలీసులను ఆశ్రయించగా సదరు ప్రజాప్రతినిధి మరి కొందరు పేర్లు చెప్పడంతో పోలీసులు తీవ్రంగా మందలించినట్టు తెలుస్తోంది. దీంతో 75శాతం సొమ్ము వాపసు ఇచ్చారు. ఇలా ఒక కార్పొరేషన్‌లోనే 20మందికిపైగా బాధితులు ఉన్నట్టు పోలీస్ వర్గాలే పేర్కొంటున్నారు. ఇక ఎన్టీపీసీలో తెలంగాణ పవర్ ప్లాంట్‌లో ఉద్యోగాలు అంటూ లక్షల రూపాయలు వసూలు చేశారు. లోకేషన్ల పేరు చెప్పి కొందరు కాంట్రాక్టర్లు మధ్యవర్తులను పెట్టి ఉద్యోగానికి రూ.3లక్షలు అంటూ రేట్లు పెట్టి దండుకున్నారు. కొత్త లొకేషన్‌లలో మూడు నాలుగు పనులు ఉంటే పది ఇరవై మంది వద్ద వసూళ్లకు పాల్పడ్డారు. పనుల వద్దకు వెళ్లే సరికి పరిస్థితులు మారిపోయాయి. రేపు మాపు అంటూ కాలయాపన చేస్తూ తప్పించుకుంటున్నారు. దీంతో బాధితులు పోలీసులను ఆశ్రయిస్తున్నారు.

కేసులు వద్దు... డబ్బులు ఇప్పించండి..

ఉద్యోగాల పేరుతో మోసపోయిన బాధితులు పోలీసులను ఆశ్రయిస్తూనే తమ వద్ద డబ్బులు తీసుకున్న వారి నుంచి డబ్బులు ఇప్పించాలని, కేసులు వద్దంటూ పోలీసులను కోరుతున్నారు. కేసులు పెడితే స్టేషన్ బెయిల్ తీసుకుని డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారని పేర్కొంటున్నారు.

## గ్రంథాలయాల ఆధునికీకరణకు చర్యలు

సుల్తానాబాద్, జిల్లాలోని గ్రంథాలయాల ఆధు నికీకరణకు కృషి చేస్తామని, అందుకు తగిన ప్రణాళికలు రూపొందిస్తున్నామని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్యగౌడ్ అన్నారు. మండలంలోని గర్రెపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన లైబ్రరీని సుల్తానా బాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్‌రావుతో కలిసి ఆయన బుధవా రం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి శ్రీదర్‌బాబు, ఎమ్మెల్యేల సహకారం ప్రోత్సాహంతో జిల్లాలోని అన్ని లైబ్రరీలను ఆదునికీకరి స్తామన్నారు. యువతకు ముఖ్యంగా నిరుద్యోగులకు పోటీ పరీక్షలకు



అవసర మైన పుస్తకాలను అందుబాటులో ఉంచుతామన్నారు. లైబ్రరీల్లోని పుస్తకాలను డిజిటలైజ్ చేసేందుకు చర్యలు తీసుకుంటామని, పాఠకులకు తగిన వసతి సౌకర్యాలు కల్పిస్తామన్నారు. అన్ని లైబ్రరీలకు స్వంత భవనాలు నిర్మించాలనే ఆలోచన ఉందని, ముందుగా జిల్లాకేంద్రంలో స్వంత భవన నిర్మాణం చేపడు తామని, ఆరు కోట్ల రూపాయలతో భవన సముదాయం నిర్మించేందుకు ప్రతి పాదనలు సిద్ధం చేశామన్నారు. జిల్లాలో సుల్తానాబాద్, మంథనిల్లో మాత్రమే స్వంత భవనాలున్నాయని తెలిపారు. జిల్లా గ్రంథాలయ సంస్థకు మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల నుంచి దాదాపు నాలుగు కోట్ల లైబ్రరీ సెస్ నిధులు రావాల్సి ఉందని, వాటి వసూలుకు కృషి చేస్తూ వసతులు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఎంపీటీసీలు సత్యనారాయణరావు, బొల్లం లక్ష్మణ్, పులి వెంకటేశంగౌడ్, సింగిల్‌విండో మాజీ చైర్మన్ కల్లెపల్లి జానీ, మాదాసు వెంకన్న పటేల్, ఎంపీడీవో దివ్యదర్శన్‌రావు, సహకార సంఘం వైస్‌చైర్మన్ దీకొండ శ్రీనివాస్, చక్రపాణి పాల్గొన్నారు.

# పెద్దకల్వలలో నిరుద్యోగ విజయోత్సవ సభ



పెద్దపల్లి, ఌ

: పెద్దపల్లిలో డిసెంబర్ 4న యువతతో జరగనున్న విజయోత్సవ సభ పెద్దకల్వలలోని కలెక్టరేట్ ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో జరుగుతుందని కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో సభ నిర్వహణకు పెద్దకల్వలలోని కలెక్టరేట్ ఎదురుగా ఉన్న ఖాళీ స్థలా న్ని బుధవారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావుతో కలిసి కలెక్టర్ కోయ శ్రీహర్ష పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ ముఖ్యమంత్రి సభ నేపథ్యంలో స్థలాన్ని శుభ్రం చేయాలని, గురువారం ఉదయం స్టేజ్ ఏర్పాటు కోసం హైదరాబాద్ నుంచి బృందం వస్తుందన్నారు. డిసెంబర్ 4న జిల్లాలో యువతతో విజయోత్సవ సభ జరగనుందన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింత కుంట విజయరమణారావు మాట్లాడుతూ విజయోత్సవ సభకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరుకానున్నారని, సభలో గ్రూప్-4, ఇతర పోటీ పరీక్షల్లో ఎంపికైన 9 వేల మంది అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రాలను పంపిణీ చేస్తారని తెలిపా రు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో సభ నిర్వహణకు పెద్దకల్వలలోని ఖాళీస్థ లాన్ని ఎంపిక చేశామన్నారు. జిల్లాలో ఉన్నతాధికారులు అప్రమత్తంగా ఉంటూ ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేసేందుకు పక్కా ఏర్పాట్లు చేయాలని కలె క్టర్ సూచించారు. పెద్దపల్లి ఆర్డీవో బీ గంగయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, తహసీల్దార్ రాజ్‌కుమార్, ఈఈ ఆర్‌అండ్‌బీ భావ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల నోరునొక్కి.. ఫోన్లపై నిఘా వేసి: యాపిల్ అనుకున్నంత స్వీట్ కాదా..

ప్రైవసీ విషయంలో టెక్ దిగ్గజం యాపిల్ పరికరాలకు మంచి పేరుంది. అలాంటి సంస్థ ఉద్యోగుల వ్యక్తిగత పరికరాలపై మాత్రం చట్టవిరుద్ధంగా నిఘా వేస్తోందని ఓ ఉద్యోగి ఫిర్యాదు చేశాడు. అంతేకాదు.. ఐక్లౌడ్‌ను వాడి.. ఉద్యోగులు వేతన, పని వాతావరణం వివరాలు ఎక్కడా చర్చించకుండా అడ్డుకొంటున్నట్లు ఆరోపించారు. ఆదివారం అమర్ భక్త అనే ఉద్యోగి కాలిఫోర్నియాలో కంపెనీపై కేసు దాఖలు చేశాడు. కంపెనీ ఉద్యోగుల ఫోన్లు ఇతర పరికరాల్లో సాఫ్ట్‌వేర్‌ను ఇన్‌స్టాల్ చేయిస్తోందని ఆరోపించాడు. అది ఉద్యోగుల ఈమెయిల్, ఫోటో లైబ్రరీ, హెల్త్, స్మార్ట్ హోమ్ డేటా సహా వ్యక్తిగత వివరాలను యాక్సెస్ చేస్తోందని పేర్కొన్నాడు. ఇది చాలదన్నట్లు యాపిల్ గోప్యత విధానాల్లో నిబంధనలు కూడా అమలుచేస్తోందని అమర్ ఆరోపించారు. వీటి కారణంగా ఉద్యోగి మీడియాతో సహా ఎక్కడా తమ పని వాతావరణం గురించి చర్చించకూడదు.



అమర్ భక్త 2020 నుంచి యాపిల్ కంపెనీలో పనిచేస్తున్నాడు. తన పని గురించి పాడ్‌కాస్ట్‌ల్లో మాట్లాడకూడదని కంపెనీ ఆంక్షలు విధించినట్లు పేర్కొన్నాడు. లింక్డ్ఇన్ ప్రొఫైల్ నుంచి తన పనికి సంబంధించిన సమాచారం తొలగించాలని నిబంధనలు విధించినట్లు ఆరోపించాడు. యాపిల్ నిఘా పాలసీలు కఠినంగా ఉంటాయని.. అవి చట్ట విరుద్ధమైనవని వివరించాడు. ఉద్యోగి విజిల్‌బ్లోయింగ్, పోటీతత్వం వంటి అంశాలను ఇది పూర్తిగా నిర్లక్ష్యం చేస్తాయన్నారు.

దీనిపై యాపిల్ ప్రతినిధి స్పందిస్తూ.. ఆ దావాలోని అంశాల్లో వాస్తవాలు లేవని పేర్కొంది. ఏటా మా ఉద్యోగులకు వారి హక్కులపై శిక్షణ కూడా ఇస్తామని వెల్లడించింది. "మేము ప్రపంచంలోనే అత్యున్నతమైన ఉత్పత్తులు, సేవలు అందించడంపై దృష్టిపెట్టాము. మా వినియోగదారుల కోసం ఉద్యోగులు సిద్ధం చేసే సృజనాత్మక అంశాలను కాపాడుకుంటామన్నారు.

తాజాగా అమర్ తరఫున లాయర్లే.. జూన్‌లో మరో ఇద్దరు మహిళల పక్షాన యాపిల్‌పై పిటిషన్లు వేశారు. టెక్ దిగ్గజం వద్ద ఇంజినీరింగ్, మార్కెటింగ్, కేర్ డిజైన్‌లలో పనిచేసే మహిళా ఉద్యోగులకు వ్యవస్థీకృతంగా తక్కువ వేతనాలు చెల్లిస్తున్నారని నాడు దానిలో పేర్కొన్నారు. దానిని కూడా యాపిల్ తోసిపుచ్చింది. తాము సమానవేతనం ఇస్తున్నట్లు వివరణ ఇచ్చింది. ఈ కేసులకు అదనంగా మరో మూడు దావాలను కూడా యాపిల్ ఎదుర్కొంటోంది.

# మస్క్‌కు మళ్లీ కోర్టు షాక్.. 55.8 బిలియన్ డాలర్ల ప్యాకేజీకి నో..

: ప్రపంచ కుబేరుడు, టెస్లా, ఎక్స్ సంస్థల అధినేత ఎలాన్ మస్క్‌కు వేతన ప్యాకేజీ అంశంలో మళ్లీ చుక్కెదురైంది. ఆయనకు 55.8 బిలియన్ డాలర్ల ప్యాకేజీని తిరస్కరిస్తూ గతంలో ఇచ్చిన తీర్పును డెలవేర్ కోర్టు తాజాగా సమర్థించుకుంది. షేర్‌హోల్డర్ ఓట్ల ద్వారా డీల్‌ను ముందుకుతీసుకెళ్లాలని టెస్లా చేసిన ప్రయత్నాన్ని న్యాయస్థానం తిరస్కరించింది. మస్క్ )కు అంత ప్యాకేజీ ఇస్తే వాటాదారులకు అన్యాయం చేసినట్లేనని కోర్టు మరోసారి అభిప్రాయం వ్యక్తంచేసింది.




ఏంటీ కేసు వివాదం..?

ఎలాన్ మస్క్ 2018లో అన్నిరకాల ప్రయోజనాలు కలిపి 55.8 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.4.5 లక్షల కోట్లు) వార్షిక వేతనం అందుకున్నారు. కార్పొరేట్ చరిత్రలో ఇదే అత్యధిక పారితోషికం. దీంతో ఆయన ప్రపంచ కుబేరుల్లో ఒకడిగా నిలిచారు. అయితే, మస్క్‌కు అధికంగా చెల్లించారంటూ వాటాదారుల్లో ఒకరైన రిచర్డ్ టోర్నెట్టా.. డెలవేర్ కోర్టును ఆశ్రయించారు. ఇంత వేతనం ఇవ్వడం కార్పొరేట్ ఆస్తులను వృథా చేయడమే అవుతుందని తన పిటిషన్‌లో పేర్కొన్నారు. అంతేగాక, మస్క్ కంపెనీ డైరెక్టర్లపై నియంతృత్వ ధోరణిలో వ్యవహరిస్తున్నారని, తనకు నచ్చిన ప్యాకేజీకి ఆమోదించాలని ఆదేశిస్తున్నారని ఆరోపించారు. ఆయన వల్ల తాము స్వతంత్రంగా పని చేయలేకపోతున్నామని తెలిపారు.

యుద్ధాలు.. ఆయుధ కంపెనీలకు సిరులు

దీనిపై గతంలో విచారణ జరిపిన డెలవేర్ కోర్టు.. మస్క్ (%uవంశ్రీఖ జజూ జుశ్రీశీఅ వీబం౧%) వేతన ప్యాకేజీని నిర్ణయించడంలో తప్పు జరిగిందని తేల్చింది. అంత ప్యాకేజీకి ఆయన అనర్హుడని స్పష్టం చేసింది. ఆ భారీ వేతనాన్ని వదులుకోవాలంటూ ఈ ఏడాది జనవరిలో తీర్పు వెలువరించింది. అయితే, కోర్టు తీర్పునకు వ్యతిరేకంగా ఈ ఏడాది జూన్‌లో టెస్లా వార్షిక సమావేశంలో ప్యాకేజీపై నిర్ణయం తీసుకున్నారు. వాటాదారులకు ఓటింగ్ నిర్వహించి మస్క్‌కు 55.8 బిలియన్ డాలర్ల వేతన ప్యాకేజీని మళ్లీ ఆమోదించారు.

ఈ ఓటింగ్‌ను పరిగణనలోకి తీసుకొని ప్యాకేజీపై తీర్పును సవరించాలని కోరుతూ మస్క్ మళ్లీ డెలవేర్ కోర్టును ఆశ్రయించారు. దీనిపై తాజాగా విచారణ జరిపిన న్యాయస్థానం ఈ పిటిషన్‌ను తోసిపుచ్చింది. అంత ప్యాకేజీ ఇవ్వడం వల్ల వాటాదారులకు అన్యాయం జరిగినట్లే అని మరోసారి అభిప్రాయపడింది. అంతేకాదు, దీనిపై మస్క్‌కు 345 మిలియన్ డాలర్ల అటార్నీ ఫీజులను విధిస్తున్నట్లు ప్రకటించింది.

మస్క్ స్పందన ఇదే..

తాజా తీర్పుపై మస్క్ తన ఎక్స్ వేదికగా స్పందించారు. "కంపెనీ ఓట్లపై నియంత్రణ వాటాదారులకే ఉండాలి. న్యాయమూర్తులకు కాదు'' అని రాసుకొచ్చారు. అటు టెస్లా కూడా దీనిపై స్పందించింది. తీర్పుపై తాము పైకోర్టులో అప్పీల్ చేస్తామని పేర్కొంది.

# గేమింగ్ లవర్స్ కోసం ఐకూ కొత్త ఫోన్..

## 6000 mAh బ్యాటరీ, 120 W ఫాస్ట్ ఛార్జింగ్‌తో

: ప్రముఖ మొబైల్ తయారీ కంపెనీ ఐకూ తన ఫ్లాగ్‌షిప్ ఫోన్ ఐకూ 13ని భారత్‌లో లాంచ్ చేసింది. ఐకూ 12కు కొనసాగింపుగా దీన్ని తీసుకొచ్చింది. క్వాల్‌కామ్ లేటెస్ట్ ప్రాసెసర్ స్నాప్‌డ్రాగన్ 8 ఎలైట్, 6,000 ఎంఏహెచ్ బ్యాటరీ, 120 ఫాస్ట్ ఛార్జింగ్ వంటి ఫీచర్లతో వస్తోంది. ముఖ్యంగా గేమింగ్ లవర్స్ కోసం తీసుకొచ్చిన ఈ ఫోన్ ధర, ఇతర వివరాలపై ఓ లుక్కేద్దామా?



ఐకూ 13 రెండు వేరియంట్లలో లభిస్తుంది. 12జీబీ ర్యామ్, 256 జీబీ స్టోరేజీ వేరియంట్ ధర రూ.54,999గా కంపెనీ నిర్ణయించింది. 16జీబీ ర్యామ్, 512 జీబీ వేరియంట్ ధర రూ.59,999గా పేర్కొంది. లెజెండ్, నార్డో గ్రే రంగుల్లో లభిస్తుంది. డిసెంబర్ 11 నుంచి విక్రయాలు ప్రారంభం కానున్నాయి. అమెజాన్, ఐకూ ఈ-స్టోర్‌లో కొనుగోలు చేయొచ్చు. హెచ్‌డీఎఫ్‌సీ, ఐసీఐసీఐ క్రెడిట్/ డెబిట్ కార్డు హోల్డర్లు రూ.3 వేలు డిస్కౌంట్ పొందొచ్చు. వివో, ఐకూ ఫోన్లు కలిగినవారు తమ పాత మొబైల్‌ను ఎక్స్ఛేంజీ చేసుకోవడం ద్వారా రూ.5వేల వరకు డిస్కౌంట్ పొందొచ్చు.

ఇక స్పెసిఫికేషన్ల విషయానికొస్తే ఐకూ ఆండ్రాయిడ్ 15తో పనిచేసే ఫన్‌టచ్ 15 ఓఎస్‌తో ఔటాఫ్‌ది బాక్స్ వస్తోంది. నాలుగు సాఫ్ట్‌వేర్ అప్‌డేట్స్, ఐదేళ్ల పాటు సెక్యూరిటీ అప్‌డేట్స్ ఇస్తామని కంపెనీ చెబుతోంది. ఇందులో 6.82 అంగుళాల 2కె ఎల్‌టీపీఓ అమోలెడ్ డిస్‌ప్లే ఉంది. 144 Hz రిఫ్రెష్ రేటుకు సపోర్ట్ చేస్తుంది. 1800 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్ ఇచ్చారు. స్నాప్‌డ్రాగన్ 8 ఎలైట్ ప్రాసెసర్‌తో వస్తున్న ఈ ఫోన్‌లో.. గేమింగ్ పర్ఫార్మెన్స్ పెంచేందుకు ఐకూ క్యూ2 చిప్‌ను అమర్చారు. హీట్‌ని కంట్రోల్ చేయడానికి 7,000 sq mm వ్యాపర్ ఛాంబర్‌ను ఇచ్చారు. వెనకవైపు 50 ఎంపీ సోనీ ఐఎంఎక్స్ 921 సెన్సర్ ఆప్టికల్, ఎలక్ట్రానిక్ ఇమేజ్ స్టెబిలైజేషన్‌తో వస్తోంది. దీంతోపాటు 50 ఎంపీ అల్ట్రావైడ్ యాంగిల్ సెన్సర్, 50 ఎంపీ టెలీ ఫొటోలెన్స్ అమర్చారు. ముందువైపు 32 ఎంపీ కెమెరా ఇచ్చారు. 6000 ఎంఏహెచ్ బ్యాటరీ 120%ౌ% ఫాస్ట్ ఛార్జింగ్‌కు సపోర్ట్ చేస్తుంది. ఐపీ68, ఐపీ 69 రేటింగ్‌తో వస్తోంది.

# మహీంద్రా ఎలక్ట్రిక్‌పై కోర్టుకెక్కిన ఇండిగో..

ముంబయి: ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగో ఆటోమొబైల్ సంస్థ మహీంద్రా ఎలక్ట్రిక్‌పై కోర్టుకెక్కింది. మహీంద్రా ఇటీవల విడుదల చేసిన కారు పేరులో '6ఈ' వినియోగంపై అభ్యంతరం వ్యక్తం చేసింది. మహీంద్రా సంస్థ ట్రేడ్ మార్క్ ఉల్లంఘనకు పాల్పడిందని పేర్కొంటూ దిల్లీ హైకోర్టులో దావా వేసింది. అయితే, జస్టిస్ అమిత్ బన్సల్ ముందుకు మంగళవారం ఈ కేసు విచారణకు రాగా.. ఆయన విచారణ నుంచి తప్పుకొన్నారు. దీంతో డిసెంబర్ 9న విచారణ జరిగే అవకాశం ఉంది.




ఇండిగో సంస్థ '6ఈ' బ్రాండింగ్‌ను వివిధ సేవలకు వినియోగించుకుంటోంది. '6ఈ' పేరుతో విమాన సర్వీసులతో పాటు 6ఈ ఫ్లెక్స్, 6ఈ ప్రైమ్, 6ఈ లింక్ పేరిట వివిధ రకాల సేవలనూ అందిస్తోంది. అయితే, మహీంద్రా ఇటీవల విడుదల చేసిన బీఈ 6ఈ మోడల్ కారులో 6ఈని వినియోగించడంపై తాజాగా అభ్యంతరం లేవనెత్తింది. ఈ వ్యవహారంలో తమతో సంప్రదింపులు జరిపేందుకు మహీంద్రా ప్రయత్నించిందని ఇండిగో తరఫు సీనియర్ న్యాయవాది సందీప్ సేథి తెలిపారు. మరోవైపు బీఈ 6ఈతో పాటు ఎక్స్ఈవీ 9 కార్లను ఇటీవల మహీంద్రా ఆవిష్కరించింది. ఈ వాహనాలు వచ్చే ఏడాది జనవరి నుంచి మార్కెట్‌లో అందుబాటులో ఉండనున్నాయి.

# స్విగ్గీ త్రైమాసిక ఫలితాలు:

## పెరిగిన ఆదాయం.. నష్టం ఎన్ని కోట్లంటే..?

ుంబయి: ప్రముఖ ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ స్విగ్గీ త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. లిస్టింగ్ తర్వాత తొలిసారి ఫలితాలు వెలువరించడం గమనార్హం. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జులై-సెప్టెంబర్ త్రైమాసికంలో ( కంపెనీ ఆదాయం రూ.3601 కోట్లుగా నమోదైంది. గతేడాది ఈ మొత్తం రూ.2,763.3 కోట్లుగా ఉంది. వార్షిక ప్రాతిపదికన 30 శాతం వృద్ధి నమోదైందని కంపెనీ తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది.




ఇక కంపెనీ నష్టాలు స్వల్పంగా తగ్గుముఖం పట్టాయి. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.657 కోట్లుగా నష్టాలు రూ.625.5 కోట్లకు తగ్గాయి. తొలి త్రైమాసికంలో స్విగ్గీ ఆదాయం రూ.3,222 కోట్లుగా నమోదు కాగా.. నష్టం రూ.611 కోట్లుగా నమోదైంది. ప్రస్తుతం ఈ రంగంలో స్విగ్గీతో పోటీ పడుతున్న జొమాటో రెండో త్రైమాసికంలో రూ.4,799 కోట్ల ఆదాయాన్ని ప్రకటించగా.. రూ.272 కోట్ల లాభాన్ని ఆర్జించింది. త్రైమాసిక ఫలితాల నేపథ్యంలో ఈ ఉదయం 6 శాతం మేర రాణించిన స్విగ్గీ షేరు.. చివరికి 0.55 శాతం నష్టంతో రూ.491 వద్ద ముగిసింది.

# సిగరెట్లు, శీతల పానీయాలపై 35% జీఎస్టీ? ఆ కంపెనీ షేర్లపై ప్రభావం

దిల్లీ: శీతల పానీయాలు, సిగరెట్‌లు, పొగాకు, సంబంధిత ఉత్పత్తులపై జీఎస్టీని పెంచే అవకాశం ఉందన్న వార్తల నేపథ్యంలో ఐటీసీ, వీఎస్‌టీ ఇండస్ట్రీస్, వరుణ్ బేవరేజెస్ షేర్లు నష్టాల్లో ట్రేడవుతున్నాయి. ఆయా ఉత్పత్తులపై ప్రస్తుతం ఉన్న 28% జీఎస్టీని 35 శాతానికి పెంచాలని బిహార్ ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌధరీ నేతృత్వంలో రేట్ల హేతుబద్ధీకరణ కోసం ఏర్పాటుచేసిన మంత్రుల బృందం ప్రతిపాదించనుంది. ఈనెల 21న జరిగే జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో తుది నిర్ణయం తీసుకోనున్నారు.

ఈ వార్తల నేపథ్యంలో ఐటీసీ షేరు ఈ ఉదయం 3 శాతం నష్టపోయింది. తర్వాత కాస్త కోలుకుంది. వీఎస్‌టీ ఇండస్ట్రీస్ స్టాక్(ఛార్మ్స్, ఛార్మినార్ సిగరెట్ల తయారీ కంపెనీ) షేరు 2.27 శాతం నష్టంతో, వరుణ్ బేవరేజెస్ కంపెనీ షేరు విలువ 5.18 శాతం నష్టపోయాయి. సిగరెట్లు, శీతల పానీయాలతో పాటు దుస్తులపైనా పన్ను రేట్లలో మార్పులు చేయాలని మంత్రుల బృందం ప్రతిపాదించింది. రూ.1500 వరకు రెడీమేడ్ దుస్తులపై 5%, రూ.1500- 10,000 మధ్య 18%, రూ.10,000 పైబడిన దుస్తులపై 28% జీఎస్‌టీ విధించాలని నిర్ణయించారు. కౌన్సిల్ తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది.




ఒకేరోజు 3,200 స్టోర్లు.. ఓలా ఎలక్ట్రిక్ సీఈవో ప్రకటన

మరోవైపు స్టాక్‌మార్కెట్ నేడు లాభాల్లో ట్రేడవుతోంది. ఉదయం స్వల్ప లాభాల్లో ప్రారంభమైన స్టాక్ మార్కెట్ సూచీలు.. భారీ లాభాల్లో కొనసాగుతున్నాయి. మధ్యాహ్నం 12.40 గంటలకు సెన్సెక్స్ 538 పాయింట్ల లాభంతో 80,786.36 వద్ద ట్రేడవుతుండగా.. నిఫ్టీ 155 పాయింట్ల లాభంతో 24,431 వద్ద కొనసాగుతోంది. అదానీ పోర్ట్స్, అల్ట్రాటెక్ సిమెంట్, ఎస్‌బీఐ, యాక్సిస్ బ్యాంక్, ఎల్‌అండ్‌టీ షేర్లు లాభాల్లో కొనసాగుతున్నాయి.

Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed at Sri Muktheswara Publications, D.No. 10-1-70/A, Lingojiguda, Opp. H.P Gas Agency, Karmanghat, Saroornagar ,RangaReddy( Dist.), Hyderabad - 500035, Telangana .Published at Plot No.43,Flat No.210,Raja Rjeswari APTS,HUDA Complex,Saroornagar,Ranga Reddy(Dist),Hyderabad.500035, Telangana
Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy